





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 261 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం బుధవారం 28 మే 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 261 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM WED 28 MAY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur




# కార్యకర్తలే మా అధినేతలు వారే మా ప్రాణం

**కడపలో ప్రారంభమైన టీడీపీ మహానాడు, తొలిరోజు ప్రసంగించిన చంద్రబాబు**

- పార్టీకి కార్యకర్తలే అసలైన యజమానులని ఉద్ఘాటన
- వారి త్యాగాలను వృథా పోనివ్వమని, అండగా ఉంటామని భరోసా
- సంక్షేమం, అభివృద్ధిలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని వెల్లడి
- రాబోయే ఎన్నికల్లో కడప జిల్లాలో అన్ని అసెంబ్లీ స్థానాలు గెలవాలని పిలుపు
- గత ప్రభుత్వ పాలనపై విమర్శలు, భవిష్యత్ ప్రణాళికల వెల్లడి

వివరాలు 2లో..

## థియేటర్ల బంద్ వ్యవహారం... జనసేన నేతపై వేటు వేసిన పవన్ కల్యాణ్

- థియేటర్ల బంద్ ప్రకటన వెనుక జనసేన నేత ఉన్నాడంటూ వార్తలు
- అత్తి సత్యనారాయణపై వేటు వేసిన పవన్
- పార్టీ సభ్యత్వం కూడా రద్దు



పెన్ పవర్ డెస్క్:సినిమా థియేటర్ల బంద్ వ్యవహారం కీలక మలుపు తిరిగిం ది. ఈ వ్యవహారం వెనుక జనసేన నేత ఉన్నారంటూ వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజమండ్రి జనసేన ఇన్చార్జ్

వివరాలు 2లో..

## కొడాలి నానిని చూసేందుకు ఎవరూ రావద్దు



- శస్త్ర చికిత్స తర్వాత హైదరాబాద్ లోని నివాసంలో ఉంటున్న కొడాలి నాని
- ఇటీవల ఓ వివాహ రిసెప్షన్ కు హాజరైన నాని
- నాని కోలుకున్నారనే భావనతో ఆయనను కలిసేందుకు సిద్ధమవుతున్న వైసీపీ శ్రేణులు

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి కొడాలి నానికి ఇటీవల శస్త్రచికిత్స జరిగిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని నివాసంలో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో,

వివరాలు 2లో..

### రెండో విడత పద్మ పురస్కారాలు:

## శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- ఢిల్లీలో ఘనంగా పద్మ పురస్కారాల రెండో విడత కార్యక్రమం
- నటి శోభనకు పద్మభూషణ్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణకు పద్మశ్రీ
- ఏపీ నుంచి వి. రాఘవేంద్రాచార్య, ప్రొఫెసర్ కేఎల్ కృష్ణలకు పద్మశ్రీలు
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా పురస్కారాల ప్రదానం



పెన్ పవర్ డెస్క్:దేశ రాజధాని ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో మంగళ వారం సాయంత్రం పద్మ పురస్కారాల రెండో విడత ప్రదానోత్సవం

వివరాలు 2లో..

## సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదు



- పాకిస్థాన్‌ను హెచ్చరిస్తూనే.. సర్దార్ పటేల్‌ను గుర్తు చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ
- ఉగ్రదాడులతో భారత్‌లో అశాంతి సృష్టిస్తే మౌనంగా ఉండబోమని ప్రధాని మోదీ
- సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదన్న ప్రధాని
- ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ వ్యూహంగా అనుసరిస్తోందని మోదీ వ్యాఖ్య
- పాక్‌లో ఉగ్రవాదులకు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని ఆరోపణ
- శాంతిని కోరుకుంటాం, కానీ పరోక్ష యుద్ధంతో వస్తే సహించబోమని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

- తెనాలిలో యువకులపై పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించారని ఆరోపణలు
- చంద్రబాబు ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని జగన్ ఆరోపణ
- పోలీసులకు అపరిమిత అధికారాలు ఇచ్చారని విమర్శ
- రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతోందని ధ్వజం
- హక్కులను కాలరాస్తూ అరాచక పాలన సాగిస్తున్నారని మండిపాటు



పెన్ పవర్ డెస్క్:గుంటూరు జిల్లా తెనాలి పట్టణంలో ముగ్గురు దళిత, మైనారిటీ యువకులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారన్న ఆరోపణల నేపథ్యంలో, వైసీపీ అధినేత జగన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఉటంకిస్తూ ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై

వివరాలు 2లో..

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

- కడపలో అంగరంగ వైభవంగా మహానాడు
- వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అద్భుత ప్రసంగం
- ఎన్టీఆర్ ఆశయాలు.. చంద్రబాబు విజన్‌తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని పిలుపు
- విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలని వ్యాఖ్య



పెన్ పవర్ డెస్క్:కడపలో జరుగుతున్న మహానాడు వేదికపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రసంగించారు. ఈ సందర్భంగా మహానాడుకు తరలివచ్చిన నేతలు, కార్యకర్తలకు ఆయన ఘన స్వాగతం పలికారు. తాను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చానని.. ఆ తరువాత గాజువాక ప్రజానీకం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగా..

వివరాలు 2లో..

## వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్కేపై సీఐడీ కేసు నమోదు

- మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంపై దాడి కేసు
- ఆర్కేను 127వ నిందితుడిగా చేర్చిన సీఐడీ
- ఇప్పటికే ఈ కేసులో వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్

పెన్ పవర్ డెస్క్:మంగళగిరి మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత ఆళ్ల రామకృ ష్ణారెడ్డి (ఆర్కే) పై ఆంధ్రప్ర దేశ్ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. 2021లో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడి ఘటనకు సంబంధించి

వివరాలు 2లో..



## ప్రపంచానికి ‘సిందూర్’ ప్రాముఖ్యత తెలిసింది

- ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి భారతీయ సిందూరం ప్రాముఖ్యతను చాటామన్న అమిత్ షా
- పాక్ ఉగ్రస్థావరాలపై దాడులతో దేశం గర్వపడేలా చేశామని వ్యాఖ్య
- మోదీ వల్లే ఇది సాధ్యమైందని, శాంతికి భంగం కలిగించేవారు బాధతో మూలుగుతున్నారని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:‘ఆపరేషన్ సిందూర్’ ద్వారా భారతీయ మహిళల నుదుటిన వెలిగే సిందూరం యొక్క ప్రాముఖ్యతను

వివరాలు 2లో..

# కార్యకర్తలే మా అధినేతలు వారే మా ప్రాణం...

తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే నిజమైన అధినేతలని, పార్టీకి ప్రాణశక్తితో పాటు ఆయుధం కూడా వారేనని టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంగళవారం కడపలో ప్రారంభమైన మహానాడు తొలిరోజు పార్టీ జెండాను ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం, పహల్గాం దుర్ఘటన మృతులకు, ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన సైనికులకు, అలాగే పార్టీలో మరణించిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. ఈ మహానాడు చరిత్రలో నిలిచిపోతుందని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక తొలిసారిగా కడప గడ్డపై దీనిని నిర్వహించడం ఆనందంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తుంటే తన మనసు ఉప్పొంగుతోందని, వారి త్యాగాలను ఎప్పటికీ వృథా కానివ్వమని, వారికి అన్ని విధాలా అండగా నిలబడి సంక్షేమం అందిస్తామని హామీ ఇచ్చారు.

**కార్యకర్తల పోరాటమే అద్భుత విజయానికి కారణం**

2024 ఎన్నికల్లో పార్టీ సాధించిన అసాధారణ విజయం కార్యకర్తల పోరాట పటిమ, త్యాగాల వల్లే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు. 93 శాతం స్ట్రైక్ రేట్‌తో, 57 శాతం ఓట్ల వాటాతో చరిత్ర సృష్టించామంటే దానికి పసుపు సైనికులే కారణమని కొనియాడారు. జనసేన, బీజేపీతో కలిసి పోటీ చేయడం కూడా ఈ భారీ విజయానికి దోహదపడిందని తెలిపారు. దశాబ్దాలుగా పార్టీ జెండాను మోస్తున్న కార్యకర్తల వల్లే తాము ఈ స్థాయిలో ఉన్నామని, ఈ విషయాన్ని ప్రతి నాయకుడూ గుర్తుంచుకోవాలని సూచించారు. "43 ఏళ్ల ప్రస్థానంలో దేశంలో ఏ పార్టీ ఎదుర్కోని సంక్షోభాలను మనం ఎదుర్కొన్నాం. పార్టీ పని అయిపోయిందన్న వారి పనే అయిపోయింది కానీ, టీడీపీ జెండా రెపరెపలాడుతూనే ఉంది," అని చంద్రబాబు ఉద్వేగంగా అన్నారు.

గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారని, హత్యా రాజకీయాలు, కక్ష సాధింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. దీనిని ప్రశ్నించిన టీడీపీ నేతలు, కార్యకర్తలను వేధించారని, అయినా ఎవరూ జెండా దించలేదని గుర్తుచేశారు. "మన పసుపు సింహం చంద్రయ్య గొంతు కోస్తున్నా జై తెలుగుదేశం అంటూ ప్రాణాలు వదిలారు. అలాంటి ఎందరో కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి అధికారంలోకి వచ్చింది. మీ త్యాగాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను," అని చంద్రబాబు తెలిపారు.

పాలనలో టీడీపీనే ట్రెండ్ సెట్టర్

సంక్షేమం, అభివృద్ధి, సంస్కరణలు, సుపరిపాలనలో తెలుగుదేశం పార్టీయే ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థ రద్దు నుంచి మహిళలకు ఆస్తిహక్కు వరకు, రూ.2కే కిలో బియ్యం నుంచి పక్కా ఇళ్ల వరకు, రూ.30 పింఛన్ నుంచి నేటి రూ.4000 పింఛన్ వరకు అనేక కార్యక్రమాలకు టీడీపీనే శ్రీకారం చుట్టిందని వివరించారు. దీపం పథకం, డ్వాక్రా సంఘాల సాధికారత, ఐటీ ఉద్యోగాల కల్పన, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడం వంటివి టీడీపీ ఘనతలేనని పేర్కొన్నారు. "ఒక వర్గం, ఒక ప్రాంతం అని కాదు, ఏ అంశమైనా పసుపు జెండా పుట్టకముందు, పుట్టిన తర్వాత అని గీత గీసి చెప్పే పరిస్థితి ఉంది" అని ఆయన వ్యాఖ్యానించారు. 45 రోజుల్లోనే కోటి సభ్యత్వాలు నమోదు చేసి ఒక ప్రాంతీయ పార్టీగా రికార్డు సృష్టించామని గుర్తుచేశారు.

**అవినీతిపై రాజీలేని పోరాటం, భవిష్యత్ ప్రణాళికలు**

తాను నిత్య విద్యార్థినని, ప్రతిరోజూ నేర్చుకుని ప్రజలకు సేవ చేస్తానని చంద్రబాబు తెలిపారు. అవినీతిపై టీడీపీ మొదటి నుంచీ రాజీలేని పోరాటం చేసిందని, ఉమ్మడి రాష్ట్రంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం నుంచి నిన్నటి విధ్వంస పాలన వరకు ఇది కొనసాగిందని అన్నారు. ఓబుళాపురం అక్రమ మైనింగ్‌పై తాము చేసిన ఉద్యమం ఫలితాలు నేడు కనిపిస్తున్నాయని చెప్పారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణకు ఆదేశాలిచ్చామని, దోచుకున్న సొమ్మును కక్కిస్తామని హెచ్చరించారు.

భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. పోలవరం పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరిస్తామని, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్‌కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. "ఆ రోజు నేను హైటెక్ సిటీ నిర్మించి హైదరాబాద్‌లో ఐటీ తెచ్చాను. ఈ మహానాడు ద్వారా క్వాంటమ్ వ్యాలీ, ఏఐకి ప్రాధాన్యత ఇచ్చి తెలుగుజాతిని ముందుకు నడిపిస్తాను" అని ప్రకటించారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర సాధన, ప్రతి ఒక్కరి ఆదాయం రూ.55 లక్షలకు పెంచడం, జీరో పావర్టీ సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు.

**సంక్షేమ పథకాలు, పెట్టుబడులు**

అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని చంద్రబాబు తెలిపారు. 64 లక్షల మందికి రూ.4 వేల నుంచి రూ.15 వేల వరకు పింఛన్లు అందిస్తున్నామని, అన్నా క్యాంటీన్లు పునఃప్రారంభించామని, దీపం పథకం ద్వారా కోటి మందికి 3 గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభిస్తామని ప్రకటించారు. డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని, త్వరలో తల్లికి వందనం అందిస్తామని తెలిపారు. రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 11 నెలల్లో 76 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపి రూ.4 లక్షల 96 వేల కోట్ల పెట్టుబడులు, 4 లక్షల 57 వేల ఉద్యోగాలు రానున్నాయని వెల్లడించారు. పెద్ద నోట్లు రద్దు చేస్తేనే దేశంలో అవినీతి పోతుందని, తాను ఈ మేరకు ప్రధానికి నివేదిక ఇచ్చానని గుర్తుచేశారు.

**సీమ అభివృద్ధి, పార్టీ బలోపేతం**

రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చింది టీడీపీయేనని, తెలుగుగంగ, కేసీ కెనాల్, హంద్రీనీవా వంటి ప్రాజెక్టులు పూర్తిచేశామని చంద్రబాబు అన్నారు. కడప జిల్లా కొప్పర్తి, కర్నూలు జిల్లా ఓర్వకల్లులను పారిశ్రామిక వాడలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. పార్టీలో కింది స్థాయి నుంచి నాయకత్వాన్ని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వానికి, పార్టీకి అనుసంధానం పెరగాలని, దానికి ఈ మహానాడు వేదిక కావాలని ఆకాంక్షించారు. వచ్చే ఎన్నికల్లో కడప జిల్లాలో 10కి 10 అసెంబ్లీ స్థానాలు గెలుచుకోవాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను, తెలుగుజాతిని దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపే వరకు నిరంతరం పనిచేస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు.

## ఎడిటర్ వ్యూ

# విస్తరణకు వేళాయె

తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు లైన్ క్లియర్ అయింది. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లు అధినాయకత్వంతో చర్చించిన అనంతరం విస్తరణకు గ్రీన్ సిగ్నల్ లభించినట్లు తెలిసింది. తెలంగాణ కేబినెట్ లో మొత్తం ఆరు ఖాళీలు ఉండగా అందులో ప్రస్తుతం ఐదింటిని భర్తీ చేయడానికి హైకమాండ్ అంగీకరించినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన ముగించుకుని వచ్చినప్పటికీ విస్తరణకు ముహూర్తం మాత్రం ఇంకాఖరారు కాలేదు. శుభముహూర్తాలు ఈ నెల మొదటి వారంతో ముగియనుండటంతో ఈ రోజు విస్తరణ జరిగే అవకాశముందని కూడా కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి. కేసీ వేణుగోపాల్, రాహుల్ గాంధీతో చర్చించిన అనంతరం విస్తరణకు రెడీ అయినట్లు సమాచారం.

**ఆశావహులు ఎక్కువే...**

బీసీ సమాజికవర్గం నుంచి ఇద్దరి పేర్లు పరిశీలనలో ఉన్నాయి. రెడ్డి సామాజికవర్గం నుంచి కూడా ఇద్దరి పేర్లు ఉన్నాయి. ఎస్టీ సామాజికవర్గం కింద బాలూ నాయక్ పేరు ఖరారయ్యే ఛాన్స్ ఉందని చెబుతున్నారు. ఇక రెడ్డి సామాజికవర్గంలో సుదర్శన్ రెడ్డితో పాటు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు బలంగా వినిపిస్తున్నా ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేకపోవడంతో సుదర్శన్ రెడ్డికే అవకాశాలున్నాయంటున్నారు. మరొక వైపు ఎస్సీ సామాజికవర్గం కింద గడ్డం వివేక్ పేరు కూడా పరిశీలనలో ఉంది. గడ్డం వివేక్ కు మంత్రి పదవి ఇస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా ఇవ్వాల్సి వస్తుందని భావిస్తే ఆయన స్థానంలో మరొకరికి అవకాశం దక్కే ఛాన్సు ఉందని అంటున్నారు.

**బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలని...**

బీసీ కోటాలో వాకిటి శ్రీహరి, ఆది శ్రీనివాస్ పేర్లు వినిపిస్తున్నాయి. బీసీలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, అందుకు అనుగుణంగా మంత్రివర్గంలో ఎంపిక చేయాలని కూడా అధినాయకత్వంతో రేవంత్ రెడ్డి చెప్పినట్లు తెలిసింది. ఇక హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతాలకు కూడా కేబినెట్ లో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ ఎక్కువగా వినిపిస్తుంది. అయితే దీనిపై ఇంకా నిర్ణయం జరగలేదంటున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి రెండేళ్లు కావస్తుండగా ఇప్పటి వరకూ విస్తరణ జరగక పోవడంతో నాయకుల్లోనూ, ఆశావహుల్లోనూ అసంతృప్తి ఎక్కువగా ఉంది. మల్లికార్జున ఖర్గే తో సమావేశం జరిగిన తర్వాత ముహూర్తం విస్తరణకు ఫిక్స్ అయ్యే అవకాశాలున్నాయని తెలిసింది. మరోసారి ఈ నెల 30వ తేదీన ఢిల్లీకి వెళ్లి ముహూర్తాన్ని నిర్ణయించనున్నారు.

# ప్రపంచానికి 'సిందూర్' ప్రాముఖ్యత తెలిసింది

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచానికి తెలియజేశామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ముంబైలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఈ ఆపరేషన్ దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేసిందని అన్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై విజయవంతంగా దాడులు నిర్వహించి, దేశం గర్వపడేలా చేశామని, ఇది కేవలం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే సాధ్యమైందని ఆయన కొనియాడారు.

దేశంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించాలని చూసిన శక్తులను వెనక్కి తరిమికొట్టామని, ఇప్పుడు వారు తమ చర్యలకు పశ్చాత్తాపంతో బాధపడుతున్నారని అమిత్ షా వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోదీ దృఢ సంకల్పం, నిఘా వర్గాల కచ్చితమైన సమాచారం, త్రివిధ దళాల అద్భుతమైన సమన్వయం వల్లే 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని ఆయన గతంలోనూ పలుమార్లు స్పష్టం చేశారు.

ఈ ఆపరేషన్‌లో భాగంగా భారత సైన్యం పాకిస్థాన్ భూభాగంలోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేసింది. వీటిలో రెండు ప్రధాన ఉగ్ర కార్యాలయాలు కూడా ఉన్నట్లు అమిత్ షా గతంలో తెలిపారు. అయితే, ఈ దాడుల్లో పాకిస్థానీ పౌరులకు గానీ, వారి సైనిక స్థావరాలకు గానీ ఎలాంటి నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ప్రభుత్వ, సైనిక వర్గాలు వెల్లడించాయి.

# సర్దార్ పటేల్ మాట విని ఉంటే 76 ఏళ్లుగా ఉగ్రదాడులు ఉండేవి కాదు

దేశంలో ఉగ్రవాద దాడుల ద్వారా అశాంతి సృష్టించాలని చూస్తే సహించేది లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాకిస్థాన్‌ను హెచ్చరించారు. దేశ తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ సూచనలను నాటి పాలకులు పెడచెవిన పెట్టడం వల్లే గత 76 ఏళ్లుగా దేశం ఉగ్రవాద సమస్యను ఎదుర్కొంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల గుజరాత్ పర్యటనలో భాగంగా మంగళవారం నాడు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన అనంతరం నిర్వహించిన సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ సిందూర్' గురించి కూడా ప్రస్తావించారు.

"ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ ఒక యుద్ధ తంత్రంగా మార్చుకుంది. దీనిని భారత్ సమర్థవంతంగా ఎదుర్కొంటోంది. పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల అంత్యక్రియలకు ఆ దేశ ప్రభుత్వ అధికారులు హాజరై, ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహించారు. వారి సైన్యం కూడా ఉగ్రవాదులకు సెల్యూట్ చేసింది. ఇది ఉగ్రవాదం కేవలం పరోక్ష యుద్ధం కాదని, పాకిస్థాన్ అనుసరిస్తున్న యుద్ధ వ్యూహమని స్పష్టం చేస్తోంది. దీనికి తగిన రీతిలోనే భారత్ స్పందిస్తుంది" అని మోదీ అన్నారు.

తాము శాంతినే కోరుకుంటామని, ఇతరులు కూడా శాంతియుతంగా ఉండాలనే ఆకాంక్షిస్తామని, అయితే పరోక్ష యుద్ధంతో తమ సహనాన్ని పరీక్షిస్తే మాత్రం ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. 1947 నాటి దేశ విభజనను ప్రస్తావిస్తూ, "1947లో దేశం రెండుగా చీలిన రోజే, కశ్మీర్‌లో తొలి ఉగ్రదాడి జరిగింది. సాయుధ ముఠాల సాయంతో పాకిస్థాన్ కశ్మీర్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకుంది. ఆనాడు ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ ఇచ్చిన సలహాను పాటించి ఉంటే, దేశంలో ఈ ఉగ్రదాడుల పరంపర కొనసాగేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ సూచనను పట్టించుకోలేదు" అని ప్రధాని విమర్శించారు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, సామాన్య పౌరులే లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయని, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఘటనే దీనికి నిదర్శనమని అన్నారు.

# తెనాలి ఘటన: చంద్రబాబు సర్కారుపై జగన్ తీవ్ర విమర్శలు

- మొదటి పేజీ తరువాయి

తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, ఇందుకు ఈ ఘటనే నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సారథ్యంలోని ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని బహిరంగంగా ఉల్లంఘిస్తోందని, పోలీసులకు అడ్డూ అదుపూ లేని అధికారాలను కట్టబెట్టిందని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో చట్టబద్ధమైన పాలన కరువైందని, పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలను గాలికొదిలేసి కఠినమైన 'రెడ్ బుక్ రాజ్యాంగం' అమలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, వెనుకబడిన తరగతులు (బీసీ), గిరిజనులు (ఎస్టీ), మైనారిటీ వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వంలో తీవ్ర అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

తెనాలిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, అయితా నగర్‌కు చెందిన దళిత, మైనారిటీ యువకులైన చెబ్రోలు జాన్ విక్టర్, దోమ రాకేష్, షేక్ బాబులాల్‌లపై పట్టపగలు పోలీసులు దారుణంగా దాడి చేశారని జగన్ తెలిపారు. "బాధితులను రోడ్డుపై కూర్చోబెట్టి, వారి పాదాలపై లాఠీలతో విచక్షణారహితంగా కొట్టారు. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వారి కాళ్లను తొక్కి పట్టుకుంటే, మరో అధికారి పైశాచికంగా ప్రవర్తించాడు. అక్కడే ఉన్న ఇతర సిబ్బంది ఈ అమానుష ఘటనను వీడియో తీస్తూ, నవ్వుతూ, పాత లాఠీలు విరిగిపోతే కొత్తవి అందించడం అత్యంత హేయమైన చర్య" అని జగన్ పేర్కొన్నారు. ఈ దారుణమైన సంఘటన దాదాపు నెలరోజుల పాటు వెలుగు చూడకుండా దాచిపెట్టారని, స్థానికులు భయంతో నోరు మెదపలేని పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. ఒక వీడియో వైరల్ అయిన తర్వాతే ఈ అరాచకం బయటపడిందని, ఈ ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణానికి ఇది నిదర్శనమని జగన్ విమర్శించారు. "ఇది కేవలం వెలుగులోకి వచ్చిన ఒక్క ఘటన మాత్రమే. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి ఎన్నో అఘాయిత్యాలు భయం, బెదిరింపుల కారణంగా వెలుగు చూడటం లేదు. పోలీసులు థర్డ్-డిగ్రీ చిత్రహింసలకు పాల్పడుతున్నారు, చట్టబద్ధమైన ప్రక్రియ లేకుండా అక్రమ అరెస్టులు చేస్తున్నారు, ప్రజాస్వామ్య పునాదులను నిర్లజ్జగా అపహాస్యం చేస్తున్నారు. ఈ అడ్డూ అదుపూ లేని సంస్కృతి చట్ట అమలుపై ప్రజలకున్న నమ్మకాన్ని నాశనం చేస్తోంది, రాజ్యాంగాన్ని కేవలం కాగితపు ముక్కగా మార్చేసింది" అని జగన్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఇది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన అని, రాజ్యాంగ విలువలపై ప్రత్యక్ష దాడి అని జగన్ అభివర్ణించారు. "సాక్ష్యాలను కోర్టు ముందు ప్రవేశపెట్టడమే పోలీసుల పని, వారే న్యాయమూర్తులుగా, శిక్షలు అమలు చేసేవారిగా మారడం కాదు. బహిరంగంగా కొట్టడమనేది ప్రజాస్వామ్యంలో ఆమోదయోగ్యం కాదు. ఈ క్రూరత్వానికి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలి" అని జగన్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రజల ప్రాథమిక హక్కులకు రక్షణ లేకుండా పోయిందని ఆయన ఆరోపించారు. ఈ అరాచక పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు.

# కొడాలి నానిని చూసేందుకు ఎవరూ రావద్దు

- మొదటి పేజీ తరువాయి

ఆయనను పరామర్శించేందుకు గుడివాడ నియోజ కవర్గం నుంచి గానీ, ఇతర ప్రాంతాల నుంచి గానీ అభిమానులు, వైసీపీ శ్రేణులు హైదరాబాద్ రావద్దని ఆయన కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వైసీపీ నేత దుక్కిపాటి శశిభూషణ్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. శస్త్రచికిత్స అనంతరం కొడాలి నానికి ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం ఉందని, ఎక్కువ మంది వ్యక్తులను కలిస్తే ఆయన ఆరోగ్యానికి మంచిది కాదని వైద్యులు సూచించినట్లు శశిభూషణ్ తెలిపారు. ముఖ్యంగా కొవిడ్ పరిస్థితులను కూడా దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఇటీవల కొడాలి నాని తప్పనిసరి పరిస్థితుల్లో ఓ సన్నిహిత మిత్రుడి కుమారుడి వివాహ రిసెప్షన్‌కు హాజరయ్యారని, ఆ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆయన ఆరోగ్యం కుదుటపడిందని కొందరు భావిస్తున్నారని... ఈ క్రమంలోనే పలువురు ఆయనను పరామర్శించేందుకు హైదరాబాద్ వస్తున్నట్లు తెలిసిందని,

అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఇది శ్రేయస్కరం కాదని అన్నారు. మరో రెండు నెలల్లో కొడాలి నాని పూర్తి ఆరోగ్యంతో అందరికీ అందుబాటులోకి వస్తారని శశిభూషణ్ స్పష్టం చేశారు. అప్పటివరకు అందరూ సహకరించాలని కోరారు. కాగా, కొడాలి నాని తీవ్ర అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో ప్రాథమిక చికిత్స తీసుకున్న అనంతరం, మెరుగైన వైద్యం కోసం ముంబై వెళ్లిన విషయం తెలిసిందే. ముంబైలో ఆయనకు శస్త్రచికిత్స నిర్వహించారు.

## థియేటర్ల బంద్ వ్యవహారం... జనసేన నేతపై వేటు వేసిన పవన్ కల్యాణ్

- మొదటి పేజీ తరువాయి

అత్తి సత్యనారాయణపై పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వేటువేశారు. ఆయన పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేశారు.

ఆయనపై వచ్చిన ఆరోపణలు సత్యమా? అసత్యమా? అని తేలేంత వరకు పార్టీకి దూరంగా ఉండాలని ఆదేశించారు. ఈ మేరకు జనసేన పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. అత్తి సత్యనారాయణకు సినీ డిస్ట్రిబ్యూటర్ గా ఎంతో పేరు ఉంది.

## పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో.. వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి నేనే నిదర్శనం

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర అధ్యక్ష హెూదాలో తెలుగుదేశం పార్టీ కుటుం సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన జాతీయ అధ్యక్షుడు చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అనుక్షణం భుజం తట్టి సహకారం అందిస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఇక, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహానాడులో మొదటి ప్రసంగం చేస్తుండడాన్న తన జీవితంలో మరచిపోలేనని తెలిపారు. ఇది తనకు దక్కిన గౌరవం ఒక్కటే కాదని.. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక అని పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కుతుందనడానికి తానే నిదర్శనమని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కాగా, కడపలో మహానాడు పెడదామంటే ఎన్నో అపోహలు లేవనెత్తారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ, ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహకారం, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇచ్చిన తోడ్పాటు చాలా అద్భుతమని తెలిపారు. నందమూరి తారక రామారావు ఆశయాలు.. చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సు కోసం పనిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారని... కానీ, 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందని పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 'వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో' అనే నినాదం మొదలైందన్నారు. అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వర్ణాంధ్ర కోసం కృషి చేయాలన్నారు. టీడీపీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు ద్వారా.. యువ నాయకత్వం లోకేశ్ ద్వారా వచ్చాయని, కీర్తిశేషులు ఎన్టీఆర్ ఆశీస్సులతో తెలుగుదేశం పార్టీ ఆచంద్రార్కం కొనసాగుతుందని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

# వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్కేపై సీఐడీ కేసు నమోదు

- మొదటి పేజీ తరువాయి

ఈ కేసు నమోదైంది. ఈ దాడి కేసులో ఆయన్ను 127వ నిందితుడిగా సీఐడీ పోలీసులు చేర్చారు.

వివరాల్లోకి వెళితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో, 2021 అక్టోబర్ 19న మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంపై కొందరు దుండగులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటన అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అయితే, రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత, ఈ దాడి కేసును కూటమి ప్రభుత్వం సీఐడీకి అప్పగించింది. ఈ కేసు విచారణను సీఐడీ వేగవంతం చేసింది. ఈ కేసులో ఇప్పటికే వైసీపీ మాజీ ఎంపీ నందిగం సురేశ్ అరెస్ట్ అయ్యారు.

## రెండో విడత పద్మ పురస్కారాలు: శోభనకు పద్మభూషణ్, మందకృష్ణకు పద్మశ్రీ ప్రదానం

- మొదటి పేజీ తరువాయి

అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా హాజరై, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన ప్రముఖులకు ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందజేశారు. ఈ ఏడాది గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం మొత్తం ఏడుగురికి పద్మవిభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలను ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా, తొలి విడతలో నందమూరి బాలకృష్ణ, డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి వంటి తెలుగు ప్రముఖులతో పాటు మొత్తం 71 మందికి ఏప్రిల్ 28న పురస్కారాలు ప్రదానం చేశారు. తాజాగా జరిగిన రెండో విడత కార్యక్రమంలో మరికొందరు ప్రముఖులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీనటి శోభన పద్మభూషణ్ పురస్కారాన్ని స్వీకరించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పద్మశ్రీ అవార్డును ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వి. రాఘవేంద్రాచార్య పంచముఖి (సాహిత్యం, విద్య), ప్రొఫెసర్ కేఎల్ కృష్ణ (సాహిత్యం, విద్య) కూడా రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పురస్కారాలను అందుకున్నారు. ప్రముఖ కన్నడ నటుడు అనంత్ నాగ్‌కు పద్మభూషణ్ పురస్కారం లభించింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలు

**యోగా దినోత్సవ , క్షేత్రస్థాయి పరిస్థితుల పర్యటన పరిశీలన పర్యటన**

**అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా యోగా దినోత్సవం**

**క్షేత్రస్థాయి పర్యటన అనంతరం అధికారులతో సమీక్షించిన స్పెషల్ సీఎస్ ఎం.టి. కృష్ణబాబు**

**కార్యక్రమ విజయవంతానికి చేపడుతున్న చర్యలు, ప్రణాళికలను వివరించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**





**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, మే 27** :విశాఖపట్టణం వేదికగా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవ ఏర్పాట్లను ప్రపంచస్థాయి ప్రమాణాలకు అనుగుణంగా చేయాలని, చిన్నపాటి సమన్వయం లోపం కూడా తలెత్తకుండా విజయవంతంగా నిర్వహిం చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్య దర్శి(హెల్త్, మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్) ఎం.టి. కృష్ణబాబు అధికారులను ఆదేశించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లు, క్షేత్రస్థాయి పరిస్థి తుల పరిశీలన నిమిత్తం జిల్లాకు విచ్చేసిన ఆయన మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి మీటింగు హాలులో సమీక్షా సమావేశం నిర్వ హించారు. పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాన్ని చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకు న్నారని, దాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పక్కా ప్రణాళికలు సిద్ధం చేసుకొని కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించాలని సూచించారు. ఇటీవల జరిగిన నీతీ ఆయోగ్ సమావేశంలో కూడా ముఖ్యమంత్రి యోగా దినోత్సవం గురించి, నిర్వహణ, ప్రపంచ రికార్డు సాధించేం దుకు అనుసరించే విధానాల గురించి వివరిం చారని కృష్ణబాబు గుర్తు చేశారు. దీన్నిబట్టి యోగా దినోత్సవ ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలని, దానికి తగ్గట్టుగా సన్నద్ధం కావా లని హితవు పలికారు. ప్రతి కంపార్ట్మెంట్ వద్ద అన్ని రకాల వసతులు కల్పించాలని అధి కారులను ఆదేశించారు. తాగునీరు, మొబైల్ టాయిలెట్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు. వాలంటీర్ల సాయంతో కంపార్ట్మెంట్ లోపలికి వచ్చే వారిని సాంకతిక పరికరాలను ఉపయోగించి లెక్కించాలని, దానికి ముందుగా ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్లను అందజేయాలని సూచించారు. కంపార్ట్మెంట్ వద్ద స్రెచర్, మెడికల్ కిట్లను ఉంచాలని, ప్రతి రెండు, మూడు కంపార్ట్మెంట్లకు ఒకటి చొప్పున వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలని, అంబులె న్సును అందుబాటులో ఉంచాలని సూచిం చారు. బారికేడింగ్, లైటింగ్ ఇతర ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. దీనికి ముందు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ వీర పాండియన్, ఆయూష్ డైరెక్టర్ దినేశ్ కుమార్ లతో కలిసి ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు కార్యక్రమం జరిగే వివిధ ప్రాంతాలను పరిశీలిం చారు.జూన్ 19న ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్ర మం.జూన్ 19వ తేదీన ఫుల్ డ్రెస్ రిహార్సల్ కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు కృష్ణబాబు సూచించారు. పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన అన్ని వర్గాల భాగస్వాములతో ఆ రోజు కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. ప్రధాన కార్యక్రమాన్ని దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశా ల్లో ప్రతి రోజూ ఒక గంట యోగా ప్రాక్టీస్ చేయిం చాలని, ఈ ప్రక్రియను పక్కాగా పర్యవేక్షించాల ని అధికారులను ఆదేశించారు. వైద్య విద్యార్థు లను, నర్సింగ్ కళాశాల విద్యార్థు లను, ఆయా శాఖలు, సంస్థల నుంచి ఉద్యోగులు, కార్మికు లతో పాటు కుటుంబ సభ్యులను కూడా 21న జరిగే ప్రధాన కార్యక్రమంలో భాగ స్వాములను చేయాలన్నారు. ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యల గురించి జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పీపీటీ సాయంతో వివరించారు.

ఈ కార్యక్రమంలో డీఐజీ గోపీనాథ్ జెట్టీ, డీసీపీ అజిత, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనా థన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీ శంకర్, భీమిలీ ఆర్డీవో సంగీత్ మాధుర్ ఇతర జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల మహిళలు మహిళా సాధికారత సాధించాలి



జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/ గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 27 :** స్వయం సహాయక సంఘాల మహిళలు చిరువ్యాపారాలు చేసి మహిళా సాధికారత సాధించాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు.బ్యాంకు లింకేజి ఇచ్చేసి వదిలేస్తే సరిపోదని వ్యాపారాలు చేస్తున్నారా? ఆదాయం పెరిగిందా లేదా అని పరిశీలించాలని సూచించారు. మంగళవారం ఐటిడిఏల పి.ఓలు,వెలుగు,ఐసిడిఎస్, గిరిజన సంక్షేమం,పంచాయతీ రాజ్,నైపుణ్యాభివృద్ధి శాఖ, డ్వామా,వైద్య ఆరోగ్య శాఖ, ఎస్ఎంఐ, ఎంపిడిఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజిలో ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీసారు.ఎన్ని గ్రూపులకు బ్యాంకు లింకేజీ ఇచ్చారు? ఎంత తిరిగి చెల్లించారని అడిగి తెలుసు కున్నారు. ఎంపిడిఓలు ఎంపిఎంలతో రెండు వారాలకు ఒక సారి బ్యాంకు లింకేజీలపై సమీక్షించాలని ఆదేశించారు. బ్యాంకుల నుండి తీసుకున్న రుణాలు సక్రమంగా తిరిగి చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.15 రోజులకు ఒక సారి ఎపిఎంలు, ఎంపిడిఓలతో వెలుగు కార్యక్రమాలపై సమీక్షించాలని ఐటిడిఏ పిఓలకు సూచించారు.సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి సచివాలయం పరిధిలో అవసరమైన రుణ ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు.అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రపంచ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయడానికి కృషి చేయాలని స్పష్టం చేసారు. ప్రజలు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. జిల్లాలో 28
వేల మంది చిన్నారులకు ఆధార్ లేదని ప్రతీ చిన్నారికి ఆధార్ నమోదు చేయాలని చెప్పారు.జిల్లాలో 8895 మంది చిన్నారులకు జనన ధృవీకరణ పత్రాలు లేవని వారందరికి ఆలస్య జనన దవీకరణ పత్రాలు జారీ చేయాలని అన్నారు.అదే విధంగా ఆధార్ కార్డుల నమోదు చేయాలని సూచించారు. విద్యుత్తు లేని అంగన్వాడీ కేంద్రాలకు విద్యుత్తు సదుపాయాం కల్పించాలని అన్నారు. అంగన్వాడీ పిల్లలకు భోజనం పెట్టి పడుకోబెట్టడానికి కాదని కనీస అక్షరాభ్యాసం చేయించాలని అన్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మాతా శిశు మరణాలు జరగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.మాతా శిశు మరణాలు జరిగితే వైద్యాధికారులు బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.మరణాలను సక్రమంగా నమోదు చేయకపోతే వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పిఓలు డాక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, (వర్చువల్) జిఎస్ డబ్ల్యూ నోడల్ అధికారి పి.ఎస్. కుమార్, డిఆర్డిఏ పిడి వి.మురళి,ఐసిడిఎస్ పిడి. ఎన్. సూర్యలక్ష్మి,గిరిజన సంక్షేమ శాఖ డిడి ఎల్. రజని, జిల్లా నైపుణాభివృద్ధి అధికారి రోహిణి,జిల్లా పంచాయతీ అధికారి బి.లవరాజు,డ్వామా పిడి విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలి.

**గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్లా సురేష్.**



**గుమ్మలక్ష్మీపురం మే.27 పెన్ పవర్.** మన్యం జిల్లా పార్వతీపురం సీతంపేట ఐటిడిఏ పరిధిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ సీట్లు పెంచాలని. మంగళవారం నాడు మీడియాతో గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు పల్లా సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పల్లా సురేష్ మాట్లాడుతూ.

కళాశాలలో ఇంటర్మీడియట్ కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థి విద్యార్థులు అందిరికీ సీట్లు కేటాయించి ప్రవేశాలు కల్పించాలి. ప్రవేశాలు లేనియెడల గిరిజన విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారు.అలాగే ప్రైవేటు కళాశాలల్లో ఫీజులు చెల్లించే ఆర్థిక స్తోమత లేక గిరిజన విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కావున ఇంటర్మీడియట్ సీట్లు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించే విధంగా ఐటిడిఏ అధికారులు చర్యలు చేపట్టాలి.అని పల్ల సురేష్ అధికారులకు మరియు తదితరులు కోరారు.

# నగర కీర్తి డంపింగ్ యార్డ్ లో సిగ్గులేని యంత్రాంగం









- ప్రతిష్టాత్మకమైన రైల్వే జోన్ పరువు పోయే పరిసరాలు
- దుర్గంధ భరితంగా రహదారులు కలుషితమైన పరిసరాలు అధికారుల తీరును తప్పుపడుతున్న ప్రజలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం మే 27:**ఎన్నో పోరాటాల ఫలితమే రైల్వే జోన్ సాధన.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ రాష్ట్రానికే కాక నగర కీర్తిని సగౌరవంగా చాటి చెప్పే రైల్వే జోన్ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ పనితీరు అద్దం పడుతుంది.

వివరాల్లోకి వెళితే విశాఖపట్నం ముడసర్లోవ రామకృష్ణాపురం సమీపంలో దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిపాలన కార్యాలయ పనులు ప్రారంభమయ్యాయి. జరుగుతున్న పనులను పరిశీలించేందుకు వచ్చే వారికి
మీపంలో ఉన్న సమీపంలో ఉన్న డంపింగ్ యార్డ్ మరియు రైల్వే జోన్ కార్యాలయానికి వెళ్లే డబల్ రోడ్డు పూర్తిగా హెబ్రీస్ తో నిండి డంపింగ్ యార్డ్ కు మించి వాహనాలు వెళ్లేందుకు కూడా దారి లేక మార్గం అద్వానంగా ఉంది దీన్ని పై జీవీఎంసీ అధికారులకు తెలియపరిచినా పత్రికల్లో పలుమార్లు వార్తలు ప్రచురించినా అధికారులకు చలనం లేదు.నగరపాలక సంస్థ తీరును కేంద్ర ప్రభుత్వాలు ప్రశ్నించినా ఆశ్చర్యపోనక్కర్లేదు.నగర పరిసర ప్రాంతాల్లోని డంపింగ్ యార్డ్ కు తరలివచ్చే వాహనాల చెత్తను కూడా ఈ పరిసర ప్రాంతంలోని వేస్తున్నారు.పూర్తిగా అధికారుల పర్యవేక్షణ లోపం కనబడుతున్న ఏ ఒక్క అధికారి ప్రాంతంపై దృష్టి పెట్టకపోవడం ఎన్నో పోరాటాలతో సాధించుకున్న రైల్వే జోన్ కు మన అధికారులు ఇచ్చే స్వాగతం ఇదేనా అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ పరిసర ప్రాంతాల్లో ఉన్న డబల్ రోడ్డు పై ఉన్న డిబ్రిస్ తొలగించి రైల్వే జోన్ కార్యాలయానికి వెళ్లే మార్గాన్ని శుభ్రపరచాలని ఇటు రైల్వే జోన్ అధికారులతో పాటు ప్రజలు కూడా కోరుతున్నారు. పాలక యంత్రాంగం పదవులుకై ఆరాటం పోరాటం నగర అభివృద్ధిపై లేదని, విశాఖ నగరానికి తలమానికంగా ఉన్న రైల్వే జోన్ కీర్తి ప్రతిష్టలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డంపింగ్ యార్డ్ రైల్వే జోన్ పరిసర ప్రాంతాల్లో చెత్తను వేయడం పూర్తిగా నిషేధించాలని అట్టి వారిపై చర్యలు చేపట్టాలని పర్యావరణాన్ని కాపాడాలని ప్రకృతి ప్రేమికులు కోరుతున్నారు.

# అమావాస్య కాలబైరవ స్వామికి శనీశ్వర స్వామి పుట్టినరోజు సందర్భంగాప్రత్యేక పూజలు



**గాజువాక: పెన్ పవర్,మే27**జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలబైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు కాలభైరవ స్వామికి ఈరోజు శనీశ్వర స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు. అమావాస్యలలో ఎంతో శక్తివంతమైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు. ఇంతటి శక్తివంతమైన ప్రాముఖ్యత కలిగిన అమావాస్యలో కాలభైరవ స్వామిని దర్శించుకుని పూజిస్తే వారి అనుకున్న కోరికలు తీరుతాయని ప్రజల విశ్వసిస్తారు అన్నారు. అనంతరం పూజకు విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు సమర్పించారు. మీ యొక్క పూజా కార్యక్రమం రాఘవేంద్ర శర్మ సారిద్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలలో పెంటకోట రాజు, కమలాకర్, దేవి టీచర్, నాగమణి, అనిత, చాముండేశ్వరి, శ్రీలక్ష్మి, లక్ష్మమ్మ, మంగమ్మ మరియు ఆలయ కమిటీ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## హుకుంపేట ఎంపీడీవో ఆఫీస్ నందు ఘనంగా.11 అంతర్జాతీయ యోగా దినోత్సవం



**హుకుంపేట పెన్ పవర్ మే 27:**11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగంధ్ర కార్యక్రమం ని ఈరోజు హుకుంపేట మండలం కేంద్రం లో గల ఎంపీడీఓ ఆఫీస్ లో నిర్వహించడంచారు. ఈ కార్యక్రమం లో డిపిఓ. లవరాజు, డి ఎల్ పి ఓ కుమార్, ఎమ్మార్వో. కృష్ణ రావ్, ఎంపీడీఓ రమాదేవి, ఎంఈఓ. ఈశ్వర్ రావ్ స్థానిక సర్పంచ్ పూర్ణిమ హుకుంపేట మండలం సచివాలయం సిబ్బంది సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కొయ్యూరు లో 11 అంతర్జాతీయ యోగా దినోత్సవం



**కొయ్యూరు, పెన్ పవర్ మే 27:**11 వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగంధ్ర కార్యక్రమం కొయ్యూరు మండలం కేంద్రం లో గల ఎంపీడీఓ ఆఫీస్ లో గ్రామ సచివాలయాల్లో నిర్వహించడంచారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ బడుగు రమేష్ బాబు, స్థానిక సర్పంచ్ పీట సింహాచలం, ఎంపీడీవో ప్రసాదరావు ఆధ్వర్యంలో ఘనంగా 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, రాజేంద్రపాలెం సచివాలయ సిబ్బంది వెల్ఫేర్ అసిస్టెంట్ రాజు బాబు, అలాగే పలు సచివాలయాల్లో సచివాలయ సిబ్బంది స్థానిక సర్పంచులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# మే 29 నుంచి "వికసిత్ కృషి సంకల్ప అభియాన్" యాత్రలు

- రైతులతో ప్రత్యక్ష సమావేశాలపై కృషి విజ్ఞాన కేంద్రాల కార్యచరణ



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్,శ్రీకాకుళం, మే 27:**దేశవ్యాప్తంగా కృషి విజ్ఞాన కేంద్రాలు మే 29 నుంచి జూన్ 12 వరకు "వికసిత్ కృషి సంకల్ప అభియాన్" యాత్రలు నిర్వహించనున్నట్లు కృషి విజ్ఞాన కేంద్ర, ఆమదాలవలస సమన్వయకర్త డాక్టర్ కే. భాగ్యలక్ష్మి తెలిపారు.

ఈ యాత్రల సందర్భంగా ప్రతి రోజు మూడు గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేస్తామని, రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు ప్రత్యక్షంగా కలుసుకుని పంటలపై చర్చలు జరుపుతారని చెప్పారు. ముఖ్యంగా ఖరీఫ్ సీజన్‌లో అనువైన పంటలు, అధిక దిగుబడి విత్తనాలు, కొత్త సాంకేతికతల వినియోగం, యాంత్రీకరణ, పశుపోషణ, సేంద్రీయ వ్యవసాయం, విలువ ఆధారిత ఉత్పత్తులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు.

రైతులకు ఎదురవుతున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కార మార్గాలు సూచించడం, అవసరమైతే పరిశోధన చేపట్టి సమస్య పరిష్కారానికి దారులు చూపడం కూడా యాత్రల భాగమని వివరించారు.

ఈ యాత్రల్లో దేశవ్యాప్తంగా 2,000 మంది శాస్త్రవేత్తల బృందాలు పనిచేస్తాయని, సుమారు 1.5 కోట్ల మంది రైతులను ప్రత్యక్షంగా కలిసే అవకాశం ఉంటుందని డాక్టర్ భాగ్యలక్ష్మి తెలిపారు. రైతులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని ప్రయోజనం పొందాలని ఆమె కోరారు.

## ప్రతి పంచాయతీలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి

జీకే వీధి వైసీపీ నాయకుల డిమాండ్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మే 27**: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో 16 పంచాయతీలలో కూడా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని గూడెం కొత్త వీధి మండల వైసీపీ అధ్యక్షులు కంకిపాటి గిరిబాబు ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రేషన్ కార్డులలో యాడింగ్,మరియు ఈ కేవైసీ,నూతన ఆధార్ కార్డు, ఆధార్ అప్డేట్ కొరకు పిల్లలు మరియు పెద్దలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆధార్ కేంద్రాలలో గంటలు తరబడి వేచి చూడాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా చిన్నపిల్లలు చాలా ఇబ్బంది పడుతున్నారని కావున ప్రతి పంచాయతీలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయడం వలన ఆధార్ కేంద్రాలలో రద్దీ తగ్గుతుందని, అందరికీ సక్రమంగా ఆధార్ సేవలు అందించడం జరుగుతుందని కావున ప్రతి పంచాయతీలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ వైసిపి నాయకులు వంతల అరుణ్ కుమార్, వైసిపి కల్చరల్ వింగ్ అధ్యక్షులు వంతల చంటిబాబు, పేసా కమిటీ సభ్యులు పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ పాత్రికేయుడు యేసు రత్నం మృతి



**చింతపల్లి పెన్ పవర్ మే 27 :-**చింతపల్లిసీనియర్,పాత్రికేయుడు గుండుమల్ల యేసు రత్నం మంగళవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో మృతి చెందారు. ఈయన గత కొద్దికాలంగాతీవ్రఅనారోగ్యంతో బాధపడుతున్నారు. యేసు రత్నం ప్రజాశక్తిపత్రికవిలేఖరిగా సుదీర్ఘకాలంసేవలుఅందించారు. ప్రస్తుతం ఆయన అన్వేషణ పత్రికలో సేవలను అందిస్తున్నారు. ఈయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న చింతపల్లి విలేకరులు ఈయనను స్థానిక ఆసుపత్రిలో చేర్చారు. వైద్యాధికారులు చికిత్సను అందిస్తుండగా,అప్పటికే పరిస్థితి విషమంగా ఉండటంతో , ఆసుపత్రిలో చేర్చిన గంటల వ్యవధిలోనే ఆయన తుది శ్వాసను విడిచారు. ఈయనకు భార్య ,ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈయన పార్థీవ దేహాన్ని చింతపల్లి నుండి కొయ్యూరు మండలం డౌనూరు గ్రామానికి బంధువులు తరలించారు. స్వస్థలం డౌనూరు గ్రామంలో అంత్యక్రియలనునిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సీనియర్ పాత్రికేయుడు యేసు రత్నం మరణ వార్తను విని చింతపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష ,కార్యదర్శులు దేశెట్టి సతీష్, వన రాజు, దయానంద్, చింతపల్లి ప్రెస్ క్లబ్ విలేకరులందరూ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియ చేశారు.

# శిశువులకు టీకాలు సకాలంలో అందించాలి.

జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి జిల్లా ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం. కిరణ్ కుమార్.





**చింతపల్లి పెన్ పవర్ మే 27 :-** శిశువులకు వ్యాక్సినేషన్ సకాలంలో అందించడంతో ప్రమాదకరమైన వ్యాధుల నుండి రక్షించవచ్చునని అల్లూరి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మరియు ప్రోగ్రాం మేనేజ్మెంట్ అధికారి డాక్టర్ ఎం కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగాఆయనమాట్లాడుతూ,టీకాలుశిశువులఆరోగ్యానికి చాలా ముఖ్యమని టీకాలు ఇవ్వడం ద్వారా మనం వారిని ప్రమాదకరమైన వ్యాధులనుండి,రక్షించవచ్చునన్నారు. కాబట్టి శిశువులకు వ్యాక్సినేషన్ను సకాలంలో అందించాలని తెలిపారు. ఆసుపత్రిలో సుఖప్రసవం జరిపిన వెంటనే శిశువులకు విటమిన్ కే ,బి ,సి ,జి హెపటైటిస్ బి టీకాలు స్టాఫ్ నర్స్ లేదా వైద్య సిబ్బంది ద్వారా తప్పనిసరిగా అందించాలని తెలిపారు. వైద్య సిబ్బంది వ్యాక్సినేషన్ గూర్చి శిశువుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి శిశువులకు అందించాలని అన్నారు. అనంతరం ప్రాంతీయ ఆసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు ఆసుపత్రిలో జరుగుతున్న సుఖప్రసాభాల గురించి అప్పుడే పుట్టిన శిశువులకు అందిస్తున్న వ్యాక్సినేషన్ గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డును వార్డులను అందుబాటులో ఉన్న మందులను రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో యు విన్ జిల్లా కోఆర్డినేటర్ కె ప్రసన్న దత్త ప్రాంతీయ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామానికి మార్గం లేదు- మౌలిక వసతుల కొరత మరణానికి దారి తీసింది

- ఆసుపత్రి దూరం తడకపల్లిలో వ్యక్తి మృతి
- చిన్నబ్బాయి మృతి రహదారి లేకపోవటమే కారణం?
- తడకపల్లి గ్రామస్తుల ఆవేదన



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 27:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం ఏ దారకొండ పంచాయతీకి చెందిన తడకపల్లి గ్రామవాసి కోపూరు చిన్నబ్బాయి (వయసు 52) మంగళవారం అనారోగ్యంతో కన్నుమూశారు.గత మూడు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నబ్బాయి, సరైన వైద్య సదుపాయాలు లేక, గ్రామం నుండి ఆసుపత్రికి వెళ్లే రహదారి కూడా లేకపోవడంతో, కుటుంబ సభ్యులు అతడిని ఆసుపత్రికి తీసుకెళ్లలేకపోయారు.ఈ సందర్భంగా పంచాయతీ వైస్ సర్పంచ్ ముర్ల చంటి బాబు మాట్లాడుతూ, "గ్రామంలో సరైన రహదారి లేకపోవడం, ఆసుపత్రి సదుపాయాలు దూరంగా ఉండటంతో ఇలాంటి మరణాలు జరుగుతున్నాయి. గత ఏడాది గొల్లపల్లి గ్రామానికి మినీ సబ్ సెంటర్ శాంక్షన్ అయినప్పటికీ నేటివరకు నిర్మాణం ప్రారంభం కాకపోవడం విచారకరం," అని చెప్పారు.ఈ ఘటనతో గ్రామస్థులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. చిన్నబ్బాయికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ యజమానిని కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీటిలో మునిగిపోయారు.తక్షణమే తడకపల్లి గ్రామానికి రహదారి, బ్రిడ్జి వంటి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, అలాగే గొల్లపల్లి మినీ సబ్ సెంటర్‌ను త్వరితగతిన నిర్మించాలని గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.అంతేగాకుండా, చిన్నబ్బాయి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# మహానాడుకు తరలివచ్చిన నేతలు

- కార్యకర్తలకు ఘన స్వాగతం పలుకుతున్నా
- కడప జిల్లా ప్రజానికానికి, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలకు, నమస్కారాలు తెలియ జేస్తున్న
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు






**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం,మే 27 :**నేను మొదట కార్యకర్తగా మహానాడుకు వచ్చాను.ఆతరువాత గాజువాక ప్రజానికం ఆశీర్వాదంతో గాజువాక ఎమ్మెల్యేగానేడు రాష్ట్ర అధ్యక్ష హొదాలో తెలుగుదేశం పార్టీ కుటుం సభ్యులతో పాల్గొనడం ఆనందంగా ఉంది ఈ అవకాశం క ల్పించిన జాతీయ అధ్యక్షులకు నా కృతజ్ఞతలు తెలియజేస్తున్న అనుక్షణం భుజం తట్టి సహ కారం అంధిస్తున్న లోకేష్ బాబుకు ధన్యవాదా లు తెలియజేస్తున్న,అలాగే నేను వేసే ప్రతి అడు గులో నాకు సహకరిస్తున్న సీనియర్ నాయకు లకు ధన్యవాదాలు తెలియజేస్తున్న,రాష్ట్ర అధ్యక్షునిగా మొదటి ప్రసంగం చేస్తున్నందుకు నా జీవితంలో మరచిపోలేను ఇది నాకు దొరికిన గౌరవం ఒక్కటే కాదు.పార్టీ సిద్ధాంతాలపై నమ్మకానికి ప్రతీక పార్టీ సిద్ధాంతాలకు ఎవరైతే కట్టుబడి ఉంటారో వారికి ఉన్నత స్థానం దక్కు తుందనడానికి నేనే నిదర్శనం. కడపలో మహా నాడు పెడదామంటే ఎన్నో అపోహలు పెట్టారు కాని ఇక్కడికి వచ్చాక కడప ప్రజలు ఇచ్చిన సహాకరం.. తెలుగుదేశం శ్రేణులు ఇచ్చిన తో డ్పాటు చాలా అద్భుతం ఈ మహానాడు వేదిక గా.కడప ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తు న్నాం,ప్రజలే దేవుళ్లు.సమాజమే దేవాలయం అనే నినాదంతో మన పార్టీ ముందుకు వెళ్తుంది ౨ నందమూరి ఆశయాలు.చంద్రబాబు విజన్ తో ప్రజా శ్రేయస్సుకోసం పనిచేయాలి,నాడు విజన్ 2020 అంటే అందరూ నవ్వారు కాని 2020 వచ్చాక చంద్రబాబు విజన్ అంటే ఏంటో ప్రజలకు అర్థం అయ్యింది,వాట్ సీబీఎన్ థింక్ టుడే ది నేషన్ థింక్ టుమారో అనే నినాదం మొదలైంది,అందరం విజనరీ నాయకుడి అడుగుజాడల్లో 2047 స్వార్ణాంధ్రకోసం కృషి చేయాలి,తెలుగుదేశం పార్టీకి అనుభవం ఉన్న నాయకత్వం చంద్రబాబు నాయుడు ద్వారా.. యువ నాయకత్వం లోకేష్ బాబు ద్వారా కీర్తిశేషులు నందమూరి ఆశీస్సులతో మన పార్టీ ఆచంద్రార్థం కొనసాగుతుందని తెలియజేస్తున్న

# కళాకారులకు సినిమా ఉపాధి ప్రభుత్వమే కల్పించాలి!

- తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, తెలుగు మా ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కార్యవర్గం ఏర్పాటు
- సినిమా పరిశ్రమ క్రూవ్ ప్రభుత్వం త్వరగా ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సినిమా కళాకారులను ఆదుకోవాలి
- ప్రతీ ప్రభుత్వానికి కళాకారులు ఎప్పుడు అండగా ఉంటారు
- రాజకీయలకు అతీతంగా కళాకారులను ప్రోత్సహించాలి
- వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏపీ ఫిల్మ్ ఛాంబర్, విశాఖ కో-ఆర్డినేటర్, డా. పూతి వెంకట రెడ్డి డిమాండ్



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, విశాఖపట్నం మే 27 :** విశాఖపట్నం: నగరం లో ఇటీవల పబ్లిక్ లైబ్రరీ, హాల్ జరిగిన కార్యక్రమం లో హంగు, అర్భటం లేకుండా, సర్వ,సాధారణంగా గణపతి శ్లోకం, జ్యోతిప్రాజ్వలన తో సంగీత విభవరి, అట,పాట సాంస్కృతిక కార్యక్రమం తో ప్రారంభం జరిగింది! ఈ కార్యక్రమం కేవలం సభ్యులకు అసోసి యేషన్ విధి,విధానాలు, భవిష్యత్ కార్యాచ రణ, ప్రణాళిక వివరించి,గౌరవ సభ్యులకు చిరు సన్మానం, సత్కారం చేసి నియామక (అపాయిం ట్మెంట్) పత్రాలు ఇవ్వడం అయింది! మరి ము ఖ్యంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం, తెలుగు సినిమా పరిశ్రమ తెలంగాణ, హైద రాబాద్ లో ఉండిపోగా సినిమాలానే ఉపాధి, జీవితం గా నమ్ముకున్న కళాకారులూ ఆంధ్రప్ర దేశ్ లో షూటింగ్ లు లేకపోతే అర్ధ ఆకలి తో గడిపే నటి నటులు, సినిమా నైపుణ్యం ఉన్న కళాకారుల పరిస్థితి దిక్కు తోచ్చని స్థితి లో ఉన్న సమయాన్ని అవకాశంగా కొంతమంది పెద్దలు, సినిమాకి సంబంధం లేని నేరస్థులు, ధనవంతులు, క్రిమినల్, రాజకీయ నాయకులు, సినిమా అంటే మేమే,అవగాహన లేని వారు, సినిమా పరిశ్రమ మా చేతులల్లో ఉంది అని మసీ పూసి మారేడు కాయ చేస్తున్న వారి కబంధ హస్తల్లోనుంచి విముక్తి కోసం ఒక్క ప్రత్యేక పరిస్థితుల నుంచి సినిమా కళాకా రులకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయండి మహాప్రభో అని అనేక మంది పెద్దలను, రాజకీయ,పార్టీ నాయకులు అధినేత లను అనేకమార్లు వినతి పత్రాలతో, అర్జీలతో వేడుకున్న ఇప్పటికి ప్రయోజనం లేదు, చిన్న సినిమా నిర్మాతలను సహకారం, ప్రభుత్వం రాయితీ వారి ప్రోత్సాహం అందించే దిశగా, స్థానిక కళాకారులకు ఉపాధి పరిష్కారం కోసం, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రముఖ, సీనియర్ నటి, నటులతో కొంతమంది కళాకారులూ కలిసి 2023 సంవత్సరం విజయవాడ కేంద్రం గా ఏర్పాటు చేసిన సినిమా,కల్చరల్ సంస్థ తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ తెలుగు మా (ఆంధ్రప్రదేశ్) అని తెలియజేస్తూ!

అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సినిమా ఉపాధి అవకాశాలు, సంక్షేమ, అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళిక,లక్ష్యం కలిసి కట్టుగా చేరుటకు, సంకల్పంగా సంస్థ లో ఉన్న కళాకా రులూ అందరు ఒక్కరి కొక్కరు సహకారం చేసుకొని, ఐక్యత తో అసోసియేషన్(సొసైటీ) కార్యక్రమం లు ముందుకు నడిపించే విధంగా, అసోసియేషన్ సంస్థ అడ్మిన్ కి చేరిన సభ్యత్వం వరకు సభ్యులకు త్వరలో ఆంధ్రప్రదేశ్, విశాఖ పట్నం వేదిక గా జరిగే గొప్ప కార్యక్రమం మన! తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ 2 వ వార్షికోత్సవ" రోజున రాజకీయ,సినిమా ప్రము ఖులు, పెద్దలు చేతుల మీద, సభ్యత్వం ఉన్న కళాకారులకు (నటి, నటులకు) ఐ.డీ కార్డులు మరియు ఇన్సూరెన్స్ చేయించడం జరుగు తుంది, అని ఈ కార్యక్రమం లో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,డా.పూతి వెంకట రెడ్డి, ఉపాధ్యక్షుడు (జూనియర్ పవన్ కళ్యాణ్) కళ్యాణ్ రాజా, సంయుక్త కార్యదర్శి (జూనియర్ చంద్రబాబు నాయుడు) ధనుంజయ్ ప్రభునే రుకమాకాంత్, ప్రధాన కార్యదర్శి, డా.ఎం బెల్లం జయకుమార్, ఉపాధ్యక్షులు, కార్యనిర్వాహక కార్యదర్శి, పులుకూరి సతీష్ కుమార్, ఉపాధ్య క్షులు, పాండురంగ విఠల్, రమేష్ యాదవ్, యమ్.కృష్ణ కిషోర్, వెంకట రమణ, లోకేష్, రమణ, పాస్టర్ జోషఫ్, రోజా, మణికంఠ, లలిత రాణి, విజయలక్ష్మి గుండాల, సౌమ్య, కుసుమ ప్రియా, సాయి గాయత్రి, లక్ష్మి ప్రియా, గౌరవ సలహాదారులు, గుండుబిల్లి శ్రీనివాస్,గరగా విజయ శ్రీ భాస్కర్ (పెద్ద బాబు) న్యాయ సలహాదారులు దామోదర్ రావు, ఈశ్వర్ చంద్ర శేఖర్ (క్రిమినల్ లాయర్) సంస్థ పీ ఆర్.ఓ లు ప్రముఖ సినిమా కళాకారులూ కార్యక్రమానికి విచ్చేసి సినిమా నటి,నటులు, కళాకారులు అందరు కార్యక్రమం లో ఆలోచన,ఆవేదన, భవిష్యత్ కార్యాచరణ అసోసియేషన్ సభ, సమావేశం ద్వారా సభ్యులు తెలియచేశారు! ఈ కార్యక్రమం రాష్ట్ర ఆహ్వాన కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది!

తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్( ఆంధ్ర ప్రదేశ్ ) రాష్ట్ర కార్యవర్గ విస్తరణ కార్యక్రమం లో 2025-26సం లకు ఎంపికైన నూతన పాలకవర్గ సభ్యులు: సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షుడు, డా.పూతి వెంకటరెడ్డి (ఆంధ్రప్రదేశ్), ఉపాధ్యక్షులు, కారుటూరి కళ్యాణ్ రాజా (జూనియర్ పవన్ కళ్యాణ్) (హైదరాబాద్/ఆంధ్రప్రదేశ్) ఉపాధ్య క్షులు,ఎం.కృష్ణ కిషోర్ (విశాఖపట్నం), ప్రధాన కార్యదర్శి డా.ఎం.బెల్లం జై కుమార్ గుప్తా( విజయవాడ), సంయుక్త కార్యదర్శి, రుకమాకాంత్ ధనుంజయ్ ప్రభునే (మహారాష్ట్ర అధ్యక్షులు, తెలుగు మా),సంయుక్త కార్యదర్శి, ఆర్.ఎం.కే.శర్మ, రవి బోనెల (పెప్సీ మెంబెర్, విశాఖపట్నం) రాయుడు చంద్రకుమార్ (తూర్పుగోదావరి జిల్లా), కోశాధికారి, డి.జగ్గారావు (విశాఖ), ఉపాధ్యక్షులు, పాండురంగ విఠల్(ఎన్టీఆర్ జిల్లా) రాంబాబు వనిగల (పశ్చిమగోదావరి) గద్దె వరప్రసాద్ (విజయనగరం) వర్రే రమేష్( రాజమండ్రి) ఉపాధ్యక్షులు,కార్యనిర్వాహక కార్యదర్శి, సతీష్ కుమార్ (ప్రకాశం జిల్లా) గంగాధర్, కృష్ణ (చిత్తూరు జిల్లా) రమేష్ యాదవ్ సిహెచ్ (విశాఖ), డీ.కోటేశ్వరరావు (మద్రాస్), యమ్.యస్.రాజు (కథ రచయిత) వై.రాజశేఖర్ (వైజాగ్) సదానంద్(వైజాగ్) డీ.రామరాజు (కాకినాడ) సాయి చైతన్య మోదీ (ఒంగోలు), ఉమా శంకర్ (చిత్తూరు జిల్లా) రోనా(యన్.టీ.ఆర్ జిల్లా) ప్రశాంత్ (యన్.టీ.ఆర్ జిల్లా) విక్రాంత్ (యన్.టీ.ఆర్ జిల్లా), వీరాంజనేయులు(ప్రకాశం జిల్లా), వీర మణికంఠ (కృష్ణ జిల్లా) కూడ బాలరాజు (అల్లూరి సీతారామరాజు జిల్లా), శాంతారావు,(శ్రీకాకుళం) సంతోష్ కుమార్( విజయనగరం) జానీ (ఫైట్ మాస్టర్) (శ్రీకాకుళం), న్యాయ సలహాదారులు: దామోదర్ రావు (విజయనగరం), ఈశ్వర్ చంద్ర శేఖర్, (క్రిమినల్ న్యాయ వాది (విజయనగరం) ధర్మారావు(శ్రీకాకుళం జిల్లా కోర్టు) గడ వెంకటేశ్వర్లు(హై కోర్టు న్యాయవాది, గుంటూరు/కృష్ణ), దువ్వూరి నాగేశ్వరావు (ప్రకాశం / నెల్లూరు) జెట్టది సునీల్ కుమార్ (హై కోర్టు న్యాయవాది, కడప/చిత్తూరు) ఈసీ మెంబర్లు: అల్లురయ్య (ప్రకాశం జిల్లా) ఎం.టి.రాజు, రమణ, సత్తిబాబు, లోకేష్,(వైజాగ్) గంగాధర్, కృష్ణ (చిత్తూరు జిల్లా),పాస్టర్ జోసెఫ్ (విశాఖపట్నం), యమ్.శ్రీనివాస్ శర్మ,అడపాక దాలి రాజు, నరసింగ్, గౌరవ సలహాదారులు: ప్రధాన సలహా దారులు, గంట్ల శ్రీను బాబు (జాతీయ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు), గుండుబిల్లి శ్రీనివాస్ (ఏపీ.డబుల్యే.జే. ఫెడరేషన్) గరగా విజయ శ్రీ భాస్కర్(పెద్దబాబు)వవిల్లేశ్వర రవికుమార్ (ఏపీ.డబుల్యే.జే. ఫెడరేషన్ నాయకులు), కాకుమాను వెంకట వేణు (ఏ.పీ.జే. యు.జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్), నేమాల హేమసుందర్ (ఏ.పీ.జే. యు.జర్నలిస్ట్ యూనియన్ నాయకులు) కిరణ్ కుమార్ (పద్మవతి స్టూడియో అధినేత%ు% దర్శకుడు) వెంకటరమణ (దర్శకుడు) పి.ఆర్.ఓ.లు వీరబాబు(హైదరాబాద్), సంతోష్ పట్నాయక్, వరప్రసాద్ (ఆంధ్ర ప్రదేశ్) "మహిళా విభాగం కార్యవర్గం": మహిళ అధ్యక్షురాలు, కీర్తన, కార్యదర్శి, కుసుమ ప్రియా, లలితా రాణి, విజయలక్ష్మి గుండాల సౌమ్య, సాయి గాయత్రి శర్మ లక్ష్మీ ప్రియ, శాంతారావు, (శ్రీకాకుళం) సంతోష్ కుమార్(విజయనగరం) జానీ (ఫైట్ మాస్టర్) (శ్రీకాకుళం) అన్ని జిల్లాలకు కళాకారు లకు ప్రాతినిధ్యమిస్తూ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎంపిక చేయడం జరిగింది! విచ్చేసిన కళాకా రులకు, గౌరవ సభ్యులకు, సభ్యులకు, సలహాదారులకు, న్యాయ సలహాదారులకు వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, వైజాగ్ కో-ఆర్డినేటర్, డా.పూతి వెంకట రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరి తరపున కృతజ్ఞతలు, కళాభి వందనాలు, శుభాకాంక్షలు తెలియజేయడం అయింది.

## జూన్ 12 మూడు లక్షల సామూహిక గృహ ప్రవేశాలు

- అల్లూరి జిల్లాలో 11వేల గృహ ప్రవేశాలకు సన్నాహం
- గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక అధికారి పివి రమణ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 27:** జూన్ 12న రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల సామూహిక గృహ ప్రవేశాలు కల్పిస్తామని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక అధికారి (అకౌంట్స్ అండ్ ఆడిట్ జనరల్ మేనేజర్) పి. వెంకట రమణ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో నిర్వహించిన ప్రత్యేక అధికారి మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో 11,477 గృహాలు నిర్మాణానికి ప్రతిపాదించడం జరిగిందని ఇప్పటి వరకు 4,691 గృహాలు పూర్తయ్యాయని మిగిలిన గృహాలను జూన్ పదవ తేదీలోగా పూర్తి చేసి 12 వ తెదేనాటికి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అంతకు ముందు వంటలమామిడి పంచాయతీలో నిర్మిస్తున్న గృహ నిర్మాణాలను పరిశీలించారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణ శాఖ పిడి బి.బాబు,ఇఇ రాజబాబు,ఎఇలు తదితరులు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టులో ఘనంగా యోగ దినోత్సవం



**ముంచం గిపుట్టు, పెన్ పవర్, మే 27:**ముం చంగిపుట్టు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యోగా దినోత్సవ వేడుక మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అరిసెల సీతమ్మ, ఎంపిడిఓ వి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. అంతర్జాతీయ 11వ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపడుతుంది. దీనిలో భాగంగా ఈ నెల 27వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు సచివాలయాలు వారీగా 200 మందికి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. మొదటి రోజు మండల కేంద్రము నందు పంచాయితీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో యోగాంధ్రా కార్యక్రమాన్ని నిర్వహించారు. యోగాంధ్రా కార్యక్రమాన్ని జయప్రదం చేసిన వివిధ శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిడిపిఓ పదారమ్మ, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీడబ్ల్యూజేఎఫ్ నూతన సభ్యులపై కక్షపూరిత రాజకీయం మానుకోవాలి.

**అనంతగిరి పెన్ పవర్ మే 27 మే.** నూతనంగా ఏర్పాటు చేసుకున్న పత్రిక సంఘం ఏపీ డబ్ల్యు జే ఎఫ్ నూతన సభ్యుల పై కొంతమంది సీనియర్ పత్రిక ప్రతినిధులు కక్ష పూరిత హెచ్చరికలు పంపిందే పనిలో నిమగ్నమయ్యారా ని కొంతమంది పత్రిక సోదరుల ద్వారా గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో అనంతగిరి, దుంబ్రిగూడ,అరకులోయ మండల కేంద్రంలో ఏపీయూ డబ్ల్యూ జె ఒక్క యూనియన్ ఉండేది, దీనిలో కొంతమంది యువ పత్రిక ప్రతినిధులు పాలన బాగోలేక, నూతనంగా పాత గ్రూపు ఎఫ్ ను ఎన్నికలు నిర్వహించుకోని మూడు మండలాలు అరకులోయ, దుంబ్రి గూడ, అనంతగిరి, వారీగా అధ్యక్ష కార్యదర్శులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతన గ్రూపు ఏర్పాటు పై సీనియర్ పత్రిక ప్రతినిధులకు ఇష్టం లేక, ఏకపాలన కావాలంటూ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎఫ్ సభ్యులపై పాత కక్షలు వెలికి తీసి కక్షపూరిత రాజకీయం చేయాలని కుట్రలు పన్నుతున్నారనీ కొంతమంది యువ పత్రిక ప్రతినిధులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. దీనిపై జిల్లా ఏపీయూడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు చొరవ చూపి వీరికి అండగా ఉండాలని నూతన సభ్య లు తెలుపుతున్నారు.

## హెూటల్,లాడ్జిలలో ఏక కాలంలో విస్తృత తనిఖీలు



నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి



**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విశాఖపట్నం మే 27. :**నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఆదేశాలతో నగర పరిధిలో గల హెూటల్/లాడ్జిలలో యెటువంటి అసాంఘిక కార్యకలా పాలు జరగకుండా మరియు వాటి భద్రతా ప్రమాణాలు, రికార్డులు తనిఖీ నిమిత్తం మరోమారు గత సాయంత్రం మే 26 తేదీ న నగరంలోని జోన్ 01 మరియు జోన్ 02 పరిధిలో ఏక కాలంలో విస్తృత తనిఖీలు జరిపిన నగర పోలీసులు.ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సాయంత్రం 08:00 నుండి రాత్రి 09:00 గంటల మధ్య , నగర జోన్ -01, జోన్ 02 పరిధిలో 80 హెూటల్/లాడ్జిలలో ఈ తనిఖీలు చేపట్టడం జరిగినది. ఈ దాడులలో ప్రతీ టీమ్ బాడీ వార్న్ లేదా మొబైల్ కెమెరా లను వినియోగిస్తూ, హెూటల్/లాడ్జిల గదులు తనిఖీ చేస్తున్నపుడు ఒక మహిళా పోలీసు కానిస్టేబుల్/హెూం గార్డ్ కూడా ఉండి తనిఖీలను క్షుణ్ణంగా చేయడం జరిగినది.ఈ రెయిడ్ నందు ప్రధానముగా తనిఖీ చేసిన అంశములు:

అతిథుల జాబితా నందు ఎవరైనా పరారీలో ఉన్న నిందితులు ఉన్నదీ, లేనిదీ?పెండింగ్లో ఉన్న ఎన్ బి డబ్ల్యు లలో అతిథుల జాబితా నందు ఉన్నదీ, లేనిదీ?తప్పిపోయిన వ్యక్తులలో అతిథుల జాబితా నందు ఉన్నదీ, లేనిదీ?విదేశీ అతిథిలు వీసా/పాస్పోర్ట్ లేకుండా/వీసా అను మతికి మించి ఉంటున్నారా? ఏదైనా మైనర్ అమ్మాయి హెూటల్లో అబ్బాయి/పురుషుడితో కలిసి ఉందా?

హెూటల్లో ఏదైనా వ్యభిచార కార్యకలాపాలు జరుగుతున్నాయా? హెూటల్లో ఫైర్ ఎన్ఓసి, ట్రేడ్ లైసెన్స్, జీఎస్టీ సర్టిఫికెట్,ఎఫ్ ఎస్ ఎస్ ఐ లైసెన్స్ ఉన్నదీ/లేనిదీ? 18 ఏళ్లలోపు పిల్లలెవరైనా హెూటల్లో పనిచేస్తున్నారా హెూట ల్లో మద్యం అమ్ముతున్నట్లైతే, మద్యం లైసెన్స్ ఉన్నదీ/లేనిదీ? హెూటల్ రిసెప్షన్ నంద ర్యకుల రికార్డులను నిర్వహిస్తుందా మరియు %ు% కార్డులు తీసుకుంటుందా? హెూటల్ వారు విజిటర్ మానిటరింగ్ సిస్టమ్లో డేటాను అప్డేట్ చేస్తుందా? డి ఎఫ్ ఎం డి, హెచ్ ఎం డి లగేజ్ స్కానర్ లేదా అండర్ వెహికల్ చెక్ మిర్రర్ వంటి హెూటల్లో ఏదైనా ఆక్సెస్ నియంత్రణ ఉందా? హెూటల్లో సీసీటీవీ అమర్చబడిందా? ఎన్ని సీసీ కెమెరాలు అమర్చారు? రిసెప్షన్/ఇతర కంట్రోల్ రూమ్ వద్ద 24/7 సీసీటీవీ ఫుటేజీలు పర్యవేక్షించబడుతున్నాయా? సీసీటీవీబ్యాకప్ కలిగి ఉందా మరియు బ్యాకప్ యొక్క నిల్వ వ్యవధి (ఒక నెల, రెండు నెలలు, మొదలైనవి) మరియు స్థానం (క్లౌడ్ నిల్వ, డివిఆర్ ఎన్ విఆర్, మొదలైనవి) ఎంత అను మానితులు ఎవరైనా గుర్తిస్తే తదుపరి విచారణ చేపట్టడం. ఏదైనా అనుమానాస్పద వస్తువు (గంజా/ఎన్ డి పి ఎస్/ఆయుధాలు మరియు మందుగుండు సామాగ్రి/ దొంగిలించ బడిన వస్తువుగా అనుమానించబడే ఏదైనా ఇతర వస్తువు/ఏదైనా ఇతర వస్తువులు ఎవరి వద్దనైన కలిగి ఉన్నాయా, వారు సంతృప్తికరం గా వివరించలేకపోయారు/చేయలేకపోయారు కొనుగోలు రుజువు అందించలేకపోయినా)18. లాడ్జిలో ఉన్నవారి పూర్వాపరాలు సరిగ్గా తనిఖీ చేయబడి ఉన్నాయా (ఆధార్ కార్డ్, ఉద్యోగ విషయంలో ఉద్యోగ స్థలం నుండి జారీ చేయబడిన ఏదైనా ఇతర ఫోటో ఐ.డి కార్డ్ కార్డ్).ఎటువంటి జూదాలు అయినా జరుగుతు న్నవి?ఈ తనిఖీలలో గుర్తించిన అంశాలు: 08 హెూటల్లు %ు% లాడ్జీలు అగ్నిమాపక ఎన్ఓసిని కలిగి లేవు, 07 హెూటళ్లు %ు% లాడ్జీలకు ట్రేడ్ లైసె న్స్ లేవు,22 హెూటళ్లు %ు% లాడ్జీలకు ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్సు లేవు,12 హెూటల్లు %ు% లాడ్జీలు జీఎస్టిసర్టిఫికేట్ కలిగి లేవు 07 హెూటల్లు వి.ఎం.ఎస్ లో సందర్శకుల సమాచారాన్ని సరిగ్గా అప్డేట్ చేయడం లేదు.ఈ సందర్భముగా సిపి మాట్లాడుతూ కమిషన రేట్ పరిధిలో గల అన్ని హెూటల్/లాడ్జిలలో చట్ట పరముగా ఉన్న అన్ని నిబంధనలను ఖచ్చిత ముగా పాటించాలని కోరారు, ఇకపై కూడా హెూటల్/లాడ్జిల పై ఈ డైనమిక్ దాడులు కొన సాగుతాయి అనీ, నిబంధనలను పాటించని హెూటల్/లాడ్జిల యాజమానులపై కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని , యెటువంటి ఫిర్యాదులకైనా తాను ఇచ్చిన 7995095799 నంబరుకు ఫోన్ లేదా వాట్సాప్ ద్వారా తెలియ పరచగలరని విజ్ఞప్తి చేయడం జరిగినది.

## కొమ్ము సంపెంగ గ్రామంలో వైద్య శిబిరం



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మే 27:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం కొమ్ము సంపెంగ గ్రామంలో ఆర్ వి నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ సౌమ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 52 మంది గిరిజనులకు వైద్య సేవలు అందించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, జ్వరాలపై అవగాహన కల్పించి ఫీవర్ సర్వే చేపట్టారు. అనారోగ్య సమస్యలు సంభవిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని వర్షాలు పడుతున్నాయి కాబట్టి నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది కాబట్టి వేడి చేసి చల్లార్చిన నీటిని త్రాగాలని వివరించారు.

## మత్స్యకారుల సమస్యల పై నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశం

- మత్స్యకారులకు ఇచ్చిన హామీని నిలబెట్టు కున్న
- మత్స్యకారులను పోర్టు చైర్ మేన్ తో భేటీ ఏర్పాటు సమస్యల పరిష్కారానికి చైర్మన్ హామీ
- పోర్టు చైర్మన్,ఫిషరీష్ అధికారులు, మత్స్యకార పెద్దలతో ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి, సమస్యలపై చర్చ
- ఎమ్మెల్యేకి మత్స్యకారులు కృతజ్ఞతలు
- ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, మే 27 :**విశాఖ దక్షిణ నియోజకవర్గంలోని మత్స్యకా రులతో కలిసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశా ఖపట్నం పోర్టు చైర్పర్సన్ ను కలిశారు. ఫిష్షింగ్ హార్బర్లో సమస్యలపై మత్స్యకారులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశ పరుస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. తాను ఇచ్చిన హామీని నిలబె ట్టుకుంటూ మే 27 న మత్స్యకార సంఘాల నాయకులతో కలిసి పోర్టు చైర్మన్ ను కలిశారు. ఈ సందర్భంగా ఫిషింగ్ హార్బర్లో మత్స్యకారు లు ఎదుర్కొంటున్న పలు ప్రధాన సమస్యలను పోర్టు చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. వీటిల్లో ప్రధానంగా కోవిడ్ టైంలో మత్స్యకారులు పోర్టుకు కట్టాల్సిన పన్నులను చెల్లించలేదు. దీంతో కోవిడ్ సమయంలో చెల్లించాల్సిన ఈ బకాయిలను రద్దు చేయాలని ప్రధానంగా కోరారు. దీనితో పాటుగా పడవలను వార్ఫ్ పై ఉంచేందుకు అవసరమైన క్రేన్లను పోర్టు ఏర్పా టు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే తో పాటు ఏపీ మేకనైజ్ డ్ ఫిషింగ్ బోట్ ఆపరేటర్ అసోసియేషన్, డాల్ఫిన్ అసోసియేషన్ ప్రతిని ధులు పోర్టు చైర్మన్ తో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే సమక్షంలో మత్స్యకా రులు అడిగిన సమస్యలను పరిష్కరిస్తామని పోర్టు చైర్మన్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ వంశీకృష్ణ శ్రీనివాస మాట్లాడుతూ తాను మత్స్యకారులకు హామీ ఇచ్చిన విధంగా సమస్యల పరిష్కారం కోసం మత్స్యకార నాయ కులను నేరుగా పోర్టు చైర్మన్ తో సమావేశపరి చానని వెల్లడించారు. గతంలో ఏ ఎమ్మెల్యే కూడా చైర్మన్ తో మత్స్యకారుల సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని ఆయన గుర్తుచేశారు. సమస్యల పరిష్కారానికి చైర్పర్సన్ సానుకూ లంగా స్పందించారని త్వరలోనే మత్స్యకారుల డిమాండ్ మేరకు సమస్యలు పరిష్కారం అవు తాయని ఎమ్మెల్యే వెల్లడించారు.మరోవైపు ఎస్ఎల్ కాలువ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే చైర్పర్సన్ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువు రు మత్స్యకార నాయకులు , దక్షిణ నియోజకవర్గ గ్రానికి సంబంధించిన కూటమి నేతలు, ఫిషింగ్ హార్బర్ పెద్దలు అప్పారావు, లక్ష్మణరావు, వీర్రా జు ,నరసింహారావు, బాలాజీ , ధన రాజు, చిన్న , దాసు, కామేశ్వర రావు తోపాటు ఫిషరీస్ జే డి లక్ష్మణరావు, ఎఫ్ డి ఆషా జ్యోతి, జీవీఎంసీ డి ఈ వెంకటేశ్వర రావు హాజరయ్యారు.

## ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించిన డి.ఎస్.పి షేక్ షహబాజ్ అహ్మద్.



**అనంతగిరి పెన్ పవర్ మే 27.** ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించిన పాడేరు డి.ఎస్.పి షేక్ షహబాజ్ అహ్మద్ ఆయన మంగళవారం అరకు పరిధి దుంబ్రి గుడ , అరకులోయ అనంతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి ఎస్సై. గోపాలరావు తో అరకు లోయ ఆర్ ఐ టి ఐ జంక్షన్ వద్ద ప్రతి వాహనాన్ని అపి క్షుణంగా తనిఖీలు నిర్వహించారు అనంతరం ప్రతి ఒక్క వాహనదారుడు లైసెన్సు, వాహన పత్రాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన వాహనదారుల ముందు తెలిపారు. ప్రధానంగా గంజా రవాణా చేసి మీ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని, జీవితాంతం ఖైదీలుగా బ్రతికే కన్నా కుటుంబం సభ్యులతో సంతోషంగా గడపాలని ఆయన అన్నారు

# నేడు ఎన్టీఆర్ జయంతి ఉత్సవాలు..




**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, మే 27 :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి ఉత్సవాలను బుధవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జయంతి ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో మంగళవారం సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండగగా పరిగణించిందని అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం ఉదయం 10 గంటల నుండి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలకరణ ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు. ఎన్టీఆర్ జీవిత విశేషాలను తెలియజేస్తూ ఛాయాచిత్ర ప్రదర్శన ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్టీఆర్ రాష్ట్రానికి చేసిన సేవలపై పలువురు వక్తల సందేశాలు, నాటక ప్రదర్శనలకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తమర్భ కొండలరావు, జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్ కృష్ణ వేణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ప్రకటన...!

- పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడిగా వంగల దాలి నాయుడు..
- జెవివి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.వి.ఆర్.కృష్ణాజీ



**కురుపాం / పార్వతీపురం:పెన్ పవర్, మే - 27:**జన విజ్ఞాన వేదిక పార్వతీపురం మన్యం జిల్లా నూతన కమిటీని జన విజ్ఞాన వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.వి.ఆర్ కృష్ణాజీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పాలక రంజిత్ కుమార్ తదితరులు మంగళవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆదివారం విజయనగరంలో జరిగిన ఉమ్మడి జిల్లా మహాసభలో జిల్లా కమిటీని ఎంపిక చేసినట్లు తెలిపారు. జన విజ్ఞాన వేదిక పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులుగా వంగల దాలి నాయుడు, ప్రధాన కార్యదర్శిగా దనాల చంద్ర మౌళి, ఉపాధ్యక్షులుగా కొండగొర్రి చిన్నారావు, సహాయ కార్యదర్శిగా ఊర్లక నాగార్జున, మహిళా కార్యదర్శి ధనలక్ష్మి లను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం సైన్స్, ప్రగతి కోసం సైన్స్, దేశ స్వావలంబన కోసం సైన్స్ అనే నినాదంతో ప్రజల్లో శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించి జన చైతన్యానికి కృషి చేయాలన్నారు. సామాన్య ప్రజానీకంలో శాస్త్ర విజ్ఞాన ప్రచారం శాస్త్రీయ ఆలోచన దృక్పథాన్ని పెంపొందించాలన్నారు. శాస్త్ర విజ్ఞానం ద్వారా మూఢ విశ్వాసాలను, ఛాందస భావాలను అరికట్టేందుకు ప్రయత్నించాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న అనే సమస్యల మౌలిక స్వరూప స్వభావాలను గూర్చి సమగ్రమైన శాస్త్రీయ అవగాహన పెంపొందించుట పరిష్కారాలను అన్వేషించే విధంగా పనిచేయాలన్నారు. ఏ కొద్దిమందికో పరిమితమైన శాస్త్ర విజ్ఞాన ఫలితాలను సామాన్య ప్రజలకు సైతం అందేటట్లు ప్రయత్నించాలన్నారు. సత్యాన్వేషణ దేశ స్వావలంబనకు, సమగ్రతకు, ప్రపంచ శాంతికి, సామాజిక అభివృద్ధికి, సాంస్కృతిక వికాసానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ మన్యం జిల్లాలో శాస్త్రీయ ఆలోచనలు పై విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

సైన్స్ ఫలాలు అందరికి అందాలన్నారు. నూతన కమిటీలో తమకు స్థానం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు జన చైతన్య వేదిక ప్రతినిధులు సభ్యులు పాల్గొన్నారు.

# కడప మహానాడులో రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మెన్, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ తో మీటింగ్ లో పాల్గున్న కార్యకర్తలు




**చోడవరం పెన్ పవర్ మే 27:**చోడవరం నుంచి అధికసంఖ్యలో ఎమ్మెల్యే తో రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్, అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు తాతయ్యబాబు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ చోడవరం మండల టీడీపీ అధ్యక్షులు గంగాధర్ తో అధికసంఖ్యలో కార్యకర్తలు మహానాడులో పాలుగున్నారు ఈ కార్యక్రమం లో ఎక్స్ జడ్పీటీసీ మత్స్యరాజు, రాయపురాజు పేట సర్పంచ్ రామునాయుడు పాల్గున్నారు

## అవినీతికి చెక్.పనితీరు మెరుగుపరిచే దిశగా

# బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ

- మొదటిసారిగా మూడేళ్లు ఒకేచోట పనిచేసిన పాలనా సహాయక సిబ్బంది బదిలీలు
- పనితీరు ఆధారంగా ప్రిన్సిపాళ్లు, సూపరింటెం డెంట్ల స్థానం మార్పిడి
- ఆరోగ్య శాఖకు ప్రత్యేక వెసులుబాటు కల్పించిన ముఖ్యమంత్రి



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం మే 27:**రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిన సాధారణ బదిలీ ప్రక్రియను అవినీతికి అడ్డుకట్ట వేయడం తో పాటు అత్యున్నత వైద్యుల పనితీరు మెరు గుపరిచే దిశగా వినియోగించడానికి వైద్యారోగ్య శాఖ నిర్ణయించింది. ఈ దిశగా బదిలీలకు సం బంధించి కొన్ని ప్రత్యేక సడలింపులకు ముఖ్య మంత్రి ఆమోదాన్ని పొందింది.శాఖ ప్రత్యేక అవసరాలు,వైద్యారోగ్య శాఖలో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు విధులు నిర్వహించడం, ఇందుకు సంబంధించిన కొన్ని క్లిష్టమైన అంశాలు మరియు మంత్రిత్వ శాఖకు సంబంధించిన ప్రత్యేక అవసరాల నేపథ్యంలో ఈనెల 15న బదిలీలపై నిషేధాన్ని ఎత్తివేస్తూ ఆర్థిక శాఖ జారీ చేసిన విధివిధానాల్లో శాఖ అవసరాల మేరకు 10 సడలింపులను మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రతిపాదించగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణ బాబు అన్ని విభాగాధిపతులతో బదిలీలకు సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించిన అనంతరం ఈ సడలింపుల ప్రతి పాదన చేశారు. రెండేళ్ల క్రితం సాధారణ బదిలీ లకు సంబంధించి గత ప్రభుత్వం విడుదల చేసిన విధివిధానాల్ని సమగ్రంగా సమీక్షించి ఆశించిన లక్ష్యాల్ని సాధించే దిశగా ప్రస్తుత బదిలీల విషయంలో వినూత్న చర్యల్ని మంత్రిత్వ శాఖ చేపట్టనుంది.అవినీతికి చెక్

క్షేత్ర స్థాయిలో రీజనల్ డైరెక్టర్లు, డిఎంహెచ్వోలు, డిసిహెచ్ఎస్‌ల కార్యాలయాలతో పాటు ప్రిన్సిపాళ్లు, ఆసుపత్రుల సూపరింటెండెంట్ల కార్యాలయాల్లో పలు సంవత్సరాలుగా పనిచేస్తున్న కింది స్థాయి పాలనా సిబ్బందిపై పలు అవినీతి, అక్రమాల ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో దీన్ని అరికట్టడానికి వైద్యారోగ్య మంత్రిత్వ శాఖ ప్రధానమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం ఒకే చోట ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారిని తప్పనిసరిగా బదిలీ చేయాలన్న నిబంధనను సడలిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసిన పాలనా సిబ్బందిని బదిలీ చేయాలని మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. ఈ రకమైన చర్య చేపట్టడం ఇదే మొదటిసారి అని ఉన్నతాధికారులు తెలిపారు. జూనియర్ మరియు సీనియర్ అసిస్టెంట్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు వంటి పాలనా సహాయక సిబ్బంది స్థాన బలిమితో పలు సంవత్సరాలుగా పలు అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ ఈ నిర్ణయాన్ని తీసుకుంది. నియమాల మేరకు వారు పనిచేయడంలేదని, వారి అలసత్వంతో పలు పాలనాపరమైన సమస్యలెదురవుతున్నా యని, ప్రతి పనికీ ధరను నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారని, ప్రధానమైన కోర్టు వ్యవహారాల్లో కూడ నిర్లక్ష్యంతో వ్యవహరించి ఇబ్బందికర పరిస్థితుల్ని కల్పిస్తున్నారని, సీనియర్ల ఆదేశాల్ని సైతం పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారుల్ని పలు విషయాల్లో తప్పుదోవ పట్టిస్తున్నారని వచ్చిన ఆరోపణల నేపథ్యంలో మూడేళ్లు సర్వీసు పూర్తి చేసిన వారిని బదిలీ చేస్తూ అవినీతి అక్రమాలకు వ్యతిరేకంగా స్పష్టమైన సందేశాన్ని ఇవ్వడానికి మంత్రిత్వ శాఖ ప్రస్తుత బదిలీ ప్రక్రియను వినియోగించనుంది. ఇటువంటి అక్రమాలతో పాలనా సామర్థ్యం కుంటుపడడంతో పాటు మంత్రిత్వ శాఖ ప్రతిష్ట మసకబారే అవకాశము న్నందున ఈ చర్యను చేపట్టారు. వివిధ ఉద్యోగ సంఘాల్లో బాధ్యతలు నిర్వహిస్తూ ఒకే చోట మూడేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న సిబ్బందిని అదే స్టేషన్లోనే వేరొక కార్యాలయానికి బదిలీ చేస్తారు. పనితీరు ఆధారంగా ఉన్నత స్థాయి వైద్యుల బదిలీలు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రిన్సిపాళ్లు, అనుబంధ బోధానాసుపత్రుల సూపరింటెండెంట్లు, ప్రభుత్వ స్పషాలిటీ ఆసుపత్రుల సూపరింటెండెంట్లతో కలిపి 37 మంది సీనియర్ డాక్టర్లు, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్(ఏడిఎంఇ) స్థాయిలో కీలక బాధ్యతల్ని నిర్వహిస్తున్నారు. వీరు సమర్థత, సమన్వయాలతో పనిచేస్తూ మంచి ఫలితాల్ని ఇవ్వాల్సి ఉంటుంది. వీరిలో పలువురి పనితీరు ఆశించిన మేరకు లేదు. ఈ నేపథ్యంలో ఆయా చోట్ల ఐదేళ్ల సర్వీసు పూర్తికానున్నప్పటికీ పనితీరు ఆధారంగా పాలనా అవసరాల మేరకు వారి బదిలీలు జరుగుతాయి.ఇతర సడలింపు లు వైద్యారోగ్య శాఖకు సంబంధించి ముఖ్యమం త్రి ఆమోదించిన ఇతర సడలింపుల ప్రకారం.ఒకే చోట రెండేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారు మాత్ర మే బదిలీలను కోరవచ్చు. ఆర్థిక శాఖ విధానాల ప్రకారం సర్వీసు కాలంతో సంబంధంలేకుండా ఎవరైనా బదిలీ కోరవచ్చు. కానీ, వైద్యారోగ్య శాఖ ప్రత్యేక అవసరాల మేరకు ఈ రెండేళ్ల కనీస సర్వీసు నిబంధనను పొందుపర్చారు. డిఎంఇ అధీనంలో ఉండే ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో జాతీయ వైద్య సంఘం(ఎన్ఎంసి) నిబంధనల మేరకు ఉన్న ఖాళీలనే ప్రకటించి ప్రస్తుత బదిలీల ద్వారా వాటిని భర్తీ చేస్తారు. డెప్యుటేషన్ పై పనిచేస్తున్న వారి సీనియారిటీని వారు ఏ కార్యాలయాల నుంచి జీతభత్యాలు తీసుకుంటున్నారో అక్కడ పనిచేసినప్పట్నించి పరిగణలోకి తీసుకుంటారు. ఎట్టి పరిస్థితుల్లో నూ వైద్యుల్ని మిస్ మ్యాచ్ పోస్టుల్లో పనిచేయ డానికి అనుమతినివ్వరు. రెండేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగీ బదిలీ కోరుతూ మూ డు స్థానాల్ని ప్రాధాన్యతా క్రమంలో సూచించా లి. ఒకే పోస్టును ఒకరి కంటే ఎక్కువ మంది కోరితే సీనియారిటీ ప్రకారం నిర్ణయం తీసుకుం టారు. ఇతర కేటగిరీలకు సంబంధించి ఒకే చోట ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారిని బదిలీ చేయడం జరుగుతుంది.మంగ ళవారం నుంచి 20 రోజుల్లోగా వైద్యారోగ్య శాఖ బదిలీ ప్రక్రియ ను పూర్తి చేయాల్సి ఉంటుంది.

## చోడవరం మండలం లో పలు చోట్ల అక్రమ ఇసుక మరియు గ్రావెల్ తవ్వకాలు...






**"అధికారుల నిర్లక్ష్యం కొనసాగితే, పార్టీ శ్రేణులు రోడ్లపైకి రావాల్సి వస్తుంది"**

**చోడవరం పెన్ పవర్ మే 27:**జనసేన పార్టీ చోడవరం నియోజకవర్గ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు పార్టీ నాయకులతో మంగళవారం నాడు చోడవరం మండల తహసీల్దార్‌ను కలిసి మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా జరుగుతున్న ఇసుక , గ్రావెల్ మట్టి అక్రమ తవ్వకాలు పై తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ, గతంలోనూ ఈ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటికీ ఎలాంటి ప్రభావవంతమైన చర్యలు తీసుకోలేదని, అక్రమ తవ్వకాలు నిరాఘాటంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ముఖ్యంగా శారద నది పరివాహక ప్రాంతాల్లో పెద్ద ఎత్తున అక్రమ మైనింగ్ జరుగుతున్నదని ఆయన వివరించారు.

శేమునాపల్లి, గవరవరం, లక్కవరం, వెంకన్నపాలెం, నరసాపురం, రాయపురాజుపేట, గజపతినగరం,జుత్తాడ,భోగాపురం, అంభేరుపురం తదితర గ్రామాల్లో అక్రమ మైనింగ్ జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యకలాపాలు రైతుల సాగునీటి వనరులను దెబ్బతీస్తుండటంతో, వ్యవసాయ కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

లక్ష్మీపురం, వెంకన్నపాలెం, అడ్డూరు ప్రాంతాల్లో చెరువుల నుంచి అక్రమంగా మట్టి తవ్వి అమ్మకాలు జరుపుతున్న దృక్కోణాన్ని ఆయన ప్రస్తావించారు. ఇది తీవ్ర అభ్యంతరకరమైనదిగా పేర్కొన్నారు.

ఈ ఆరోపణలకు మద్దతుగా ఫోటోలు, వీడియోలు, మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టులు తహసీల్దార్‌కు ఇచ్చారు.

శారద నది ఒడ్డున బహిరంగంగా తవ్వకాలు కళ్లెదురుగా జరుగుతుండగా, అధికారులు ఎట్లా చూస్తూ ఉండగలుగుతున్నారని రాజు ప్రశ్నించారు. "భూమి యజమానులకు సైతం నదీ పరివాహక ప్రాంతాల్లో తవ్వకాలు చేయడానికి అనుమతి లేదు, ఆ భూములు కేవలం సాగు కోసం మాత్రమే వాడాలి" అని స్పష్టం చేశారు.

గ్రామ స్థాయి మరియు మండల స్థాయి అధికారులు తమ కర్తవ్యాలను నిర్వర్తించడంలో విఫలమవుతున్నారన్న ఆరోపణలపై తహసీల్దార్‌ను నిలదీశారు. ఇటువంటి నిర్వీర్యత వల్ల ప్రభుత్వం పట్ల ప్రజల్లో అభద్రతా భావం నెలకొంటుందనీ, ఈ విషయంలో కొందరు అధికారుల భాగస్వామ్యం ఉందన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయని ఆయన అన్నారు.

రాజు తక్షణమే రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, పోలీస్ తదితర శాఖల అధికారులతో గ్రామ మరియు మండల స్థాయి టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే, అక్రమ మైనింగ్ మూలంగా జరిగిన ఆర్థిక, పర్యావరణ నష్టాన్ని అంచనా వేయడానికి నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని, ఈ అక్రమాల్లో భాగమై ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇప్పటివరకు అధికారులపై నమ్మకంతో ఉన్న జనసేన పార్టీ, ప్రభుత్వ భాగస్వామిగా సంయమనం పాటిస్తున్నామని , కానీ ఇకపై ప్రజల ఒత్తిడి మరియు అధికారుల నిర్లక్ష్యం దృష్ట్యా కఠినంగా వ్యవహరించక తప్పదని హెచ్చరించారు.

తహసీల్దార్ రామారావు స్పందన:

రాజు విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న తహసీల్దార్ తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నదీ తీరాల్లోని అక్రమ తవ్వక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, గ్రామ సచివాలయాల్లో హెచ్చరిక బోర్డులు పెట్టడం మొదలైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

రెండు రోజుల్లోగా అక్రమ మైనింగ్ పూర్తిగా నిలిపివేయడమే లక్ష్యంగా, సంబంధిత శాఖల అధికారులతో కూడిన గ్రామ మరియు మండల స్థాయి టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

మీడియా సమావేశంలో మాట్లాడిన రాజు:

తహసీల్దార్‌తో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన రాజు , ముఖ్యమంత్రి మరియు ఉపముఖ్యమంత్రి రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ లక్ష్యాల నెరవేరే క్రమంలో, జనసేన పార్టీ ప్రజలతో పాటుగా నిలబడి, ప్రత్యేకంగా రైతాంగ హితాన్ని పరిరక్షించేందుకు కట్టుబడి ఉందన్నారు.

ఏ అధికారులైనా అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటే, ఆ వివరాలను ప్రభుత్వానికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. అధికారులు చట్టాలను పాటించి ప్రజల హితాన్ని కాపాడాలని కోరారు.

ఈ సమావేశంలో జనసేన నాయకులు, మరియు బాధిత గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# గురుకుల జూనియర్ కాలేజీల్లో 510 సీట్లు భర్తీ

- బుధవారానికి బాలికల కళాశాలల కౌన్సిలింగ్





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,మే 27:**ఐటిడిఎ పాడేరు పరిధిలో గల చింతపల్లి, కొయ్యూరు, పెదబయలు, అరకు, జి. మాడుగుల మండలాలలో ఉన్న ఎపి రెసిడెన్షియల్ బాలుర జూనియర్ కాలేజీలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెచ్ఈసీతో పాటు అకౌంట్స్ అండ్ టాక్సేషన్, కంప్యూటర్ గ్రాఫిక్స్ అండ్ యానిమేషన్ వంటి వొకేషనల్ కోర్సులకు సంబంధించి మొత్తం 800 సీట్లకు గాను 828 ఆన్‌లైన్ దరఖాస్తులు వచ్చాయని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎల్. రజని తెలిపారు.మంగళవారం తలారిసింగిలోని ఎపిఆర్ జేసీ ప్రాంగణంలో నిర్వహించిన కౌన్సిలింగ్‌లో 510 సీట్లు భర్తీ అయ్యాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.మిగిలిన సీట్ల భర్తీకి తదుపరి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అలాగే పాడేరు, అరకు, జి. మాడుగుల మండలాలలోని బాలికల గురుకుల జూనియర్ కళాశాలలలో గల 500 సీట్ల భర్తీ కోసం బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో గురుకుల కళాశాలల ఓఎస్‌డి పిఎస్ఎన్ మూర్తి, కన్వీనర్ వై. పారయ్య, ఆయా కాలేజీల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# దుర్గాలమ్మ పండుగకు రెండు రోజులు మద్య నిషేధం చేసి ఆదర్శ గ్రామంగా నిలిచిన అన్నవరం

**చోడవరం పెన్ పవర్ మే 27:** చోడవరం శివారు స్థానిక అన్నవరం గ్రామంలో మే 28,29 జరుగు పండగ కార్యక్రమంలో ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమాలు గొడవలు జరగకుండా ఉండడానికి ఆ ఊరికి సంబంధించిన పెద్దలు పండగ రెండు రోజులు ఎటువంటి మద్యం తాగకుండా ఉండే విధంగా ఊరు పెద్దలు నిర్ణయం తీసుకోని అందరికీ ఆదర్శంగా నిలబడ్డారు. ఈ కట్టుబాటును అతిక్రమించి మద్యం సేవిస్తే లక్ష రూపాయల జరిమానా తో పాటు పోలీసులకు అప్పగిస్తామని తెలియజేశారు. పండగ అంటే కేవలం మద్యం తాగి విశ్రంకులంగా విచ్చలవిడిగా గొడవలు పడటం కాదని మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తూ మన బంధుమిత్రులతో సంతోషంగా గడపడమే నిజమైన పండుగని అటువంటి పండుగని మద్యం మత్తులో నాశనం చేసుకొని చేదు జ్ఞాపకంగా ఉండకుండా మధుర జ్ఞాపకంగా చేసుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామ పెద్దలు తెలియజేశారు . అన్నవరం గ్రామ పెద్దలు తీసుకున్న ఈ నిర్ణయం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు..

# తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్, తెలుగు మా ఆధ్వర్యంలో రాష్ట్ర నూతన కార్యవర్గం ఏర్పాటు

- సినిమా పరిశ్రమ క్రూవ్ ప్రభుత్వం త్వరగా ఏర్పాటు చేయాలి
- ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సినిమా కళాకారులను ఆదుకోవాలి
- ప్రతీ ప్రభుత్వానికి కళాకారులు ఎప్పుడు అండగా ఉంటారు
- రాజకీయలకు అతీతంగా కళాకారులను ప్రోత్సహించాలి



**గాజువాక పెన్ పవర్,మే27:**కళాకారులకు సినిమా ఉపాధి ప్రభుత్వమే కల్పించాలని వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏపీ ఫిల్మ్ ఛాంబర్, విశాఖ కో–ఆర్డినేటర్, డా.పూతి వెంకట రెడ్డి డిమాండ్ చేశారు .

విశాఖపట్నం: నగరం లో ఇటీవల పబ్లిక్ లైబ్రరీ, హాల్ జరిగిన కార్యక్రమం లో హంగు, అర్భటం లేకుండా, సర్వ,సాధారణంగా గణపతి శ్లోకం, జ్యోతిప్రాజ్వలన తో సంగీత విభవరి, అట,పాట సాంస్కృతిక కార్యక్రమం తో ప్రారంభం జరిగింది! ఈ కార్యక్రమం కేవలం సభ్యులకు అసోసియేషన్ విధి,విధానాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రణాళిక వివరించి, సభ్యులకు చిరు సన్మానం, సత్కారం చేసి నియామక పత్రాలు అందజేశారు .ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం, తెలుగు సినిమా పరిశ్రమ తెలంగాణ, హైదరాబాద్ లో ఉండిపోగా సినిమాలానే ఉపాధి, జీవితం గా నమ్ముకున్న కళాకారులూ ఆంధ్రప్రదేశ్ లో షూటింగ్ లు లేకపోతే అర్ధ ఆకలి తో గడిపే నటి నటులు, సినిమా నైపుణ్యం ఉన్న కళాకారుల పరిస్థితి దిక్కు తోచ్చని స్థితి లో ఉన్న సమయాన్ని అవకాశం గా కొంతమంది పెద్దలు, సినిమా కి సంబంధం లేని నేరస్థులు, ధనవంతులు, క్రిమినల్, రాజకీయ నాయకులు, సినిమా అంటే మేమే,అవగాహన లేని వారు, సినిమా పరిశ్రమ మా చేతులల్లో ఉంది అని మసీ పూసి మారేడు కాయ చేస్తున్న వారి కబంధ హస్తల్లోనుంచి విముక్తి కోసం ఒక్క ప్రత్యేక పరిస్థితుల నుంచి సినిమా కళాకారులకు ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయండి మహాప్రభో అని అనేక మంది పెద్దలను, రాజకీయ,పార్టీ నాయకులు అధినేత లను అనేకమార్లు వినతి పత్రాలతో, అర్జీలతో వేడుకున్న ఇప్పటికి ప్రయోజనం లేదు, చిన్న సినిమా నిర్మాతలను సహకారం, ప్రభుత్వం రాయితీ వారి ప్రోత్సాహం అందించే దిశగా,స్థానిక కళాకారులకు ఉపాధి పరిష్కారం కోసం, ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రముఖ, సీనియర్ నటి,నటులతో కొంతమంది కళాకారులూ కలిసి 2023 సంవత్సరం విజయవాడ కేంద్రం గా ఏర్పాటు చేసిన సినిమా,కల్చరల్ సంస్థ తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ తెలుగు మా ఆంధ్రప్రదేశ్అని తెలియజేస్తూ

అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు సినిమా ఉపాధి అవకాశాలు, సంక్షేమ, అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళిక,లక్ష్యం కలిసి కట్టుగా చేరుటకు, సంకల్పంగా సంస్థ లో ఉన్న కళాకారులూ అందరు ఒక్కరి కొక్కరు సహకారం చేసుకొని, ఐక్యత తో అసోసియేషన్ కార్యక్రమం లు ముందుకు నడిపించే విధంగా, అసోసియేషన్ సంస్థ అడ్మిన్ కి చేరిన సభ్యత్వం వరకు సభ్యులకు త్వరలో ఆంధ్రప్రదేశ్, విశాఖపట్నం వేదిక గా జరిగే గొప్ప కార్యక్రమం తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ 2 వ వార్షికోత్సవ" రోజున రాజకీయ,సినిమా ప్రముఖులు, పెద్దలు చేతుల మీద, సభ్యత్వం ఉన్న కళాకారులకు ,నటి, నటులకు ఐ.డీ కార్డులు మరియు ఇన్సూరెన్స్ చేయించడం జరుగుతుంది, అని ఈ కార్యక్రమం లో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు,డా.పూతి వెంకట రెడ్డి, ఉపాధ్యక్షుడు జూనియర్ పవన్ కళ్యాణ్ కళ్యాణ్ రాజా, సంయుక్త కార్యదర్శి జూనియర్ చంద్రబాబు నాయుడు ధనుంజయ్ ప్రభునే రమాకాంత్, ప్రధాన కార్యదర్శి, డా. బెల్లం జయకుమార్, ఉపాధ్యక్షుడు కార్యనిర్వాహక కార్యదర్శి, పులుకూరి సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడు పాండురంగ విట్టల్, రమేష్ యాదవ్, యమ్.కృష్ణ కిషోర్, వెంకట రమణ, లోకేష్, రమణ, పాస్టర్ జోషఫ్, రోణా, మణికంఠ, లలిత రాణి, విజయలక్ష్మి గుండాల, సౌమ్య, కుసుమ ప్రియా, సాయి గాయత్రీ, లక్ష్మి ప్రియా, సలహాదారులు, గుండుబిల్లి శ్రీనివాస్,గరగా విజయ శ్రీ భాస్కర్ పెద్ద బాబ న్యాయ సలహాదారులు దామోదర్ రావు, ఈశ్వర్ చంద్ర శేఖర్ క్రిమినల్ లాయర్ సంస్థ పీ ఆర్.ఓ లు ప్రముఖ సినిమా కళాకారులూ కార్యక్రమానికి విచ్చేసి సినిమా నటి,నటులు, కళాకారులూ అందరు కార్యక్రమం లో ఆలోచన,ఆవేదన, భవిష్యత్ కార్యాచరణ అసోసియేషన్ సభ, సమావేశం ద్వారా సభ్యులు తెలియచేశారు! ఈ కార్యక్రమం రాష్ట్ర ఆహ్వాన కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది!

తెలుగు మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గ విస్తరణ కార్యక్రమం లో 2025–26సంలకు ఎంపికైన నూతన పాలకవర్గ సభ్యులు:

సంస్థ వ్యవస్థాపక,అధ్యక్షుడు, డా.పూతి వెంకటరెడ్డి ఆంధ్రప్రదేశ్, ఉపాధ్యక్షుడు, కారుటూరి కళ్యాణ్ రాజా (జూనియర్ పవన్ కళ్యాణ్) ,హైదరాబాద్/ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యక్షుడుఎం.కృష్ణ కిషోర్ విశాఖపట్నం,ప్రధాన కార్యదర్శి డా.బెల్లం జై కుమార్ గుప్తా విజయవాడ సంయుక్త కార్యదర్శి, రుకమాకాంత్ ధనుంజయ్ ప్రభునే మహారాష్ట్ర అధ్యక్షుడు, తెలుగు మా),సంయుక్త కార్యదర్శి, ఆర్.ఎం.కే.శర్మ, రవి బోనెల పెప్సీ మెంబెర్,విశాఖపట్నం రాయుడు చంద్రకుమార్ తూర్పుగోదావరి జిల్లా కోశాధికారి, డి.జగ్గారావు విశాఖ ఉపాధ్యక్షుడు,పాండురంగ విఠల్ ఎన్టీఆర్ జిల్లారాంబాబు వనిగల పశ్చిమగోదావరి గద్దె వరప్రసాద్ విజయనగరంవగ్రే రమేష్ రాజమండ్రి ఉపాధ్యక్షుడు,కార్యనిర్వాహక కార్యదర్శి, సతీష్ కుమార్ ప్రకాశం జిల్లా గంగాధర్, కృష్ణ చిత్తూరు జిల్లా రమేష్ యాదవ్ సిహెచ్ విశాఖ, డీ.కోటేశ్వరరావు మద్రాస్, యమ్.యస్.రాజు కథ రచయిత వై.రాజశేఖర్ ( వైజాగ్ సదానంద్ వైజాగ్,డీ.రామరాజు (కాకినాడ) సాయి చైతన్య మోడీ (ఒంగోలు), ఉమా శంకర్ (చిత్తూరు జిల్లా) రోనా(యన్.టీ.ఆర్ జిల్లా) ప్రశాంత్ (యన్.టీ.ఆర్ జిల్లా) విక్రాంత్ (యన్.టీ.ఆర్ జిల్లా), వీరాంజనేయులు(ప్రకాశం జిల్లా), వీర మణికంఠ (కృష్ణ జిల్లా) కూడ బాలరాజు (అల్లూరి సీతారామరాజు జిల్లా), శాంతారావు,(శ్రీకాకుళం) సంతోష్ కుమార్( విజయనగరం) జానీ (ఫైట్ మాస్టర్) (శ్రీకాకుళం), న్యాయ సలహాదారులు: దామోదర్ రావు (విజయనగరం), ఈశ్వర్ చంద్ర శేఖర్, క్రిమినల్ న్యాయ వాది (విజయనగరం) ధర్మారావు(శ్రీకాకుళం జిల్లా కోర్టు) గడ వెంకటేశ్వర్లు(హై కోర్టు న్యాయవాది, గుంటూరు/కృష్ణ), దువ్వూరి నాగేశ్వరావు ప్రకాశం / నెల్లూరు) జేష్టదీ సునీల్ కుమార్ (హై కోర్టు న్యాయవాది, కడప/చిత్తూరు) ఈసీ మెంబర్లు: అల్లురయ్య (ప్రకాశం జిల్లా) ఎం.టి.రాజు, రమణ, సత్తిబాబు, లోకేష్,(వైజాగ్) గంగాధర్, కృష్ణ (చిత్తూరు జిల్లా),పాస్టర్ జోసెఫ్ (విశాఖపట్నం), యమ్.శ్రీనివాస్ శర్మ,అడపాక దాలి రాజు, నరసింగ్, గౌరవ సలహాదారులు: ప్రధాన సలహా దారులు, గంట్ల శ్రీను బాబు (జాతీయ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు), గుండుబిల్లి శ్రీనివాస్ (ఏపీ.డబుల్యూ. జే.ఫెడరేషన్) గరగా విజయ శ్రీ భాష్కర్(పెద్దబాబు)ధవళ్లేశ్వర రవికుమార్ (ఏపీ.డబుల్యూ.జే. ఫెడరేషన్ నాయకులు), కాకుమాను వెంకట వేణు (ఏ.పీ.జే. యు.జర్నలిస్ట్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్), నేమాల హేమసుందర్ (ఏ.పీ.జే. యు.జర్నలిస్ట్ యూనియన్ నాయకులు) కిరణ్ కుమార్ (పద్మవతి స్టూడియో అధినేత%ం% దర్శకుడు) వెంకటరమణ (దర్శకుడు) పి.ఆర్.ఓ.లు వీరబాబు(హైదరాబాద్), సంతోష్ పట్నాయక్, వరప్రసాద్ (ఆంధ్ర ప్రదేశ్) "మహిళా విభాగం కార్యవర్గం": మహిళ అధ్యక్షురాలు, కీర్తన, కార్యదర్శి, కుసుమ ప్రియా, లలితా రాణి, విజయలక్ష్మి గుండాల సౌమ్య, సాయి గాయత్రి శర్మ లక్ష్మీ ప్రియ, శాంతారావు, శ్రీకాకుళంసంతోష్ కుమార్ విజయనగరం జానీ ఫైట్ మాస్టర్ శ్రీకాకుళంఅన్ని జిల్లాలకు కళాకారులకు ప్రాతినిధ్యమిస్తూ రాష్ట్ర కార్యవర్గాన్ని ఎంపిక చేశారు .విచ్చేసిన కళాకారులకు, సభ్యులకు, సలహాదారులకు, న్యాయ సలహాదారులకు వ్యవస్థాపక అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, వైజాగ్ కో–ఆర్డినేటర్, డా.పూతి వెంకట రెడ్డి మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరి తరపున కృతజ్ఞతలు, కళాభివందనాలు, శుభాకాంక్షలు తెలియజేశారు.

# డిఏ జుగా అవగాహన కార్యక్రమాలు విజయవంతం చేయాలి..







మన్యం జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్...

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, మే 27 :** ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ (డిఏ జెజియుఏ) అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. జూన్ 15 నుండి 30 వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని ఆయన చెప్పారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులతో

మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ , ధర్తీ ఆబా జన్

జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్, కార్యక్రమాలను త్రికరణ శు ద్ధితో అమలు చేయుటకు కృషి చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా గిరిజన ప్రాంతాలలో సేవలు, మౌలిక సదుపాయాలను కల్పించుట

లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందని ఆయన చెప్పారు. గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాల ద్వారా వివిధ సౌకర్యాలను క్షేత్ర స్థాయిలో అందించుటకు ఉద్దేశించడం జరిగిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆయుష్మాన్ భారత్ కార్డ్ , కుల ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, కిసాన్ క్రెడిట్ కార్డ్ , పియం కిసాన్ కార్డులు, జన్ ధన్ ఖాతా, పిఎం జెజెబివై, పిఎం ఎస్ బివై బీమా కవరేజ్, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ సామాజిక భద్రత పింఛన్లు, ఉపాధి హామీ, పియం విశ్వకర్మ, ముద్ర తదితర జీవనోపాధి పథకాలు, పియం యంవివై, ఇమ్యునైజేషన్ తదితర స్త్రీ శిశు సంక్షేమ ప్రయోజనాలు, మొదలైనవి అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. పివిటిజి గృహాలు, గిరిజన గ్రామాలను గుర్తించడం, గ్రామ స్థాయి / క్లస్టర్ స్థాయి శిబిరాలను నిర్వహించడం, ఆరోగ్యం, ఆహారం, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, సామాజిక న్యాయం, వ్యవసాయం, రెవెన్యూ ఇతర విభాగాల సమన్వయంతో ప్రచార కాలంలో తదితర కార్యకలాపాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఆధార్, ఇ – కె వై సి డాక్యుమెంటేషన్ సంబంధిత సేవల కోసం సంబంధిత విభాగాలు పనిచేస్తాయన్నారు. గ్రామ స్థాయిలో విజయవంతం కావాలని, ఆధార్ లో నమోదు కానివారిని అంగన్వాడీ సిబ్బంది నమోదు చేయించాలని ఆయన ఆదేశించారు. చిరు ధాన్యాలతో తయారు చేసిన ఆహార పదార్థాల పోషక విలువలు తెలియజేయుటకు ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. పాడైన గుడ్లను ఎట్టి పరిస్థితుల్లోను అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయరాదని ఆయన ఆదేశించారు. రక్త హీనత లేకుండా దృష్టి సారించాలని, ప్రసవ తేదీలను ముందుగానే గుర్తించి ఆసుపత్రిలో చేర్పించాలని ఆయన చెప్పారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగరాదని ఆయన స్పష్టం చేశారు. పుట్టిన బిడ్డకు పాలు పట్టే విధానం తెలియక పోవడం వలన కూడా కొన్ని శిశు మరణాలు జరుగుతున్నాయని, పాలు పట్టే విధానం పట్ల అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. గిరి చైతన్యం డిజిటల్ మీడియా వాహనం ద్వారా కూడా పలు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన చెప్పారు.

ఎన్ ఆర్ సి కేంద్రాలకు ప్రతిపాదనలు సమర్పించాలి

పౌష్టిక ఆహారం అందించే పునరావాస కేంద్రాలకు ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కేంద్రం అవసరాలను గుర్తించి పక్కాగా ప్రతిపాదనలు సమర్పించాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేయనున్న పాల పిండి ప్యాకెట్ లు విడుదల చేశారు. బాల్య వివాహాలు నివారణ, తదితర అంశాలపై తయారు చేసిన పోస్టర్ లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అది మహానాడు కాదు.. 'దగా నాడు'

**తాడేపల్లి:** పెన్ పవర్,మే27 రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందక ఏ ఒక్క పేద కుటుంబం కూడా కనీసం పండుగ కూడా జరుపులోని స్థితిలో ఉంటే, అవినీతి సొమ్ముతో చంద్రబాబు మాత్రం మహానాడు పేరుతో సంబరాలు జరుపుకుంటున్నారని వైయస్ఆర్సీపీ నేత పోతిన మహేష్ మండిపడ్డారు. వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ. ఏడాది పాలనలో ప్రజలకు కూటమి ప్రభుత్వం చేసిన ఒక్క మంచి పనిని అయినా ధైర్యంగా చెప్పగలరా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన హామీలను ఎగ్గొడుతూ, నేడు ఆరు సూత్రాలు అంటూ కొత్త పాట ప్రారంభించారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ప్రెస్‌మీట్‌లో పోతిన మహేష్ ఇంకా ఏమన్నారంటే..:**

మహానాడు కాదు. దగానాడు:

కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది అయిన సందర్భంగా తమ ఘనతగా చెప్పుకునేందుకు చంద్రబాబుకు ఒక్క కార్యక్రమం కూడా లేకపోవడం సిగ్గుచేటు. ప్రజలను తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు కడపలో నిర్వహిస్తున్నది మహానాడు కాదు దగానాడు. ప్రజలను అనేక హామీలతో నమ్మించి, మోసం చేశారు. తమను తాము పొగుడుకోవడం, గత వైయస్సార్సీపీ ప్రభుత్వంపై బురద చల్లడమే లక్ష్యంగా మహానాడు అనే దగానాడును జరుపుకుంటున్నారు.

గత ప్రభుత్వం చేసిన మంచిని నాశనం చేస్తున్నారు:

ఈ ఏడాది పాలనలో చంద్రబాబు తన గుండెపై చేయి వేసుకుని ఇదీ మా ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు అని ఒక్కటైనా చెప్పుకోగలరా? గత ప్రభుత్వం చేసిన మంచిని కూడా కనుమరుగు చేస్తున్నారు. విద్య, వైద్యంతో పాటు, అన్ని రంగాలను, సంక్షేమాలను నిర్వీర్యం చేస్తున్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా అవినీతి తాండవిస్తోంది. మట్టి, ఇసుక, మద్యం మాఫియా చెలరేగిపోతోంది. రూపాయికే వేల కోట్ల విలువైన భూములను తమ బినామీలకు కట్టబెడుతున్నారు. అందుకోసమేనా మహానాడులో తెలుగుదేశం వారు సంబరాలు చేసుకుంటున్నది?.

అందుకేనా ఈ సంబరాలు?:

ఈ రాష్ట్రానికి మంచి చేస్తే, ప్రజలకు గొప్ప పాలనను అందిస్తే దానికి సంబరాలు చేసుకుంటే ఒక అర్థం ఉంటుంది. కానీ గత వైయస్ఆర్సీపీలో వైయస్ జగన్ అనేక సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు చేరువ చేస్తే, వాటిని అర్థాంతరంగా రద్దు చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా? విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతిదీవెన ఇవ్వడం లేదు. డిగ్రీలు పూర్తి చేసుకున్న వారు ఉపాధి లభించక, ఇటు నిరుద్యోగ భృతి కూడా రాక, నిరాశ నిస్పృహతో ఉన్నారు. నాడు%–%నేడు కార్యక్రమం ద్వారా గవర్నమెంట్ స్కూళ్లు, ఆస్పత్రులను అత్యంత అద్భుతంగా తీర్చిదిద్దితే, వాటిని మళ్ళీ తిరోగమనంలోకి నడిపిస్తున్నందుకు, ప్రభుత్వ విద్యా వ్యవస్థను, ఇంగ్లీష్ మీడియంను రద్దు చేసినందుకు సంబరాలు చేసుకుంటున్నారా?.

తాత ఖర్జూరనాయుడి పేరెందుకు చెప్పరు?:

మహానాడులో మంత్రి నారా లోకేష్ జగన్‌గారిపై వ్యక్తిగత విమర్శలు చేశారు. తల్లి, చెల్లిని గెంటేశారంటూ, పిచ్చి మాటలు మాట్లాడారు. మరి ఇదే నారా లోకేష్ తన తల్లి తరుపు తాత ఎన్టీఆర్ గురించి పదేపదే చెప్పుకుంటున్నారు కానీ, తన నాన్న చంద్రబాబు తండ్రి ఖర్జూరనాయుడి పేరు ఎందుకు చెప్పుకోవడం లేదు?. సంప్రదాయం ప్రకారం తండ్రి తరుపు తాతగారి పేరు చెప్పాలి కదా? మరి ఆ పని ఎందుకు చేయడం లేదు? కేవలం రెండు ఎకరాలు మాత్రమే తన తండ్రి చంద్రబాబుకు ఇచ్చారని తాత ఖర్జూరనాయుడిని లోకేష్ చిన్నచూపు చూస్తున్నారా?.

అంతే కాదు, చంద్రబాబు కుటుంబసభ్యులు ఎవరు? ఆయన సోదరీమణులు ఎవరూ అంటే దానికి సమాధానం చెప్పరు. అమరావతిలో నిర్మిస్తున్న రాజభవనం భూమిపూజకు, కుప్పంలో భారీగా కట్టిన నారామహల్ గృహ ప్రవేశానికి లోకేష్ తన మేనత్తలను ఎందుకు ఆహ్వానించలేదు? వీటికి సమాధానం చెప్పాలి. మదీనాగూడాలో తన నాయినమ్మ ఆస్తిని లోకేష్ తన పేరుమీద రాయించుకున్నారు. కానీ తన తండ్రి తరుపు బంధువులను ఎందుకు గౌరవించరో చెప్పాలి.

ఆరు శాసననాలంటూ లోకేష్ అర్థం లేని మాటలు:

ఇప్పటికే సూపర్ సిక్స్ అంటూ ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు. ఇప్పుడు తాజాగా ఆరుసూత్రాలు అంటూ మహానాడులో గొప్పగా చెప్పుకుంటున్నారు. రైతు భరోసా, ఆడబిడ్డ నిధి, ఉచిత గ్యాస్ సిలెండర్, ఉచిత బస్సు, యాభై ఏళ్ళకే బీసీ మహిళలకు పెన్షన్ ఏమయ్యాయయని ప్రశ్నిస్తున్నాం? చంద్రబాబు పాలనలో ఒక్క పథకం పేరు అయినా ప్రజలకు గుర్తుందా? ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమం అయినా చేశారా? మంత్రి నారా లోకేష్ ఆరు సూత్రాలు కాదు ఆరు శాసనాలు అంటూ అర్థం లేకుండా మాట్లాడుతున్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉన్నామని మరిచి నారా లోకేష్ తనకు తానే ఒక యువరాజులా వ్యవహరిస్తున్నాడు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఆటవిక పాలన సాగిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ అరాచకం, విధ్వంసం, దాడలకు తెగబడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారు. అందుకోసమేనా మహానాడు పేరుతో సంబరాలు చేసుకుంటున్నారు?.

ఒంటరిగా ఎన్నికలకు వెళ్తామని చెప్పగలరా?:

తెలంగాణ, అండమాన్ నికోబార్‌లో తెలుగుదేశం పార్టీని విస్తరిస్తామని లోకేష్ చెబుతున్నారు. రాబోయే రోజుల్లో అంతరిక్షంలో కూడా పార్టీని విస్తరిస్తారేమో!. అసలు తెలుగుదేశం పార్టీ ఒంటరిగా ఎన్నికలకు ఎప్పుడు వెళ్తుంది?. లేదా ఎప్పుడూ పొత్తులతోనే ఎన్నికలకు వెళ్తామని చెబుతారా? వైయస్ జగన్‌ను స్పూర్తిగా తీసుకుని ఒంటరిగానే ఎన్నికలకు వెళ్తామని మహానాడులో ధైర్యంగా ప్రకటించగలరా? ఇలా చేయడం ద్వారా తెలుగుదేశం పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్న అనుమానాలను నివృతి చేస్తారా? మహానాడులో ఎన్టీఆర్ చివరిదశలో ఉన్న వీడియోలు, ఆయన మాట్లాడిన మాటలను కూడా కార్యకర్తలు చూసేందుకు ప్రదర్శించాలి.

మహానాడు ఎజెండాలోనూ పచ్చి అబద్దాలు:

మహానాడలో పెట్టిన ఎజెండాల్లో పెట్టుబడులు%–%ఉపాధి అనే అంశంపై చర్చ పెట్టారు. ఈ రాష్ట్రంలో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. ఒక్క ఉద్యోగం అయినా ఇచ్చారా? ఉన్న ఉద్యోగాలను ఎలా తీసేస్తున్నారో సమాధానం చెప్పాలి. ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్, ఫైబర్ నెట్, ఏపీఎండీసీ, వైద్య విభాగాల్లో వేలాది ఉద్యోగాలు తీసేశారు. ఇక కొత్తగా ఉపాధి ఎలా కల్పిస్తారు? నిరుద్యోగ భృతి ఎప్పటి నుంచి అమలు చేస్తారు? జాబ్ క్యాలెండర్ ఎప్పుడు విడుదల చేస్తారు? ఎప్పటి లోగా డీఎస్సీని పూర్తి చేసి, ఉద్యోగాలు ఇస్తారు? వీటన్నింటిపైనా లోకేష్ సమాధానం చెప్పాలి.

సాంకేతిక పరిజ్ఞానం అనే ఎజెండాను కూడా పెట్టారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను నిర్వీర్యం చేశారు. జగన్ గారు పాలనలో తీసుకువచ్చిన ఒక విప్లవం ఇది. దానిని నాశనం చేశారు. వాలంటీర్ వ్యవస్థను రద్దు చేశారు. మాదకద్రవ్యాల మీద ఉక్కుపాదం అన్నారు. కానీ రాష్ట్రంలో కొకైన్ కేసులు నమోదవుతున్నాయి. మహానాడు వేదికపైన వీటిపై మాట్లాడాలి కదా? పీ–4 అంటూ పేదరికం లేని సమాజం పేరుతో పెద్ద ఎత్తున ప్రచారార్భాటం చేస్తున్నారు. పేదరికం లేని సమాజం కోసమే ఆనాడు వైయస్ జగన్ గారు స్పష్టమైన తేదీతో సంక్షేమ క్యాలెండర్‌ను అమలు చేశారు. పేదరికం నిర్మూలన కోసం నాణ్యమైన విద్య, పోర్ట్‌లు, హార్బర్ల నిర్మాణం, అర్హులైన వారికి ఉచిత నివాస స్థలాలను కల్పించారు.

మహిళా శిక్ష సంక్షేమం గురించి మహానాడు ఎజెండాలో పెట్టారు. కానీ కూటమి పాలనలో మహిళలను మోసం చేశారు. ఆడబిడ్డ నిధి, ఉచిత గ్యాస్ సిలెండర్, ఉచిత బస్సు, ఆసరా, చేయూత పథకాలు ఎందుకు అమలు చేయడం లేదు? మహిళలను మోసం చేసి, దగా చేసి ఓట్లు వేయించుకున్నారు. వీటిపై మహానాడు వేదికపై చర్చ చేయాలి. రాష్ట్రంలో మహిళలపై ఇష్టారాజ్యంగా దాడులు జరుగుతున్నాయి. కడపలో నాలుగేళ్ళ పాపపై లైంగికదాడి, హత్య జరిగింది. కూటమి పాలనలో మహిళలకు భద్రత లేకుండా పోయింది. వాటిపై మహానాడులో మాట్లాడాలి.

రైతులకు చేసిన మోసాన్ని మహానాడులో మాట్లాడాలి:

రైతుల గురించి మహానాడులో మాట్లాడుతున్నారు. గత ఏడాది రైతుభరోసాను కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది. రెండో ఏడాది కూడా ఇస్తారో, ఇవ్వరో తెలియదు. ధరల స్థిరీకరణ నిధి ఏమయ్యింది? పంటల బీమా, సున్నావడ్డీ రుణాలు ఏమయ్యాయి? రైతులను మాయ చేసి నట్టేట ముంచారు. రైతులు పండించిన పంటలకు మద్దతుధరలు లభించడం లేదు. మిర్చి, ధాన్యం, పొగాకు ఇలా ఏ పంట చూసినా ధరలు లేక రైతులు కన్నీరుకారుస్తున్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థ పెరిగిపోయింది. రాష్ట్రంలో ప్రజలు దగ్గర డబ్బులు లేవు. శుభకార్యాలు చేసుకునేందుకు చేతిలో డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారు. కానీ రాష్ట్రంలో మాత్రం అవినీతి సొమ్ముతో మహానాడు పేరుతో సంబరాలు చేసుకుంటోంది. ఇసుక, మద్యం, భూముల అమ్మకం ద్వారా వచ్చిన డబ్బుతో పండుగ చేసుకుంటున్నారు.

# రెండు ముక్కలుగా గ్రేటర్ హైదరాబాద్



**హైదరాబాద్ పెన్ పవర్:**
గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)ను రెండు ముక్కలు చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీనివల్ల అభివృద్ధి ఈజీ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం ప్రయత్నాలు మొదలు పెట్టింది. అందులో భాగంగా హైదరాబాద్ మహానగరాన్ని ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వరకు విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది.అందులో భాగంగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ)లో విలీనం చేసేందుకు కసరత్తు మొదలు పెట్టింది. ప్రస్తుతం జీహెచ్ఎంసీ పరిధి దాదాపు 625 చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉన్నది. ఇక మిగిలిన మున్సిపాలిటీలను వీలినం చేస్తే జీహెచ్ఎంసీ పరిధి 2వేల చదరపు కిలోమీటర్లకు పెరుగుతుంది. అప్పుడు దేశంలోనే అతిపెద్ద నగరంగా హైదరాబాద్ నిలుస్తుంది. అప్పుడు ఓఆర్ఆర్ వరకు ఉన్న నగరాన్ని ఒక్కటే కార్పొరేషన్ గా ఉంచడమా లేక రెండు భాగాలుగా విభజించడమా అనే విషయంలో ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అయితే పరిపాలన సౌలభ్యం కోసం రెండు భాగాలుగా చేయడమే ఉత్తమమని ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై ఢిల్లీ, ముంబై నగరాల విస్తీర్ణం, ఆ కార్పొరేషన్లు పనిచేసే తీరుపై అధ్యయనం చేయడానికి ఒక బృందం అయా నగరాల్లో పర్యటించేందుకు సిద్ధమైంది. కాగా ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల విలీనం దాదాపు ఖరారు అయినప్పటికీ మొత్తాన్ని ఒక కార్పొరేషన్ గా ఉంచడమా? లేక రెండుగా విభజించడమా అనేదానిపై చర్చ సాగుతోంది. ఇక మున్సిపాల్ ఎన్నికల కోసం ఓఆర్ఆర్ అవతల ఉన్న మున్సిపాలిటీల్లో డిలిమిటేషన్ (వార్డుల పునర్విభజన) చేమాలని ప్రభుత్వం భావిస్తోంది. దానిలో భాగంగా ఇప్పటికే ఆ ప్రక్రియను మొదలు పెట్టింది. అయితే ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మాత్రం గ్రేటర్ పరిధిలోకి తెచ్చే ఉద్దేశంతో అక్కడ ఎలాంటి డిలిమిటేషన్ మొదలు పెట్టలేదు. మరోవైపు ఓఆర్ఆర్ పరిధిలో, ఓఆర్ఆర్ బయట ఒకే విధమైన అభివృద్ధి జరగాలనే ఉద్దేశంతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కు వేర్వేరుగా ఇద్దరు కార్యదర్శులను నియమించారు.గ్రేటర్ ను విస్తరించడంలో భాగంగానే ఇద్దరు సెక్రటరీలను నియమించినట్లు తెలుస్తోంది. ఓఆర్ఆర్ వెంట ఉన్న 51 గ్రామాలను ఓఆర్ఆర్ లోపలి మున్సిపాలిటీల్లో కలుపుతూ గతేడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో గ్రేటర్ విస్తరణ తప్పదనే సంకేతాలు ఇచ్చినట్లయింది. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 158 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇందులో ఓఆర్ఆర్ లోపల 28 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు.. ఓఆర్ఆర్ కు, ఆర్ఆర్ఆర్ కు మధ్య 18 మున్సిపాలిటీలు వాటి అవతల మొత్తం 130 మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు ఉన్నాయి. అయితే ఢిల్లీని 2012లో పరిపాలన సౌలభ్యం కోసమని నార్త్, సౌత్, ఈస్ట్ అని మూడు భాగాలుగా విభజించి మూడు కార్పొరేషన్లుగా ప్రటించారు. అయితే ఆ తర్వాతా 2022లో తిరిగి మూడింటిని ఒకే కార్పొరేషన్ కిందకు తీసుకువచ్చారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ విస్తీర్ణం ప్రస్తుతం 1,400 చదరపు కీలోమీటర్లు. దీనివల్ల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, ట్రాఫిక్ సమస్యలు, పారిశుధ్య నిర్వహణ వంటి సవాళ్లు ఎదురవుతున్నాయి. మరొవైపు నగర విస్తీర్ణం వల్ల అభివృద్ధి త్వరిత గతిన సాగుతుందని, ఉపాధి అవకాశాలు మెరుగుపడాతాయన్న అభిప్రాయం కూడా ఉంది. అయితే హైదరాబాద్ నగరం , ఢిల్లీ ని ఒకే రీతిన చూడలేమని, దేశానికి ఢిల్లీ రాజధాని కావడంతో పాటు ఓఆర్ఆర్ వరకు ఉన్న హైదారాబాద్ ను చూస్తే అది ఢిల్లీ తక్కువ విస్తీర్ణంలో ఉంటుంది. కనుక గ్రేటర్ హైదరాబాద్ ను రెండు భాగాలుగా విభజిస్తే పారిపాలన సౌలభ్యానికి మంచిదన్న అభిప్రాయం ఉంది. మొత్తాన్ని రెండుగా విభజించడం రెండు ఒకేలా అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా త్వరలోనే ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది.

# కవిత కండిషన్స్...

**హైదరాబాద్ పెన్ పవర్:**
బీఆర్ఎస్ పార్టీలో కవిత కొనసాగుతారా? లేక తన దారి తాను చూసుకుంటారా? అన్న అంశం ఇప్పుడు తెలంగాణ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాను తండ్రికి రాసిన లేఖను కొందరు కావాలనే బయట పెట్టారని కవిత బహిరంగంగానే వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. తన తండ్రి కేసీఆర్ దేవుడని.. కానీ కొందరు దెయ్యాలు ఆయన చుట్టూ ఉన్నాయంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు కవిత. తద్వారా పార్టీలో కీలక స్థానాల్లో ఉన్న కొందరితో కవితకు పడడం లేదని స్పష్టం అవుతోంది. ఇదిలా ఉంటే.. తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు కవిత కొన్ని కండిషన్లు పెట్టినట్లు తెలుస్తోంది. వాటికి ఒప్పుకోకుంటే తనదారి తాను చూసుకుంటానని స్పష్టం చేసినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. సోషల్ మీడియాలోనూ ఈ మేరకు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆయా కథనాల ప్రకారం కేసీఆర్ కు కవిత పెట్టిన 6 కండిషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.తనకు పార్టీలో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కేసీఆర్ వద్ద కవిత డిమాండ్ పెట్టినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. వర్కింగ్ ప్రెసిడెంట్ లేదా అందుకు సమానమైన హెూదా ఇవ్వాలని ఆమె కోరుతున్నట్లు తెలుస్తోంది. ఈ కండిషన్ కు ఒప్పుకోకుంటే తాను పార్టీలో కొనసాగేదే లేదని ఆమె స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. తనను జైలుకు పంపించి.. ఇబ్బందులు పెట్టిన బీజేపీతో ఎప్పటికీ పొత్తు పెట్టుకోవద్దని కేసీఆర్ కు కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు వివిధ వేధికలపై కేసీఆర్ తో పాటు ముఖ్య నేతలు స్పష్టం చేయాలని ఆమె కోరుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కేసీఆర్ కు రాసిన లెటర్లోనూ బీజేపీతో పొత్తు ఉంటుందని బయట ప్రచారం జరుగుతున్న విషయాన్ని కవిత ప్రస్తావించిన విషయం తెలిసిందే. తాను కేసీఆర్ కు రాసిన లేఖ ఎలా బయటకు వచ్చిందో చెప్పాలని పార్టీని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు నిన్న కేసీఆర్ ఫామ్ హౌజ్ లో ఉన్న ఇద్దరు, ముగ్గురు ముఖ్య నేతలతో కవిత మాట్లాడినట్లు మీడియా కథనాలు వస్తున్నాయి. లీక్ చేసిన వారి పేర్లు బయటపెట్టాలని.. వారిపై చర్యలు తీసుకోవాలని కవిత స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. అప్పటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటానని ఆమె చెబుతున్నట్లు బీఆర్ఎస్ వర్గాల్లో చర్చ సాగుతోంది.2018 అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్లోని 7 అసెంబ్లీ స్థానాల్లో బీజేపీ అభ్యర్థులే విజయం సాధించారు. అనంతరం కొన్ని నెలల్లోనే జరిగిన ఎంపీ ఎన్నికల్లో మాత్రం కవిత ఓటమి పాలయ్యారు. అయితే.. కొందరు ఎమ్మెల్యేల వెన్నుపోటు కారణంగానే తాను ఓటమి పాలయ్యానన్నది కవిత వాదన. వీరిలో కొందరిపై చర్యలు తీసుకోవాలని ఆ సమయంలోనే కేసీఆర్ ను కోరినా సీరియస్ గా తీసుకోలేదని కవిత వాపోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా వారిని నియోజకవర్గ ఇన్ఛార్జ్ బాధ్యతల నుంచి తప్పించి కొత్త వారికి అప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో తాను సూచించిన వారికే నియోజకవర్గ ఇన్ఛార్జి పదవులు ఇవ్వాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని కొన్ని సెగ్మెంట్ల బాధ్యతలను సైతం కూడా తాను సూచించిన వారికే అప్పగించాలన్నది కవిత డిమాండ్ గా తెలుస్తోంది.తెలంగాణ ఉద్యమంలో తాను ఏర్పాటు చేసిన తెలంగాణ జాగృతి సంస్థ కీలక పోషించిందని కవిత చెబుతున్నారు. బతుకమ్మ, బోనాలతో తాము తాము చేపట్టిన సంస్కృతిక ఉద్యమం బీఆర్ఎస్ కు కూడా కలిసి వచ్చిందని ఆమె వాదిస్తున్నారు. కానీ, తనకు మినహా జాగృతి నుంచి ఎవరికీ టికెట్లు దక్కలేదని వాపోతున్నట్లు కవిత సన్నిహితులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కనీసం 5-10 మంది జాగృతి నేతలకు నియోజకవర్గ ఇన్ఛార్జులుగా బాధ్యతలు ఇప్పగించాలని కవిత డిమాండ్ చేస్తున్నట్లు మీడియాలో చర్చ సాగుతోంది.



# ఇక మంచిర్యాలకు పరుగులు..

**అదిలాబాద్, మే 27, పెన్ పవర్:**
తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ప్రయాణాన్ని సులభతరం చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రస్తుతం ఉన్న హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి (హెచ్కేఆర్ రోడ్డు), లేదా రాజీవ్ రహదారికి ప్రత్యామ్నాయంగా కొత్త గ్రీన్ఫీల్డ్ రోడ్డు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ నూతన రహదారికి సంబంధించి మూడు ప్రతిపాదనలు సిద్ధం కాగా.. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో ఒక ప్రతిపాదనకు సూత్రప్రాయ ఆమోదం లభించింది.ప్రస్తుతం హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు ఉన్న 207 కిలోమీటర్ల నాలుగు వరుసల రాజీవ్ రహదారి ప్రైవేటు కాంట్రాక్టర్ ఆధీనంలో ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 2010లో పీపీపీ (పబ్లిక్-ప్రైవేట్ పార్ట్నర్షిప్) విధానంలో ఈ రోడ్డు నిర్మాణం, నిర్వహణ కోసం ఒక సంస్థకు 25 ఏళ్ల కాలానికి (2036 ఫిబ్రవరి 14 వరకు) అప్పగించారు. ఈ సంస్థ టోల్ వసూలు, రోడ్డు నిర్వహణ బాధ్యతలు చూసుకుంటుంది. అయితే.. కాలక్రమేణా వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో.. ఈ రోడ్డుపై ట్రాఫిక్ సమస్య అధికమైంది.ముఖ్యంగా జూబ్లీ బస్ స్టాండ్ నుంచి శామీర్పేట వరకు.. ఆ తర్వాత మంచిర్యాల వరకు ప్రయాణం కష్టతరంగా మారింది. అంతేకాకుండా.. ఈ రోడ్డులో ఉన్న మలుపుల కారణంగా ప్రమాదాలు కూడా ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే ప్రస్తుత రోడ్డుకు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని ప్రభుత్వం సంబంధిత అధికారులను ఆదేశించింది. ఎన్హెచ్ఏఐ, ఆర్అండ్బీ అధికారులు మూడు ప్రతిపాదనలను ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్షలో వివరించారు. ఈ ప్రతిపాదనల్లో మూడో ప్రతిపాదనకు సీఎం సూత్రప్రాయ ఆమోదం తెలిపారు.మొదటి ప్రతిపాదనల్లో.. ప్రస్తుత రోడ్డుకు ఎడమవైపున 188 కిలోమీటర్ల దూరంతో ఉండే ఈ మార్గం శామీర్పేట నుంచి మొదలై తుర్కపల్లి, వర్గల్, దుబ్బాక, హరిదాసనగర్, కోనాయిపల్లి, దాతోజీపేట, అంతర్గాం మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్హెచ్-63కి అనుసంధానమవుతుంది. ఈ మార్గంలో శామీర్పేట చెరువు, అప్పర్ మానేరు డ్యామ్, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుల పరిధిలో నిర్మాణం చేపట్టాల్సి ఉన్నందున నిర్మాణ వ్యయం రూ. 4,700 కోట్లు అవుతుందని అంచనా.ప్రతిపాదనల్లో.. ఇది శామీర్పేట నుంచే ప్రారంభమై నారాయణపూర్, ఎర్రవల్లి, తిమ్మాపూర్, కొమురవెల్లి, అంకుశాపూర్, నగునూర్, బస్వాపూర్, నవాబ్పేట, చిగురుమామిడి, తడికాల, మానేరు రివర్ క్రాసింగ్, కొలనూర్, వెన్నంపల్లి, ఏదులాపురం, లక్కారం నుంచి పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాల దగ్గరున్న ఎన్హెచ్-63కి కలుపుతారు. గ్రీన్ఫీల్డ్ విధానంలో 160 కి.మీ., జాతీయ రహదారుల అనుసంధానంగా మరో 46 కి.మీ. నిర్మాణం ఉంటుంది. ఈ మార్గంలో కొంతమేర అటవీ భూమి కావాల్సి ఉండగా, నిర్మాణానికి రూ. 4,000 కోట్లు అవసరమని పేర్కొన్నారు.మూడో ప్రతిపాదనలో.. ఈ మార్గం శామీర్పేట నుంచి మొదలై నారాయణపూర్, కొమురవెల్లి దగ్గర ఎన్హెచ్-365బీ వరకు ఆప్షన్-2లో ఉన్న విధంగానే ఉంటుంది. ఆ తర్వాత చేర్యాల దగ్గరి నుంచి భైరాన్పల్లి, కన్నారం, ముల్కనూర్, ఎల్కతుర్తి, కమలాపూర్, మర్రిపల్లిగూడెం, టేకుమట్ల.. ఆ తర్వాత మానేరు డ్యామ్ క్రాస్ అయి ముత్తారం, పుట్టపాక, కిస్టాపూర్, శ్రీరాంపూర్ మీదుగా మంచిర్యాలకు దగ్గర్లోని ఎన్హెచ్-63కి కలుపుతారు.దీని నిర్మాణానికి రూ. 3,000 కోట్ల నిధులు కావాల్సి ఉంటుందని అంచనా. ఈ మూడు ఆప్షన్లలో ఇదే ఉత్తమంగా ఉందని అధికారులు పేర్కొనడంతో సీఎం దీనికి సూత్రప్రాయ ఆమోదం తెలిపారు. మంచిర్యాల వరకు నిర్మించబోయే ఈ రోడ్డును భవిష్యత్తులో నాగ్పూర్ నుంచి విజయవాడ వరకు పలు భాగాలుగా నిర్మితమవుతున్న జాతీయ రహదారికి అనుసంధానం చేయనున్నారు.

## జగన్ ఒక చచ్చిన పాము

**అనంతపురం: పెన్ పవర్:** జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నేటి నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని.. అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత స్థాయి కూడా లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## నక్సలైట్ల పేరిట బెదిరింపు

**హైదరాబాద్ పెన్ పవర్:** జీడిమెట్ల పియస్ పరిదిలోని షాపూర్ నగర్ లో నక్సలైట్ల కదలికలు కలకలం రేపాయి. స్థానికంగా వుంటున్న నేత కూన రాఘవేంద్ర గౌడ్ అర్ధరాత్రి మాస్క్ తో ఒక వ్యక్తి ప్రవేశించి తులసీ మొక్కను ద్వంసం చేసాడు. తరువాత ఒక లెటర్ లో మేము నక్సలైట్స్, మాకు 50లక్షల రుపాయలు ఇవ్వాలని లేని పక్షంలో, మీ కొడుకును తులసీ మొక్కను పీకేసినట్టు లేపేస్తామని బెదిరింపు లేఖను "ఎర్రటవల్" లో చుట్టి కార్ పై పెట్టి వెళ్లిపోయాడు. బాధితుడు లేఖతో వెళ్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాడు.

## అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నోటీసులు

**సూర్యాపేట: పెన్ పవర్:** కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు , సిరిసిల్ల క్యాంప్ కార్యాలయం పై దాడి ఘటన పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్ కి నోటీసులు. అవినీతితో తమ ప్రతిష్ట దిగజారిందని బీఆర్ఎస్ పై కేసులు పెట్టి కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది. . ఈడీలో సీఎం పేరు పెట్టినందుకు మోడీ కాళ్ళు పట్టుకునేందుకు నీతి ఆయోగ్ కి వెళ్లారు. గతంలో బహిష్కరించి ఇప్పుడెందుకు వెళ్లారో ఆంతర్యం చెప్పాలి. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారు. తమ అవినీతి పై దృష్టి మరల్చేందుకే మీడియాలో మా పై కథనాలు. కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు. కేటీఆర్ విదేశాల్లో జరిగే కార్యక్రమాలకు వెళ్ళకుండా చేయాలనే నోటీసుల కుట్ర. నోటీసుల పేరుతో కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తుందని అన్నారు. అన్ని రంగాల్లో విఫలమై కాంగ్రెస్ నవ్వుల పాలౌతోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల శాపనార్థాలు వింటే కాంగ్రెస్ నేతలు గుండె పగిలి చస్తారు. ప్రజల్లో పలుచనైన కాంగ్రెస్ మీడియాలో సెన్సేషన్ కావాలని చూస్తున్నారు. ప్రతిపక్షాల పై కేసులు మాని రైతు సమస్యలు , తెలంగాణ నీటి హక్కుల దోపిడీ పై దృష్టి పెట్టాలి. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయం. కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. సిరిసిల్లలో కేటీఆర్ క్యాంప్ పై దాడి చేయడం చిల్లర పని. ప్రోటోకాల్ పని అధికారులు చూస్తారు కేటీఆర్ కి ఎం పని. సీఎం ఫోటోల పేరుతో హింసకు పాల్పడాలని చూశారు. కేసీఆర్ సైన్యాన్ని బయపెట్టడం ఎవరి తరం కాదు. మీ నాయకులనే ముప్పుతిప్పలు పెట్టి తెలంగాణ తెచ్చినోళ్లం మీరెంత అని అన్నారు.

## వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి

**నరసాపురం: పెన్ పవర్:** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి నెలకొంది అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని గోదావరి తీరాన నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పట్టణ ప్రముఖులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేసి మెడిటేషన్ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు నిత్యం వ్యాయాయం వల్ల ఒత్తిడిని అధిగమించి ఒత్తిడిని సైతం చెక్ పెట్టవచ్చున్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో జిల్లాలో కనీసం 10 లక్షల మంది యోగలో పాల్గొవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేదాలు పాల్గొన్నారు

## టీఎఫ్సీసీ ప్రతినిధులతో కేంద్ర మంత్రి జితెన్ రామ్ మాంజీ భేటీ

**హైదరాబాద్: పెన్ పవర్:** తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో కేంద్ర మంత్రి జితెన్ రామ్ మాంజీ సమావేశం అయ్యారు. హైదరాబాద్ టూరిజం ప్లాజాలో నిర్వహించిన ఛాంబర్ ఆఫ్ కామర్స్ సమావేశంతో కేంద్రమంత్రి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రధానంగా ఎంఎస్ ఎంఈ సెక్టార్ లో ట్రేడర్స్, టెక్స్ టైల్ ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర మంత్రికి ఛాంబర్ ప్రతినిధులు వివరించారు. ఫెడరేషన్ తరపున ఇంటరాక్షన్ సమావేశంలో ఎమ్ ఎస్ ఎమ్ ఈ తరహాలో ట్రేడర్స్ కి కూడా సబ్సిడి బ్యాంక్ రుణాలు ఇవ్వాలని కేంద్రమంత్రిని కోరారు. జీఎస్టీ స్లాబుల విషయంలో కూడా 5 శాతం చేయాలని కోరామన్నారు..ఆన్ లైన్ ద్వారా మీడియం స్మాల్ ట్రేడర్స్ నష్టం జరుతుంది.. వారి కోసం ఓ పాలసీ రూపొందించాలని కోరుతున్నారు. ఈ అంశాల పై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు పేర్కొన్నారు

## గంజాయి కి డబ్బులు లేక బైకులు చోరీ

**హైదరాబాద్ పెన్ పవర్:** జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న ఇద్దరు యువకులను కేపిహెచ్బీ పోలీసులు పట్టుకున్నారు. వెస్ట్ గోదావరి కి చెందిన దామోదర్, ఈస్ట్ గోదావరికి చెందిన సిద్ధూ అరెస్ట్ అయ్యాడు. గంజాయి కి బానిసైన ఇద్దరు యువకులు, గంజాయి కొనుగోలు చేసేందుకు డబ్బులు లేక బైకులు చోరీ.. వాటిని అమ్మిన డబ్బులతో గంజాయి కొంటున్నారు. కేపీహెచ్బీ లో ఐదు, మియాపూర్ లోఓ బైక్ చోరీ చేసినట్లు గుర్తించారు. కెపిహెచ్బి పోలీసులు వాహనాలను స్వాధీనం చేసుకొని ఇద్దరు నిందితులను రిమాండ్ కి తరలించారు.

## కడప గడ్డపై మహానాడు హాజరయిన మాజీ మంత్రి దేవినేని

**హైదరాబాద్ పెన్ పవర్:** తొలిరోజు మహానాడుకు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు హాజర్యారు. రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రతినిధుల సభకు హాజరైయారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాక ముందు అంటే.. 1982లో ఏప్రిల్ 10, 11వ తేదీలలో హైదరాబాద్లోని నిజాం కాలేజీ గ్రౌండ్స్లో ఈ మహానాడు సభను తొలిసారిగా నిర్వహించారు. అదే ఏడాది 1982, మే 27, 28 తేదీలలో తిరుపతి త్యాగరాజ మండపంలో మహానాడు పేరుతో మరో సభను నిర్వహంచారు. అయితే మహానాడును పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ జన్మదినం మే 28వ తేదీన నిర్వహించాలని పార్టీలోని పెద్దలు నిర్ణయించారు. దీంతో ఆ ప్రాతిపదికగా ఈ మహానాడును నిర్వహిస్తున్నారు. 2024 ఎన్నికలలో కూటమి ఘన విజయం సాధించింది. దీంతో సీఎంగా నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టారు. దాంతో అధికారిక హెూదాలో 2025 టీడీపీ మహానాడు .. అది కూడా వైఎస్ జగన్ సొంత ఇలాకా కడపలో నిర్వహిస్తున్నారు. మే 27, 28 తేదీలలో ప్రతినిధులతో సభలు.. అలాగే మే 29వ తేదీన అంటే చివరి రోజు.. నిర్వహించే సభకు దాదాపు 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు.

# వ్యూహామా... వ్యూహాత్మకమా...

**హైదరాబాద్, మే 27, పెన్ పవర్:** కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి.భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో అంతర్గత సంక్షోభం తీవ్రమవుతున్న తరుణంలో, పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ మౌన వ్యూహాన్ని అవలంబిస్తున్నారు. కవిత లేఖ లీక్ వివాదం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ లేఖలో కవిత తన తండ్రి కేసీఆర్‌ను బీజేపీపై మృదువైన వైఖరి, పార్టీ నాయకులకు అందుబాటులో లేకపోవడం, కీలక అంశాలపై నిశ్శబ్దం వంటి విషయాలపై విమర్శించారు. ఈ లేఖ బహిర్గతం కావడంతో బీఆర్ఎస్‌లో అసంతృప్తి, ఖండనలు, అనుమానాలు ఊపందుకున్నాయి. కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతుండగా, ఆమెకు వ్యతిరేకంగా కూడా విశ్లేషణలు వస్తున్నాయి. ఈ సందర్భంలో కేసీఆర్ కామ్ అవడం పార్టీ భవిష్యత్తుపై సందేహాలను రేకెత్తిస్తోందిమే 2, 2025న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి కేసీఆర్‌కు రాసిన ఆరు పేజీల లేఖ ఇటీవల బహిర్గతమై తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టించింది. ఈ లేఖలో కవిత, ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగిన బీఆర్ఎస్ వెండి జూబిలీ సభలో కేసీఆర్ ప్రసంగం "పంచ్" లేకుండా ఉందని, బీజేపీపై కేవలం రెండు నిమిషాలు మాత్రమే విమర్శించారని, ఇది పార్టీ బీజేపీతో జట్టు కడతుందనే అనుమానాలకు దారితీసిందని పేర్కొన్నారు. అలాగే, 42% బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ, వక్ఫ్ బిల్లు, ఉర్దూ భాషను ప్రస్తావించకపోవడం వంటి అంశాలపై కేసీఆర్ నిశ్శబ్దం వహించారని విమర్శించారు. పార్టీ నాయకులు, క్యాడర్‌కు కేసీఆర్ అందుబాటులో లేరని, ఇది పార్టీలో అసంతృప్తిని పెంచుతోందని కూడా ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ఈ లేఖ బీఆర్ఎస్‌లో అంతర్గత సమస్యలను బహిర్గతం చేసింది. ఆమె విమర్శలు కేవలం వ్యక్తిగత అభిప్రాయాలు కాక, పార్టీ క్యాడర్, నాయకుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్‌ను ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ లేఖ లీక్ కావడం వెనుక "పార్టీలోని

కొందరు రహస్య శత్రువులు" ఉన్నారని కవిత ఆరోపించడం బీఆర్ఎస్‌లో ఖండనలు, అనుమానాల సంస్కృతిని సూచిస్తుంది. ఈ ఘటన పార్టీలో నాయకత్వ సంక్షోభం, వారసత్వ రాజకీయాలపై చర్చను రేకెత్తించిందికేసీఆర్ రాజకీయ జీవితంలో మౌనం ఒక వ్యూహాత్మక ఆయుధంగా ఉంది. గతంలో ప్రభుత్వ వ్యవహారాల్లో సమస్యలు తలెత్తినప్పుడు, ఆయన మౌనంగా ఉండి, సమయం గడిచిన తర్వాత నిర్ణయం తీసుకుని, అందరూ దాన్ని అంగీకరించేలా చేశారు. అయితే, ప్రస్తుతం బీఆర్ఎస్‌లోని అంతర్గత సంక్షోభం, కవిత లేఖ వివాదంలో ఈ మౌనం పనిచేస్తుందా అన్నది ప్రశ్న. కేసీఆర్ ఈ విషయంలో బహిరంగంగా స్పందించలేదు, పార్టీ నాయకులైన కేటీఆర్, హరీశ్‌రావులను కూడా స్పందించవద్దని సూచించినట్లు తెలుస్తోంది. కవితను కలిసి మాట్లాడే విషయంలోనూ ఆయన తటపటాయిస్తున్నారని సమాచారం. కవిత విషయంలో కేసీఆర్ "వేచి చూద్దాం" వైఖరిని అవలంబిస్తే, అది పార్టీకి నష్టం కలిగించే అవకాశం ఉంది. ఈ మౌనం బీఆర్ఎస్‌ను మరింత బలహీనపరచవచ్చని రాజకీయ విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.కవిత లేఖలో బీజేపీపై కేసీఆర్ మృదు వైఖరిని విమర్శించడం, ఆమె ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో ఆరు నెలలు తీహార్ జైలులో గడపడానికి బీజేపీని బాధ్యులను చేయడం గమనార్హం. ఆమె ఈ లేఖను పార్టీ క్యాడర్, ప్రజల ఫీడ్‌బ్యాక్‌గా వర్ణించినప్పటికీ, దీని లీక్ వెనుక పార్టీలోని కొందరు "రహస్య శత్రువులు" ఉన్నారని ఆరోపించారు. సోషల్ మీడియాలో కవితకు మద్దతుగా కొందరు ప్రచారం చేస్తుండగా, మరికొందరు ఆమెకు కేసీఆర్ కుమార్తెగా తప్ప సొంత గుర్తింపు లేదని, ఆమె సొంత పార్టీ పెడితే కార్పొరేటర్‌గా కూడా గెలవలేరని విమర్శిస్తున్నారు. కవిత లేఖ వెనుక ఆమె ఉద్దేశం పార్టీలో సంస్కరణలు తీసుకురావడమా లేక నాయకత్వంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకోవడమా అన్నది స్పష్టంగా తెలియదు. ఆమె "కేసీఆర్ నాయకత్వమే బీఆర్ఎస్‌కు ఏకైక ప్రత్యామ్నాయం" అని పేర్కొనడం ద్వారా తన విధేయతను చాటినప్పటికీ, లేఖ లీక్ వివాదం ఆమె రాజకీయ భవిష్యత్తుపై అనుమానాలను రేకెత్తిస్తోంది. కొందరు ఆమె సొంత పార్టీ స్థాపించవచ్చని, మరికొందరు ఆమెపై పార్టీ నుండి సస్పెన్షన్ విధించే అవకాశం ఉందని ఊహాగానాలు వ్యక్తం చేస్తున్నారు.బీఆర్ఎస్ ఇప్పటికే రాజకీయంగా బలహీనమైన స్థితిలో ఉంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, పార్లమెంట్ ఎన్నికల్లో సగం సీట్లలో డిపాజిట్ కోల్పోవడం ద్వారా పార్టీ గత వైభవాన్ని కోల్పోయింది. ఈ తరుణంలో కవిత లేఖ వివాదం పార్టీలోని అంతర్గత విభేదాలను మరింత బహిర్గతం చేసింది. కేటీఆర్‌ను పార్టీ వారసుడిగా సిద్ధం చేస్తున్నట్లు ఊహాగానాలు ఉన్నాయి. ఈ క్రమంలో కవిత సొంత పార్టీ పెడితే, అది బీఆర్ఎస్‌కు మరింత నష్టం కలిగించవచ్చు. ఆమె రాజకీయ ప్రభావం సీమితంగా ఉన్నప్పటికీ, బీఆర్ఎస్ క్యాడర్‌లో ఆమెకు కొంత మద్దతు ఉంది. ఈ విభేదాలు పార్టీని మరింత బలహీనపరిచి, కాంగ్రెస్, బీజేపీలకు ప్రయోజనం చేకూర్చవచ్చు. కేసీఆర్‌కు కుటుంబం, పార్టీ మధ్య సమతుల్యత సాధించడం ఒక పెద్ద సవాలుగా మారింది. ఆయన మౌన వ్యూహం ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో విఫలమైతే, బీఆర్ఎస్ మరింత పతనం దిశగా సాగవచ్చు

# టీపీసీసీలో సామాజిక న్యాయం సాధ్యమా..

**హైదరాబాద్, మే 27 పెన్ పవర్:**తెలంగాణలో కుల గణన ఇటీవలే జరిగింది. ఇది దేశమంతటా అమలు చేయాలని అఖిల భారత కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ప్రతీ వేదికపైన "జిత్నీ ఆబాదీ, ఉత్నా హక్" (ఎంత జనాభా ఉంటే అంత హక్కు) కల్పించాలని ఆ పార్టీ అగ్రనేత , లోక్ సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అయిన రాహుల్ గాంధీ ప్రవచిస్తున్న విషయం తెలిసిందే. అయితే తెలంగాణ సర్కార్ తమ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా కుల గణన విషయంలో రాకెట్ వేగంతో పని చేసింది. తెలంగాణ రాష్ట్రంలో కుల గణన పూర్తి చేసి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపంది. తెలంగాణ మోడల్ అనుసరించి దేశ వ్యాప్తంగా జన గణన సమయంలోనే కుల గణన జరపాలని డిమాండ్ చేసింది. ముందు ససేమిరా అన్న ఎన్డీఏ ప్రభుత్వం జన గణనతో పాటు కుల గణన చేస్తామని చెప్పి ఓ కొత్త రాజకీయ వ్యూహాన్ని ముందుకు తెచ్చింది. అయితే ఇప్పుడు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరో సాహసోపేతమైన నిర్ణయానికి సిద్ధమవుతుందా లేదా అన్న చర్చ సాగుతోంది. టీపీసీసీ కమిటీల నియామకంలో కుల గణనకు అనుగుణంగా కమిటీల కూర్పు ఉంటుందా లేదా అన్న ఉత్కంఠ నెలకొంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఢిల్లీలో ఉన్నారు. ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ఇన్ చార్జ్ కేసీ వేణుగోపాల్ తో పీసీసీ కమిటీల కూర్పు, మంత్రి వర్గ విస్తరణపై చర్చలు జరుపుతున్నారు. అయితే ఇప్పుడు ఆ కమిటీలు రాహుల్ గాంధీ డిమాండ్ చేసినట్లు జనభా ప్రాతిపదికన ఉంటుందా , రాష్ట్రంలో కుల గణనకు అనుగుణంగా సామాజిక వర్గాల నేతలకు న్యాయం చేస్తారా లేదా అన్నదే ఇప్పుడు ముందున్న ప్రశ్నతెలంగాణ కాంగ్రెస్ కమిటీల ఏర్పాటు అనేది అప్పటి పరిస్థితులను బట్టి, ఆశావాహులను బట్టి, పార్టీలో అసంతృప్త నేతలను సంతృప్తి పరచాల్సి ఉంటుంది , ఈ కారణాలను బట్టి టీపీసీసీ స్వరూపం తరచూ మారూతూ ఉంటుంది. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు - ఇది తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహించే అత్యంత కీలకమైన పదవి. ప్రస్తుతం బీసీ నాయకుడు అయిన బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ ఈ పదవిలో కొనసాగుతున్నారు. వర్కింగ్ ప్రసిడెండ్ లేదా కార్యనిర్వాహక అధ్యక్షులు - పార్టీ అధ్యక్షుడికి పార్టీ కార్యక్రమాల్లో సహాయకారిగా ఉండేందుకు ఈ పదవిని ఏర్పాటు చేయడం జరిగింది. ప్రస్తుతం నలుగురు వర్కింగ్ ప్రసిడెంట్లను నియమిస్తున్నారు. ఇందులో పార్టీ సీనియారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళ కోటాలను పరిగణలోకి తీసుకుని వర్కింగ్ ప్రసిడెంట్లను పార్టీ నియమిస్తుంది. వైస్ ప్రసిడెంట్స్ లేదా ఉపాధ్యక్షులు - టీపీసీసీలో వర్కింగ్ ప్రసిడంట్స్ తర్వాత కీలక పదవి ఇది. వీరు పార్టీ కార్యకలాపాల్లో కీలక పాత్ర వహిస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేస్తారు. అటు పీసీసీ చీఫ్ తో పాటు వర్కింగ్ ప్రసిడెంట్లతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను నిర్వర్తిస్తారు. దాదాపు 10 నుండి 20 మంది వరకు పార్టీ ఉపాధ్యక్షులుగా ఉండే అవకాశం ఉంది. సందర్భానుసారంగా ఈ సంఖ్య మారే అవకాశం ఉంది.పార్టీ జనరల్ సెక్రటరీస్ లేదా ప్రధాన కార్యదర్శులు - పార్టీలో మరో కీలకమైన పదవి ప్రధాన కార్యదర్శి పదవి. వీరు పార్టీలోని అంతర్గత, సంస్థాగత వ్యవహాలను చూస్తారు. ప్రతీ జిల్లా నుంచి ఇద్దరు ప్రధాన కార్యదర్శుల ఉండే అవకాశం ఉంది. ఆ జిల్లాను సమన్వయం చేయడానికి . ఇక హైదరాబాద్, రంగా రెడ్డి నుండి ఎక్కు మంది ప్రధాన కార్యదర్శులు ఉండే అవకాశం ఉంది. దాదాపు 80 మంది ప్రధాన కార్యదర్శులుగా ఉండే అవకాశం ఉంది. పార్టీ సెక్రటరీస్ లేదా కార్యదర్శులు - పార్టీ ఇచ్చే కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో అమలు చేయడంలో వీరు కీలకంగా పని చేస్తారు. క్షేత్ర స్థాయిలో అటు ప్రజలు, ఇటు పార్టీ కార్యకర్తలతో కలిసి పని చేస్తారు. పార్టీ తీసుకునే నిర్ణయాలను వీరు అమలు చేస్తారు. దాదాపు 40 మందిని ఈ పదవుల్లో నియమించే అవకాశం ఉందిపార్టీ అఫీషియల్ స్పోక్స్ పర్సన్స్ లేదా పార్టీ అధికార ప్రతినిధులు - వీరు పార్టీ తీసుకున్న నిర్ణయాలను, పార్టీ కార్యక్రమాలను, ఆయా అంశాలపై పార్టీ తీసుకునే స్టాండ్ ను మీడియా ద్వారా ప్రజలకు తెలియజేస్తారు. వీరు దాదాపు ఐదు నుండి పది మంది ఉండే అవకాశం ఉందిపార్టీ క్యాంపెయిన్ కమిటీ లేదా ప్రచార కమిటీ - ఈ కమిటీ పార్టీ కి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను రూపొందించడం, వాటిని అమలు చేయడం ప్రధాన విధి. ఇది ఎన్నికల అవసరాలను బట్టి ప్రచార కమిటీ సభ్యుల సంఖ్య మారుతూ ఉంటుంది.డిసిప్లినరీ యాక్షన్ కమిటీ లేదా క్రమ శిక్షణ కమిటీ - ఇది పార్టీ సభ్యులు, పార్టీ నియమాలకు అనుగుణంగా ఉండేలా చూస్తుంది. ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే ఆ సభ్యులను విచారిస్తుంది. తప్పని తెలితే తీసుకోవాల్సిన క్రమ శిక్షణ చర్యలను పార్టీ అధ్యక్షునికి సిఫారసు చేస్తుంది. ఇందులో పార్టీలోని సీనియర్లను నియమిస్తారు. దాదాపు 7గురి వరకు అవకాశం కల్పించ వచ్చు.ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ: అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ రూపొందించిన దేశ వ్యాప్త కార్యక్రమాలు లేదా ప్రచార కార్యక్రమాలను రాష్ట్రంలో అమలు చేసేలా చూస్తుంది. ఏఐసీసీ చేసే సూచనలను, ఆదేశాలను పార్టీలోను, రాష్ట్రంలో పార్టీ తరపున అమలు చేసే కమిటీ. ఏఐసీసీకి, రాష్ట్ర పార్టీకి మధ్య అనుసంధాన కర్తగా ఈ కమిటీ పని చేస్తుంది.రాజకీయ వ్యవహారాల కమిటీ (పొలిటికల్ అఫైర్స్ కమిటీ ) - ఈ కమిటీలో పార్టీ సీనియర్ నేతలు సభ్యులుగా ఉంటారు. వీరు పార్టీకి సంబంధించి రాష్ట్రంలో తీసుకోవాల్సిన రాజకీయ నిర్ణయాలను ఈ కమిటీ తీసుకుంటుంది. అవసరమైన సలహాలు సూచనలను పార్టీకి అందిస్తుంది. ఈ కమిటీలతో పాటు చేరికల కమిటీ, ఎన్నికల సమయంలో పార్టీ మ్యానిఫెస్టో తయారు చేసే కమిటీల వంటివి ఉంటాయి. ఇక క్షేత్ర స్థాయిలో జిల్లా కమిటీలు, బ్లాక్, మండల, గ్రామ కమిటీలు ఉంటాయి. కార్మిక, రైతు, విద్యార్థి , యువత, మహిళ, మైనార్టీ వంటి అనుబంధ కమిటీలు ఉంటాయి. ఈ కమిటీల కూర్పు పార్టీ సీనియారిటీ, వారి పని తీరు, కుల సమీకరణలను బట్టి జరుగుతుంది.

# కేబినెట్ విస్తరణకు ముహూర్తం

**హైదరాబాద్, మే 27 పెన్ పవర్:**తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ మళ్లీ తెరపైకి వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలోనే బస చేయడంతో మంత్రి వర్గ విస్తరణ కోసమేనని జోరుగా ప్రచారం జరుగుతోంది. నీతి ఆయోగ్ భేటీలో పాల్గొనేందుకు ఢిల్లీ వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పెద్దలతో భేటీ అయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో కలిసి పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జితో చర్చించారు. ఆదివారం రాత్రి సమావేశంలో ఓ నిర్ణయానికి రాలేకపోవడంతో సోమవారం కూడా సీఎం ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది.తెలంగాణ మంత్రి వర్గంలోకి కొత్తగా ఎంతమందికి అవకాశం కల్పించాలనే విషయంలో పార్టీలో చర్చ కొనసాగుతోంది. మంత్రి వర్గ రేసులో మహబూబ్ నగర్ నుంచి శ్రీహరి, నిజామాబాద్ జిల్లా నుంచి పి. సుదర్శన్ రెడ్డి, నల్లగొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలూనాయక్, రంగారెడ్డి జిల్లా నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా నుంచి ప్రేమ్ సాగర్ రావు, గడ్డం వివేక్, కరీంనగర్ జిల్లా నుంచి ఆదిశ్రీనివాస్, మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్ వంటి వారు పోటీ పడుతున్నారు. వీరిలో నలుగురికి మాత్రమే చోటు దక్కే అవకాశం ఉంది.మహిళా కోటాలో ఎమ్మెల్సీ విజయశాంతి పేరు కూడా కొత్తగా తెరపైకి వచ్చింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, వెలమలలో ప్రేమ్ సాగర్ రావు, ఎస్సీలలో గడ్డం వివేక్, ఎస్టీలలో బాలూనాయక్, శంకర్ నాయక్, ఓబీసీ నుంచి వాకాటి శ్రీహరి, విజయశాంతిల పేర్లు ఉన్నాయి. మైనారిటీ కోటాలో షబ్బీర్ అలీ, ఆమేర్ అలీఖాన్, ఫహీమ్ ఖురేషీల పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ఒక్కో వర్గం నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కుతుందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయిఇక హైకమాండ్ పిలుపుతో సీఎం రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, తదితర తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ



వెళ్లారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుపై చర్చలు జరిపారు. అయితే ఈ చర్చల్లో మంత్రివర్గ విస్తరణపై చర్చలు కొలిక్కి రాగా.. పిసిసి కార్యవర్గ కూర్పు పై మాత్రం ఇంకా స్పష్టత రానట్టు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులను సీఎం రేవంత్ రెడ్డి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లగా వాటిని పరిశీలించిన అధిష్టానం సామాజికవర్గం, జిల్లాల వారీగా పేర్లను ఎంపిక చేసినట్టు సమాచారం. అయితే ఈ జాబితాను ఇవాళ మధ్యాహ్నం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనాయకులు

ఖర్గే, రాహల్, కేసి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సమావేశం తర్వాత మంత్రివర్గంలోని పేర్లను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది.కేబినెట్ విస్తరణ కొలిక్కి వచ్చినా పిసిసి కార్యవర్గంపై మాత్రం ఇంకా చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. పీసీసీ కార్యవర్గ కూర్పులో సామాజిక సమీకరణాలకు కాంగ్రెస్ పెద్దపీట వేసున్నట్టు తెలుస్తోంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సుమారు 70 శాతం అవకాశం కల్పించనున్న కాంగ్రెస్ వర్గాలు చర్చ జరుగుతోంది.

## జగన్ ఒక చచ్చిన పాము



**అనంతపురం: పెన్ పవర్:**జగన్మోహన్ రెడ్డి మాకు కౌంట్ కూడా కాదని అతను ఒక చచ్చిన పాము అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కామెంట్ చేశారు. నేటి నుంచి కడప వేదికగా జరుగుతున్న మహానాడు కార్యక్రమానికి ఆయన భారీ కాన్వాయతో బయలుదేరారు. అర్బన్ టిడిపి కార్యాలయం నుంచి ఈ ర్యాలీని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ గతంలో కరోనా, ఇతర పరిస్థితులను దృష్ట్యా తాము మహానాడును ఘనంగా నిర్వహించలేకపోయామన్నారు. ఈసారి జగన్ రెడ్డి ఇలాకాలో భారీ స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన తప్పులు ఎప్పటికీ తమ ప్రభుత్వం చేయదని ఆయన స్పష్టం చేశారు. గతంలో సభలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించాలంటే పరదాలు కట్టడం, చెట్లు కొట్టడం వంటివి చేసేవారని.. అలాంటి అవసరం తమకు లేదన్నారు. మేము ఏ కార్యక్రమం చేసినా బహిరంగంగా ప్రజల మధ్యనే చేస్తున్నామన్నారు. జగన్ రెడ్డిని టార్గెట్ చేయాల్సిన అవసరం తమకు లేదని ఆయనకంత స్థాయి కూడా లేదని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## నక్సలైట్ల పేరిట బెదిరింపు

**మేడ్చల్: పెన్ పవర్:**జీడిమెట్ల పియస్ పరిదిలోని షాపూర్ నగర్ లో నక్సలైట్ల కదలికలు కలకలం రేపాయి. స్థానికంగా వుంటున్న నేత కూన రాఘవేంద్ర గౌడ్ అర్ధరాత్రి మాస్క్ తో ఒక వ్యక్తి ప్రవేశించి తులసీ మొక్కను ద్వంసం చేసాడు. తరువాత ఒక లెటర్ లో మేము నక్సలైట్స్, మాకు 50లక్షల రుపాయలు ఇవ్వాలని లేని పక్షంలో, మీ కొడుకును తులసీ మొక్కను పీకేసినట్టు లేపేస్తామని బెదిరింపు లేఖను "ఎర్రటవల్" లో చుట్టి కార్ పై పెట్టి వెళ్లిపోయాడు. బాధితుడు లేఖతో వెళ్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసాడు.

## అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు కాంగ్రెస్ నోటీసులు

**సూర్యాపేట: పెన్ పవర్:** కేటీఆర్ కి ఏసీబీ నోటీసులు , సిరిసిల్ల క్యాంప్ కార్యాలయం పై దాడి ఘటన పై మాజీమంత్రి జగదీష్ రెడ్డి ఘాటుగా స్పందించారు. సీఎం మంత్రుల అవినీతిని కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్ కి నోటీసులు. అవినీతితో తమ ప్రతిష్ట దిగజారిందని బీఆర్ఎస్ పై కేసులు పెట్టి కాంగ్రెస్ డ్రామాలు ఆడుతోంది. . ఈడీలో సీఎం పేరు పెట్టినందుకు మోడీ కాళ్ళు పట్టుకునేందుకు నీతి ఆయోగ్ కి వెళ్లారు. గతంలో బహిష్కరించి ఇప్పుడెందుకు వెళ్లారో ఆంతర్యం చెప్పాలి. అందాల పోటీల నిర్వహణలో విఫలమై ప్రపంచం ముందు తెలంగాణ పరువు పోగొట్టారు. తమ అవినీతి పై దృష్టి మరల్చేందుకే మీడియాలో మా పై కథనాలు. కేటీఆర్ విజన్ ఖండతరాలు పాకుతుంటే ఓర్వలేకే కేసులు. కేటీఆర్ విదేశాల్లో జరిగే కార్యక్రమాలకు వెళ్ళకుండా చేయాలనే నోటీసుల కుట్ర. నోటీసుల పేరుతో కాంగ్రెస్ చిల్లర వేషాలు వేస్తుందని అన్నారు.
అన్ని రంగాల్లో విఫలమై కాంగ్రెస్ నవ్వుల పాలౌతోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల శాపనార్థాలు వింటే కాంగ్రెస్ నేతలు గుండె పగిలి చస్తారు. ప్రజల్లో పలుచనైన కాంగ్రెస్ మీడియాలో సెన్సేషన్ కావాలని చూస్తున్నారు. ప్రతిపక్షాల పై కేసులు మాని రైతు సమస్యలు , తెలంగాణ నీటి హక్కుల దోపిడీ పై దృష్టి పెట్టాలి. కాంగ్రెస్ చేష్టలతో త్వరలో ప్రజల్లో తిరుగుబాటు ఖాయం. కాంగ్రెస్ పీడను ఎప్పుడు వదిలించుకోవాలని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.
సిరిసిల్లలో కేటీఆర్ క్యాంప్ పై దాడి చేయడం చిల్లర పని. ప్రోటోకాల్ పని అధికారులు చూస్తారు కేటీఆర్ కి ఎం పని. సీఎం ఫోటోల పేరుతో హింసకు పాల్పడాలని చూశారు. కేసీఆర్ సైన్యాన్ని బయపెట్టడం ఎవరి తరం కాదు. మీ నాయకులనే ముప్పుతిప్పలు పెట్టి తెలంగాణ తెచ్చినోళ్లం మీరెంత అని అన్నారు.

## వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి

**నరసాపురం: పెన్ పవర్:** పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం వశిష్ట గోదావరి తీరాన యోగ సందడి నెలకొంది అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని గోదావరి తీరాన నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథిగా విచ్చేశారు. పట్టణ ప్రముఖులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని యోగాసనాలు వేసి మెడిటేషన్ చేశారు. అనంతరం ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు నిత్యం వ్యాయాయం వల్ల ఒత్తిడిని అధిగమించి ఒత్తిడిని సైతం చెక్ పెట్టవచ్చున్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేనెల 21వ తేదీన జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం లో జిల్లాలో కనీసం 10 లక్షల మంది యోగలో పాల్గొవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేదాలు పాల్గొన్నారు

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**తిరుమల: పెన్ పవర్:**తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దర్శించుకున్నారు. మంగళ వారం ఉదయం సుప్రభాత సేవలో స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా....ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మహానాడు కావడంతో తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ విజయాన్ని అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

## బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నా

**మేడ్చల్: పెన్ పవర్:**అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారంటూ రామంతాపూర్ ఇందిరా నగర్ లో రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఇంటి వద్ద బాలకృష్ణ నగర్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. తమ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ అభివృద్ధికోసం 72లక్షల రూపాయల పనులు సాక్షన్ అయితే ఆ పనులను స్థానిక బీజేపీ కార్పొరేటర్ అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఇంటి వద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ లోని బాలకృష్ణ నగర్ కు డ్రైనేజీ లైన్ లేనందున స్థానిక కార్పొరేటర్ నుండి మొదలు సీఎం, పీఎం, రాష్ట్రపతి వరకు సమస్యను తీసుకెళ్ళమని, సమస్యను గుర్తించి 72లక్షల పనులు సాంక్షన్ అయ్యాయి. కానీ స్థానిక బీజేపీ కార్పొరేటర్ ఆ పనులను అడ్డుకుంటున్నారని అందుకే కార్పొరేటర్ ఇంటి వద్ద నిరసనకు దిగినట్లు వారు తెలిపారు. బీజేపీ యువ మోర్చా నేతలు కూడా బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నాకి దిగారు.. కార్పొరేటర్ గెలుపు కోసం కృషి చేసినందుకు మా అభివృద్ధి పనులను అడ్డుకుంటారా అంటూ ఆ కాలనీవాసులతో పాటు, యువమోర్చా బిజెపి నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు..

# జైల్లో ఖైదీలు... భార్యలతో పిక్నిక్...

**జైపూర, మే 27, పెన్ పవర్:** రాజస్థాన్‌లోని జైపూర్ సెంట్రల్ జైలులోని రఫిక్ బక్రి, భన్వర్ లాల్, అంకిత్ బన్సాల్, కరణ్ గుప్తా అనే ఐదుగురు ఖైదీలు రెగ్యులర్‌గా జరిగే హాస్పిటల్ విజిట్ పేరుతో పిక్నిక్ వెళ్లారు. బ్రేక్ టైంలో వాళ్లు హెూటళ్లకు సైతం వెళ్లారు. భార్యలు, గర్ల్‌ఫ్రెండ్స్‌తో చెట్టాపట్టాల్ వేసుకుని పోహ బ్రేక్ ఫాస్ట్ కూడా చేశారు. ఎస్ఎంఎస్ ఆస్పత్రికి వెళ్లేందుకు మెడికల్ చెకప్ అప్రూవల్ తీసుకున్న ఆ నలుగురు ఆ తర్వాత జైలు అధికారులతో కుమ్మక్కై సిటీ అంతా చక్కర్లు కొట్టారు. సాయంత్రం 5.30 నిమిషాల వరకు ఖైదీల్లో ఒక్కరు కూడా జైలుకు తిరిగి రాలేదు. కేవలం ఒకే ఒక్క ఖైదీ మాత్రమే చెప్పినట్లు జైలుకు వచ్చాడు. ఇలా కొన్ని గంటలు బయట స్వేచ్ఛగా తిరిగేందుకు సదరు ఖైదీలు కానిస్టేబుళ్లకు ఒక్కొక్కరికి రూ.5 వేల చొప్పున లంచం కూడా ఇచ్చినట్లు వెలుగులోకి వచ్చింది.దీంతో రంగంలోకి దిగిన అధికారులు ఐదుగురు కానిస్టేబుళ్లు, నలుగురు ఖైదీలు, నలుగురు బంధువులు సహా మొత్తం 13 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరిలో రఫిక్ భార్య నార్కోటిక్స్ మత్తు పదార్థాలతో పోలీసులకు అడ్డంగా దొరికింది. ఎన్డీపీఎస్ చట్టం కింద ఆమెపై కేసు బుక్ చేశారు. అంకిత్, కరణ్ ఎయిర్‌పోర్టు వద్ద ఉన్న ఓ హెూటల్‌లో దొరికారు. వాళ్లు బ్రేక్‌ఫాస్ట్‌గా పోహ తీసుకున్నారు. అంకిత్ గర్ల్‌ఫ్రెండ్ హెూటల్‌లో రూమ్ బుక్ చేసినట్లు సమాచారం. హెూటల్ వద్ద కరణ్ బంధువు మరొకరు 45 వేల నగదుతో దొరికాడు. అనేక మంది ఖైదీల ఐడీ కార్డులు అతడి వద్ద గుర్తించారు.ఖైదీల పిక్‌నిక్‌కు రూ.25 వేలు ఖర్చయ్యాయని, ఓ మధ్యవర్తి వారికి కావల్సిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు సీనియర్ అధికారి తెలిపారు. జైలు లోపల నుండే ఓ దోపిడీ దొంగ ఈ వ్యవహారానికి పథకం పన్నినట్లు జైలు వర్గాలు తెలిపాయి. జైపూర్ సెంట్రల్ జైలులో ఖైదీలు దొంగచాటుగా ఫోన్లు వాడుతున్నారని, ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ సహా పలువురు వీఐపీలకు జైల నుంచి 200కిపైగా ఫోన్ కాల్స్ చేసి, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు గుర్తించామన్నారు. సవాయి మాన్ సింగ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశామని, జైపూర్ సెంట్రల్ జైలులో అవకతవకపై దర్యాప్తు, సోదాలు ప్రారంభించామని పోలీసులు తెలిపారు.

# కడప మహానాడులో అతిధులను పలకరించనున్న గోదావరి ఆవకాయ ఘాటు

**కడప: పెన్ పవర్:** కడప టీడీపీ మహానాడు లో గోదావరి ఆవకాయ అతిధులను పలకరించాయి. ఇందుకోసం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ట్రక్కుల్లో కడపకు వేలాది పచ్చడి మామిడికాయలు తరలివెళ్లాయి. కొత్త అవకాయను సిద్ధం చేయటానికి మామిడి ముక్కలు కొట్టే వారిని, పచ్చడి పెట్టే వారిని సైతం ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేసి దెందులూరు నుంచి కడపకు దెందులూరు ఎమ్మెల్యే తీసుకువెళ్లారు. మహానాడు శిబిరం వద్ద ప్రారంభమైన కొత్త అవకాయ వంటకం ఏర్పాట్లను చింతమనేని స్వయంగా పర్యవేక్షించారు. కొత్త ఆవకాయ వంటకంలో చింతమనేని తో పాటు తాము సైతం అంటూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి శ్రీ రాధాకృష్ణ చేయి కలిపారు. తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమంలో పాల్గొనే కార్యకర్తలకు, అతిథులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, వంటకాల తయారీ, నాణ్యత, వడ్డింపు అంశాలను పర్యవేక్షించే భోజనాల నిర్వహణ కమిటీలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు పార్టీ అధిష్ఠానం బాధ్యతలు అప్పగించింది.

# ఆధార్ ఈ-సిగ్నేచర్ సిస్టమ్

**నల్గోండ, మే 27, పెన్ పవర్:** తెలంగాణలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. తాజాగా మరో కొత్త విధానాన్ని ప్రవేశపెట్టాలని నిర్ణయించింది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఆధార్–ఈ సంతకం విధానం అమలు చేయనుంది. తొలుత ఆర్మూర్, కూసుమంచి కార్యాలయాల్లో ఆధార్ –ఈ సంతకం అమలు కానుంది.అవినీతిరహితంగా, పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో.. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని అమలు చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో ఆధార్ –ఈ సంతకం విధానాన్ని కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని.. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశివంచారు. ఈ ఆధార్–ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని వివరించారు సచివాలయంలోని తన కార్యాలయంలో.. స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి.. స్లాట్ బుకింగ్ విధానం, పనిభారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. స్లాట్ బుకింగ్‌తోపాటు.. రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా.. ఆధార్–ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని చెప్పారు. ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని వెల్లడించారురాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో.. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పొంగులేటి అధికారులకు సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ఆర్‌వోలను నియమించారు. అవినీతి లేకుండా.. ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ.. ప్రభుత్వ పేరు ప్రతిష్ఠలు పెంచే విధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలని శ్రీనివాస రెడ్డి సూచించారురిజిస్ట్రేషన్ల వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం.. స్లాట్ బుకింగ్ విధానం తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఇప్పటికే 47 చోట్ల విజయవంతంగా అమలు కావటంతో... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కార్యాలయాల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. ప్రయోగాత్మకంగా మొదటి దశలో ఏప్రిల్ 10వ తేదీన 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మంచి ఫలితాలు రావడంతో మే 12వ తేదీ నుంచి 25 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అమలు చేశారు. ఈ రెండు విడతలు కలిపి.. 47 చోట్ల అమలు చేసిన విధానం విజయవంతమైందని మంత్రి పొంగులేటి వివరించారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**తిరుమల: పెన్ పవర్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దర్శించుకున్నారు. మంగళ వారం ఉదయం సుప్రభాత సేవలో స్వామివారిని దర్శించుకుని మ్రొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా%ॐ%.ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రాలతో సత్కరించారు. దర్శనానంతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి మహానాడు కావడంతో తెలుగుదేశం కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని భారీ విజయాన్ని అందించాలని స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు.

# బీజేపీ కార్పోరేటర్ ఇంటి ముందు ధర్నా

**మేడ్చల్: పెన్ పవర్:** అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారంటూ రామంతాపూర్ ఇందిరా నగర్ లో రామంతాపూర్ కార్పొరేటర్ శ్రీవాణి వెంకట్ రావు ఇంటి వద్ద బాలకృష్ణ నగర్ కాలనీ వాసులు నిరసనకు దిగారు. తమ కాలనీలో డ్రైనేజీ పైప్ లైన్ అభివృద్ధికోసం 72లక్షల రూపాయల పనులు సాక్షన్ అయితే ఆ పనులను స్థానిక బీజేపీ కార్పొరేటర్ అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ ఇంటి వద్ద ధర్నా చేసారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ రామంతాపూర్ డివిజన్ లోని బాలకృష్ణ నగర్ కు డ్రైనేజీ లైన్ లేనందున స్థానిక కార్పొరేటర్ నుండి మొదలు సీఎం, పీఎం, రాష్ట్రపతి వరకు సమస్యను తీసుకెళ్ళమని, సమస్యను గుర్తించి 72లక్షల పనులు సాంక్షన్ అయ్యాయి. కానీ స్థానిక బీజేపీ కార్పొరేటర్ ఆ పనులను అడ్డుకుంటున్నారని అందుకే కార్పొరేటర్ ఇంటి వద్ద నిరసనకు దిగినట్లు వారు తెలిపారు. బీజేపీ యువ మోర్చా నేతలు కూడా బీజేపీ కార్పొరేటర్ ఇంటి ముందు ధర్నాకి దిగారు.. కార్పొరేటర్ గెలుపు కోసం కృషి చేసినందుకు మా అభివృద్ధి పనులను అడ్డుకుంటారా అంటూ ఆ కాలనీవాసులతో పాటు, యువమోర్చా బిజెపి నాయకుడు మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు..

# నాలుగు మృతదేహాలు లభ్యం.. కొనసాగుతున్న గాలింపులు అంబేద్కర్ కోనసీమ

**హైదరాబాద్ పెన్ పవర్:** ముమ్మిడివరం (మం) కమినిలంక వద్ద సోమవారం న్న గోదావరిలో గల్లంతైన 8 మంది యువకుల్లో మరో ముగ్గురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. ఇప్పటివరకు నలుగురు మృతదేహాలు వెలికితీసారు. మంగళవారం ఉదయం రాజేష్, తర్వాత మహేష్ , క్రాంతి, పాల్ నలుగురి మృతదేహాలు లభ్యం అయ్యాయి. మిగిలిన నలుగురి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, పోలీసులు, స్థానికులు ముమ్మరంగా గాలిస్తున్నారు.

# ప్రభాకర్‌రావుకు షాక్ ఇచ్చిన అమెరికా

**హైదరాబాద్ మే 27, పెన్ పవర్:**



తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) మాజీ చీఫ్ టి. ప్రభాకర్ రావుకు అమెరికాలో ఊహించని షాక్ తగిలింది. రాజకీయ శరణార్థిగా గుర్తించాలని 2024, నవంబర్ 29న ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను అమెరికా ప్రభుత్వం తోసిపుచ్చింది. తెలంగాణ ప్రభుత్వం తనపై రాజకీయ కక్షతో కేసు నమోదు చేసిందని, తనకు ఆశ్రయం కల్పించాలని ప్రభాకర్‌రావు వాదించినప్పటికీ, అమెరికా అధికారులు ఈ అభ్యర్థనను నిరాకరించారు. ఈ నిర్ణయంతో, అమెరికాలో చట్టబద్ధంగా నివసించే అవకాశాన్ని కోల్పోయిన ప్రభాకర్‌రావు, డిపోర్టేషన్ భయంతో ఉన్నారు. ఆయన పాస్‌పోర్టును భారత ప్రభుత్వం రద్దు చేయడంతో, అమెరికాలో ఆయన చట్టవిరుద్ధ స్థితిలో ఉన్నారు.తెలంగాణలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రభుత్వ హయాంలో 2018%–%2023 మధ్య జరిగిన ఫోన్ ట్యాపింగ్ కేసు సంచలనం సృష్టించింది. ప్రభాకర్ రావు నేతృత్వంలోని ఎస్ఐబీ, విపక్ష నాయకులు, వ్యాపారవేత్తలు, జర్నలిస్టులు, ఉన్నతాధికారులు, న్యాయమూర్తుల ఫోన్ కాల్‌లను అనధికారికంగా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కార్యకలాపాలు బీఆర్ఎస్ ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు కల్పించేందుకు జరిగినట్లు తెలంగాణ పోలీసులు ఆరోపిస్తున్నారు. 2023 డిసెంబర్‌లో బీఆర్ఎస్ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో సేకరించిన డేటాను నాశనం చేసేందుకు 42 హార్డ్ డ్రైవ్‌లను ధ్వంసం చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో డీఎస్పీ డి. ప్రణీత్ రావు, అదనపు ఎస్పీలు ఎన్. భుజంగ రావు, ఎం. తిరుపతన్న, మాజీ డీసీపీ పి.రాధాకిషన్ రావు, ఒక మీడియా ఎగ్జిక్యూటివ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.2024 మార్చి 11న అమెరికాకు పారిపోయినట్లు పోలీసులు నమ్ముతున్నారు. ఆయనపై ఇంటర్‌పోల్ 2024 మార్చి 10న రెడ్ కార్నర్ నోటీసు జారీ చేసింది, దీని అమలును అమెరికా హెూమ్‌ల్యాండ్ సెక్యూరిటీ ఏజెన్సీ వేగవంతం చేస్తోంది. తెలంగాణ పోలీసులు అమెరికా ఎంబసీ సహాయంతో ఆయన డిపోర్టేషన్ కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. ప్రభాకర్ రావు పాస్‌పోర్టు రద్దు కావడంతో, ఆయన అమెరికాలో చట్టవిరుద్ధంగా ఉన్నారని, ఇది డిపోర్టేషన్ ప్రక్రియను సులభతరం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు. అమెరికా అధికారులకు తెలంగాణ పోలీసులు ఈ కేసు వివరాలతో కూడిన నివేదికను సమర్పించారు, దీనిలో ఆయనపై ఉన్న ఆరోపణలు, ఆధారాలు వివరించారు.ప్రభాకర్ రావు 2025 జూన్ 20 నాటికి నాంపల్లి కోర్టులో హాజరు కావాలని తెలంగాణ కోర్టు ఆదేశించింది. ఒకవేళ ఆయన హాజరు కాకపోతే, ఆయనను ప్రకటిత నేరస్థుడిగా పరిగణించే అవకాశం ఉంది, దీని ఫలితంగా ఆయన ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశం ఉంది. ఈ హెచ్చరికను ఆయన ఇంటి తలుపుపై అతికించినట్లు పోలీసులు తెలిపారు. గతంలో, ప్రభాకర్ రావు తెలంగాణ హైకోర్టులో అరెస్టు నుంచి రక్షణ కోసం దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించింది, దీని తర్వాత ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన అరెస్టు అనివార్యమని ప్రభుత్వ న్యాయవాదులు వాదించారు, ఎందుకంటే ఆయన విచారణ ఈ కేసు లోతులను వెలికితీసేందుకు కీలకం.తెలంగాణలో రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది, ఎందుకంటే ఇది మాజీ బీఆర్ఎస్ ప్రభుత్వంలో అధికార దుర్వినియోగ ఆరోపణలను లేవనెత్తింది. ప్రభాకర్ రావు తనపై రాజకీయ కక్షతో కేసు నమోదైందని వాదిస్తున్నప్పటికీ, పోలీసులు ఆయన నేతృత్వంలో జరిగిన అక్రమ సర్వైలెన్స్‌కు సంబంధించిన ఆధారాలను సేకరించారు. ఈ కేసులో అరెస్టయిన ఇతర అధికారుల వాంగ్మూలాలు ప్రభాకర్ రావు ప్రమేయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అమెరికా ఆశ్రయ దరఖాస్తు తిరస్కరణ, పాస్‌పోర్టు రద్దు ఆయన ఎదుర్కొంటున్న చట్టపరమైన ఒత్తిడిని మరింత పెంచాయి. అంతర్జాతీయ సహకారంతో ఆయనను భారత్‌కు తీసుకురావడం విజయవంతమైతే, ఈ కేసు తెలంగాణ రాజకీయాలపై గణనీయమైన ప్రభావం చూపవచ్చు.

# అడివి శేష్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ 'డకాయిట్' ఫైర్ గ్లింప్స్ తెలుగు, హిందీలో రిలీజ్- డిసెంబర్ 25, 2025న క్రిస్మస్ కి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్

**హైదరాబాద్ పెన్ పవర్:** అడివి శేష్ హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ థ్రిల్లర్ డకాయిట్ ఫైర్ గ్లింప్స్ తెలుగ, హిందీలో రిలీజ్ అయ్యింది. ఇంటెన్స్ యాక్షన్, స్టైలిష్ విజువల్స్ తో ఫైర్ గ్లింప్స్ అదిరిపోయింది. శేష్, మృణాల్ ఠాకూర్ మధ్య ఉద్రిక్త క్షణంలో గ్లింప్స్ ప్రారంభమౌతోంది. సానుభూతితో నిండిన వాయిస్ లో శేష్ ఆమెను "జూలియట్" అని పిలుస్తాడు, అందరూ ఆమెకు అన్యాయం చేశారని చెబుతాడు. కానీ వెంటనే అతని వాయిస్ మారుతుంది. నేను నిన్ను మోసగించడానికి రాలేదు, అంతకంటే ఎక్కువ చేస్తా అని మిస్టీరియస్ స్మైల్ తో శేష్ చెప్పే డైలాగ్ అదిరిపోయింది. నెక్స్ట్ ఎపిసోడ్, ఖైదీ యూనిఫాం లో జైలు వ్యాన్ లో వున్న శేష్ కూల్ గా తన నోటి నుండి ఒక కీని బయటకు తెస్తాడు. తర్వాత ఓ రైలు వ్యాన్ మీదుగా దూసుకెళ్తుంది. చివరి సన్నివేశంలో, మృణాల్ అతని పక్కన కూర్చుంటుంది, శేష్ ఫైరింగ్ చేస్తాడు. ప్రేమ, ప్రతీకారం, మోసంతో నిండిన ఓ గొప్ప కథకు ఇది నాంది.విజువల్ గా డకాయిట్ ఫైర్ గ్లింప్స్ కొత్త బెంచ్‌మార్క్‌ను సెట్ చేసింది. అడివి శేష్ ఇంటెన్స్ అండ్ రగ్గడ్ పాత్ర కోసం పూర్తిగా మేకోవర్ అయ్యారు. మదనపల్లె యాసలో అదరగొట్టాడు. అతని వాయిస్ మాడ్యులేషన్, ఎక్స్ ప్రెషన్స్ అద్భుతంగా వున్నాయి. హిందీ వెర్షన్‌కు కూడా తనే డబ్బింగ్ చెప్పారు. అది అద్భుతంగా వచ్చింది.మృణాల్ ఠాకూర్ స్ట్రాంగ్ క్యారెక్టర్ లో కనిపించింది. ఆమె పాత్ర వెనక కథ చాలా ఆసక్తి కలిగిస్తుంది. అనురాగ్ కశ్యప్ ప్రజెన్స్ ఇంపాక్ట్ ఫుల్ గా వుంది.దర్శకుడు షానియల్ డియో విజువల్ ప్రజెంటేషన్ అదరగొట్టాడు. టీజర్ సినిమా స్కేల్ ఎంత బిగ్గర్ గా వుంటుందో తెలియజేసింది. భీమ్స్ సిసిరోలియో నేపథ్య సంగీతం ఎమోషన్ ని మరింత ఎలివేట్ చేసింది.సుప్రియా యార్లగడ్డ నిర్మాతగా, అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సునీల్ నారంగ్ సహ నిర్మాతగా వ్యవహరించిన డకాయిట్ గొప్ప థియేటర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోందని 'ఫైర్' గ్లింప్స్ ప్రామిస్ చేస్తోంది.

ఈ చిత్రం ఈ క్రిస్మస్, డిసెంబర్ 25న గ్రాండ్ థియేట్రికల్ విడుదల కానుంది. ఈ హాలిడే బాక్సాఫీస్ ను షేక్ చేస్తోందని చెప్పడం ఎలాంటి సందేహం లేదు. శేష్‌కు ఇది తొలి హాలిడే రిలీజ్ కావడం విశేషం.



# పార్టీకి తలనొప్పిగా మారిన లాలు కొడుకు

**పాట్నా, మే 27 పెన్ పవర్:**

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ తన పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్‌ను పార్టీ నుంచి అలాగే కుటుంబం నుంచి కూడా బహిష్కరించారు. ఆయనపై ఇంత కఠిన నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటో ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.. నిజానికి, తేజ్ ప్రతాప్ యాదవ్ తన ప్రత్యేకమైన వేశధారణ, పూజా ఆచారాలు, వివాదాస్పద వ్యాఖ్యలపై బిహార్ మీడియాలో తరచు నిలుస్తుంటారు. కొంతకాలం క్రితం ఈ సంవత్సరం హెూలీ రోజున, తేజ్ ప్రతాప్ యాదవ్ తన బాడీగార్డ్‌ను హెూలీ మిలన్ సందర్భంగా యూనిఫాంలో డ్యాన్స్ చేయమని ఆదేశించడం తీవ్ర వివాదాస్పదమైంది. ఈ అంశం బిహార్ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించింది.ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సీనియర్ సహాయకుడు జగదానంద్ సింగ్‌తో తేజ్ ప్రతాప్‌కు విభేదాలు ఉన్నట్లు సమాచారం. నిజానికి నాలుగు సంవత్సరాల క్రితం తేజ్ ప్రతాప్ యాదవ్ రాష్ట్రీయ జనతాదళ్ ప్రముఖ నాయకుడు, బీహార్ రాష్ట్ర అధ్యక్షుడు జగదానంద్ సింగ్‌కు వ్యతిరేకంగా మాట్లాడారు. జగన్నాథ్ సింగ్ కు వ్యతిరేకంగా ఆయన బహిరంగంగా తన స్వరాన్ని పెంచడమే కాకుండా, జగదానంద్ సింగ్ తో ఆయనకున్న శత్రుత్వం ఆర్జేడీ అగ్ర నాయకత్వాన్ని కూడా చేరేంతగా పెరిగింది. తేజ్ ప్రతాప్ యాదవ్ మద్దతుదారుడు ఆకాశ్ యాదవ్‌ను జగదానంద్ సింగ్ విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తొలగించి, గగన్ యాదవ్‌ను విద్యార్థి ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడిగా చేసినప్పుడు వాస్తవానికి ఈ మొత్తం విషయం వెలుగులోకి వచ్చింది. గగన్ యాదవ్‌ను తేజస్వి యాదవ్ మద్దతుదారుగా పరిగణించేవారు.రెండేళ్ల క్రితం బీహార్‌లో మహా కూటమి ప్రభుత్వం ఉన్నప్పుడు, తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణం, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రిగా ఉన్నారు. అప్పుడు అతను నరేంద్ర మోదీని దేశద్రోహి అని విమర్శించారు. ప్రతిపక్ష ఇండియా అలయన్స్ నాయకులను ప్రధాని మోదీ అహంకారి అని విమర్శించినప్పుడు ఆయన కౌంటర్‌గా ఆ వ్యాఖ్య చేశాడు. ఈ విషయంపై తేజ్ ప్రతాప్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. ఆయన ఒక దేశద్రోహి అని అన్నారు. అప్పుడు బిజెపి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు వ్యతిరేకంగా గట్టి నిరసనలు తెలిపింది.2017లో తేజ్ ప్రతాప్ యాదవ్ ప్రధాని మోదీ గురించి అలాంటి ప్రకటన చేయడంపై సర్వత్రా చర్చ జరిగింది. వాస్తవానికి, 2017లో కేంద్ర ప్రభుత్వం ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు ఉన్న



%% ప్లస్ భద్రతను తొలగించింది. దీని కారణంగా మొత్తం రాష్ట్రంలో రాజకీయ వివాదం తలెత్తింది. ఈ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూనే తేజ్ ప్రతాప్ యాదవ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. లాలూ జీ హత్యకు కుట్ర పన్నడంలో భాగంగానే ఆయనకు భద్రత తొలగించారంటూ తేజ్ ప్రతాప్ ఆరోపించారు.గత సంవత్సరం తేజ్ ప్రతాప్ యాదవ్ తన సొంత పార్టీ ఎమ్మెల్యే ముఖేష్ రోషన్‌కు షాకిచ్చారు. నిజానికి గత ఏడాది డిసెంబర్ నెలలో తేజ్ ప్రతాప్ యాదవ్, ముఖేష్ రోషన్ ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న అసెంబ్లీ స్థానం నుండి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆయన ప్రకటనతో ముఖేష్ రోషన్ ఏకంగా మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్నారు. పార్టీ మనల్ని పొలాలు దున్నమని చెబితే, మనం వెళ్లి పొలాలు దున్నుతామని కూడా ఆయన అన్నారు. తేజ్ ప్రతాప్ యాదవ్ డిసెంబర్‌లో మహువా అసెంబ్లీ నియోజకవర్గ పర్యటనకు వెళ్లారు. అక్కడ మీడియా తేజ్ ప్రతాప్ యాదవ్‌ను మహువా నుంచి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తారా అని అడిగారు. దీని తర్వాత, తేజ్ ప్రతాప్ యాదవ్ తాను గతంలో మహువా నుండి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు, కొంత పని చేశానని చెప్పాడు. ఇక్కడి ప్రజలు కోరుకుంటే, నేను కచ్చితంగా ఎన్నికల్లో పోటీ చేసి మళ్ళీ మహువాలో పని చేస్తాను అని ప్రకటించారు. ఈ ప్రకటన తర్వాత ముఖేష్ రోషన్ ఏడుస్తున్న వీడియో వైరల్ అయింది.వివాహమైన కొన్ని నెలలకే తన భార్య ఐశ్వర్య రాయ్ పై విడాకుల పిటిషన్ దాఖలు చేయడం ద్వారా తేజ్ ప్రతాప్ యాదవ్ లాలూ కుటుంబానికి చాలా అసౌకర్య పరిస్థితిని సృష్టించారు. తేజ్ ప్రతాప్ యాదవ్ 2018 మేలో ఐశ్వర్య రాయ్‌ను వివాహం చేసుకున్నారు. వివాహం జరిగిన కొన్ని నెలల తర్వాత అంటే నవంబర్ 2018లో తేజ్ ప్రతాప్ తన భార్య నుండి విడాకులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ విషయం లాలూ కుటుంబానికి సంబంధించినది కాబట్టి దీనిని మీడియాలో రచ్చ రచ్చ అయింది. ఇలా మొత్తంగా పార్టీతో పాటు కుటుంబానికి కూడా పెద్ద తలనొప్పిగా మారిన తేజ్ ప్రతాప్ యాదవ్‌ను లాలూ ప్రసాద్ యాదవ్ పార్టీ నుంచి బహిష్కరించినట్లు సమాచారం.

# గ్రౌండ్ లెవల్ లో అనుకున్నంత ఈజీ కాదా

**అనంతపురం, మే 28, పెన్ పవర్:** జేసీ ప్రభాకర్ రెడ్డి సీనియర్ నేత. ఆయన ప్రతి మాట ఆవేశంతో మాట్లాడినప్పటికీ అందులో ఏదో ఒక అర్థం ఉంటుందంటారు. అలాంటి జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు కూటమి పార్టీల్లో కొంత ఆలోచనలో పడేశాయి. ఇంకా కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కాకముందే జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా అనేశారంటి? అన్న కామెంట్స్ మొదలయ్యాయి. జేసీ ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు క్షేత్రస్థాయిలో పరిస్థితులకు అద్దం పడుతున్నాయని కొందరు అంటుంటే.. ఏడాదిలోనే ఆయన అలా ఎలా చెప్పేస్తారంటూ మరికొందరు జేసీ వ్యాఖ్యలను కొట్టిపారేస్తున్నారు. జేసీ ఏ సందర్భంలో ఆ వ్యాఖ్యలు చేశారో తమకు తెలియదని అప్పటికే జనం పల్స్ ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ఒక సమావేశంలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో చాలా తీవ్రమైన పోటీ ఎదుర్కొనాల్సి ఉంటుందని అన్నారు. అయితే ఆయన ఒక్క తాడిపత్రి నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకుని ఆ వ్యాఖ్యలు చేయలేదట. మొత్తం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పరిస్థితిపై ఆయన తెలుసుకుని అలా మాట్లాడారని కొందరు టీడీపీ నేతలే చెబుతున్నారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వం పట్ల ఎన్నికలకు ముందున్న సానుకూలత ఇప్పుడు లేదని అర్థం వచ్చేలా ఆయన మాట్లాడారు. గత ఎన్నికల్లో కూటమికి 164 అసెంబ్లీ స్థానాలు వచ్చాయి. వైసీపీ కేవలం రాష్ట్రంలో పదకొండు ఎమ్మెల్యే స్థానాలకే పరిమితమయింది. అయితే ఈసారి గట్టి పోటీ ఉంటుందని చెప్పడం అంటే జేసీ క్యాలిక్యులేషన్ ఏంటి అన్న దానిపై కూటమి పార్టీల్లో చర్చ జరుగుతుంది.కూటమి ప్రభుత్వం ఏడాది గడుస్తుంది. జూన్ 12వ తేదీ నాటికి ఏడాది పూర్తవుతుంది. ఇప్పటికే కూటమి ప్రభుత్వం పింఛను నాలుగువేల రూపాయలకు పెంచింది. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించింది. మిగిలిన హామీలను అమలుపర్చడానికి వరసగా జూన్ పన్నెండోతేదీ నుంచి క్యాలెండర్ విడుదల చేస్తామని, నెలకు ఒక హామీని అమలు చేస్తామని ప్రభుత్వం తెలిపింది. వచ్చే నెలలో రెండు ప్రతిష్టాత్మకమైన అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలు ప్రారంభం కానున్నాయి. ఆగస్టు పదిహేనో తేదీ నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవలే బహిరంగంగా ప్రకటించారు. డేట్ కూడా చెప్పారు కాబట్టి ఇది ఖచ్చితంగా నాడు అమలు చేయాల్సిందే. ఈ సమయంలో మరో నాలుగేళ్ల పాలన ఉన్న సమయంలోనే జేసీ ప్రభాకర్ రెడ్డి అలాంటి వ్యాఖ్యలు చేయడం అంటే కూటమి ప్రభుత్వ తీరును తప్పుపట్టడమేనని కొందరు అభిప్రాయపడుతున్నారు. ఏడాది లో హామీలో అమలు పర్చలేదని కొంత అసంతృప్తి ఉన్నా, అవి అమలయ్యాక పరిస్థితుల్లో మార్పు వస్తుందని ఎక్కువ మంది అభిప్రాయపడుతున్నారు. మరొక వైపు కూటమి నేతల మధ్య కీచులాటలు, తలెత్తిన విభేదాలు, టీడీపీలో నెలకొన్న ఆధిపత్య పోరు వంటి అంశాలను చూసి జేసీ ప్రభాకర్ రెడ్డి ఇలా వ్యాఖ్యానించి ఉంటారని మరికొందరు అంటున్నారు. మొత్తం మీద జేసీ ప్రభాకర్ రెడ్డి వచ్చే ఎన్నికల్లో పోటీ కష్టంగా ఉందని చెప్పి కూటమి పార్టీలను ఇరకాటంలో పడేసినట్లేనని పలువురు కామెంట్ చేస్తున్నారు.

# కర్నూలు జిల్లాలో వజ్రాల వేట, రైతుకు దొరికిన రూ.30లక్షల వజ్రం

**కర్నూలు, మే 28, పెన్ పవర్:** తొలకరి వర్షాలు కురవగానే కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల వేట మొదలవుతుంది. ఈ ఏడాది వానలు ముందే పలకరించడంతో కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకులాట మొదలు పెట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తికి రూ.30లక్షల విలువైన వజ్రం దొరికినట్టు విస్తృతంగా ప్రచారం జరిగింది.తొలకరి వర్షాలు కురుస్తుండటంతో కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరిలో వజ్రాల వేట ప్రారంభమైంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల ప్రజలు ఇక్కడికి వచ్చి పొలాల్లో వజ్రాల కోసం వెతుకుతున్నారు. చిన్న వజ్రం దొరికినా తమ జీవితాలు మారిపోతాయనే ఆశతో పొలాలను జల్లెడ పడుతున్నారు. తుగ్గలితో పాటు పరిసర ప్రాంతాల్లో వజ్రాల కోసం వెదుకుతున్న వారితో సందడిగా మారింది.తొలకరి ప్రారంభం కావడంతో కర్నూలు జిల్లా పొలాల్లో వజ్రాల వెదుకులాట మొదలైంది. ఈ క్రమంలో వజ్రాలను వెదుకుతున్న వారిలో ఒకరికి అదృష్టం వరించినట్టు ప్రచారం జరిగింది. కర్నూలు జిల్లా మద్దికెర మండలంలోని పెరవలి కొల్లాపూర్ లక్ష్మీదేవి ఆలయం ప్రాంతంలో ఆదివారం ఒకరికి ఖరీదైన వజ్రం లభించినట్టు తెలుస్తోంద రంగు రాళ్లను వెదుకుతున్న క్రమంలో రూ.30 లక్షల విలువ చేసే వజ్రం దొరికినట్లు సమాచారం అందడంతో గ్రామానికి చెందిన ఒక వ్యాపారి పొలం వద్దకే వెళ్లి వజ్రాన్ని కొనుగోలు చేశారు. అప్పటికే ఆ సమాచారం ఊరంతా తెలిసిపోయింది. వజ్రం కొనుగోలు గురించి పోలీసులు, రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో దర్యాప్తు చేస్తున్నారు.పెరవలికి చెందిన ఓ రైతుకు ఆదివారం వజ్రం లభిం చగా రూ. లక్షన్నర రుపాయలు చెల్లించి ఓ వ్యాపారి కొనుగోలు చేశాడు. ఏటా వర్షాలు మొదలైన సమయంలో పొలాల్లో వజ్రాల అన్వేషణకు పెద్ద సంఖ్యలో స్థానికులు తరలి వస్తారు. అదృష్టం కలిసొస్తే క్షణాల్లో లక్షలు సంపాదించ వచ్చని ఎక్కడెక్కడి నుంచో కర్నూలుకు వస్తుంటారు.ఈ క్రమంలో జొన్నగిరి గ్రామంలో పొలం పనులు చేస్తున్న ఓ వ్యవసాయ కూలికి వజ్రం లభించింది. దానిని స్థానిక వ్యాపారి రూ. 1.50 లక్షలకు కొనుగోలు చేశాడు. జిల్లాలోని జొన్నగిరి, పగిడిరాయి, జి.ఎర్రగుడి, తుగ్గలి, రాంపురం గ్రామాల్లో స్థానికులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి జనం వచ్చి వర్షాకాలం ఎర్ర నేలల్లో వజ్రాన్వేషణ చేస్తుంటారు.ర్నూలు జిల్లాలోని తుగ్గలి, మద్దికెర, జొన్నగిరి, పగిడిరాయి, పెరవలి, మహానంది, మహాదేవపురం ప్రాంతాలకు ఏటా వజ్రాల వేట కోసం జనం తరలి వెళుతుంటారు. తొలకరి వర్షాలకు మట్టి కరిగినప్పుడు వజ్రాలు, విలువైన రంగురాళ్లు బయటపడటం ఎన్నో ఏళ్లుగా జరుగుతోంది. 2021లో ఒక రైతుకు రూ.1.2 కోట్ల విలువైన 30 క్యారట్ల వజ్రం దొరికిందని ప్రచారం జరిగింది. ఖరీదైన రాళ్లను కొనుగోలు చేసే వ్యాపారులు కూడా స్థానికంగా ఉన్నారు.

# సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు

**రాజమండ్రి, మే 28, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు సిల్వర్ స్క్రీన్ పై ట్విస్టుల మీద ట్విస్టులు కనిపిస్తున్నాయి. కామెడీతో పాటు కథ.. సాగతీత.. డైరెక్షన్ ఇలా ఒకటేమిటి.. ఏపీ రాజకీయాల్లో కావాల్సినంత సినిమా కనిపిస్తుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎగ్జిబిటర్లు తీసుకున్న నిర్ణయం ఇప్పుడు రాజకీయంగా హాట్ టాపిక్ గా మారింది. ఎవరైనా సమ్మెకు ఎప్పుడైనా దిగే అవకాశముంది. అయితే అది తమ నేతకు సంబంధించిన సినిమా విడుదలయినప్పుడే ఈ థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకోవడం ఏంటన్న ప్రశ్న మాత్రం ఎవరికీ అర్థం కాకుండా ఉంది. పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు మూవీ వచ్చే నెల 12వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా జూన్ ఒకటోతేదీ నుంచి సమ్మెకు దిగాలని ఎగ్జిబిటర్లు నిర్ణయించారు. నిజానికి థియేటర్లకు నష్టం వస్తున్నది జనాల రాక. జనాలు ఎందుకు వస్తున్నారన్న విషయం మాత్రంపై ఎగ్జిబిటర్లు ఇంత వరకూ దృష్టి పెట్టలేదన్న విమర్శలు కూడా ఉన్నాయి. సినిమాకు వెళితే టిక్కెట్ ధర వందల రూపాయలు ఉండగా, అంతకు మించి చిరుతిండ్ల ధరలు ఉండటం కూడా ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేసిందనే చెప్పాలి. ఎటూ మూడు నెలల్లో ఓటీటీలోకి వస్తుందని భావించి అంత డబ్బును భరించలేక సినిమాను చూసేందుకు థియేటర్లకు కూడా రాలేకపోతున్నారు. పాప్ కార్న్ నాలుగు వందల రూపాయలా? సమోసా రెండు నూట నలభై రూపాయలా? ఈ రేట్లు బయట చూసుకుంటే ఇంత అబ్ నార్మల్ గా ఉన్నప్పటికీ ప్రభుత్వం కానీ, థియేటర్ల యాజమాన్యం కానీ పట్టించుకోవడం లేదు. మరొక వైపు ఇప్పుడు థియేటర్ల ఎగ్జిబిటర్ల నిర్ణయంతో ఇటు జనసేన అటు వైసీపీల మధ్య మాటల యుద్ధం ముదిరింది. ఎగ్జిబిటర్లు తమకున్న సమస్యలను చెప్పుకునే వీలుంది. అలాగే వాటిని పరిష్కరించాల్సింది డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలు. అందుకే వారు తమ ప్లాట్ ఫారంలో చర్చించి నిర్ణయం తీసుకుని ఉండవచ్చు. కేవలం థియేటర్లను మూసివేస్తూ నిర్ణయం తీసుకుంటే పవన్ కల్యాణ్ సినిమాను దెబ్బ కొట్టినంత మాత్రాన నష్టపోయేది థియేటర్ల యజమానులే. ఆ విషయం వారికి కూడా తెలుసు. కానీ ఇది అటు ఇటు తిరిగి రాజకీయ రంగు పులుముకుంది. దీనిపై పవన్ కల్యాణ్ కార్యాలయం స్పందించడంతో మరింత జటిలమయింది. .. తాము వ్యాపారాలు చేసుకునే వారమని, ప్రభుత్వంతో ఏం సంబంధమని ఎగ్జిబిటర్లు ప్రశ్నిస్తున్నారు. కానీ అదే సమయంలో జనసేన నేతలు కూడా గతంలో పవన్ కల్యాణ్ వైసీపీ ప్రభుత్వం హయాంలో తన సినిమా విడుదల చేసిన సమయంలో చేసిన కామెంట్లతో కూడిన వీడియోలను విడుదల చేస్తున్నారు.ముఖ్యమంత్రిని కలవాల్సిన అవసరం ఏముందనినాడు ప్రశ్నించిన పవన్ ఇప్పుడు ముఖ్యమంత్రిని ఎందుకు కలవలేదంటూ సినీ పెద్దలను ప్రశ్నించడం ద్వారా కొంత నాలుక మడత వేశారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇక చర్చలు జరపడానికి తాము సిద్ధమంటూ ప్రభుత్వం ప్రకటించినా ఎగ్జిబిటర్లు మాత్రం తమ సమస్య ప్రభుత్వం వద్ద లేదని, నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్ల వద్దనే ఉందని చెబుతున్నారు. ఈ థియేటర్ల బంద్ మొదలయ్యే అవకాశం పెద్దగా లేకపోయినా ఏపీ రాజకీయాలు మాత్రం ప్రస్తుతం సిల్వర్ స్క్రీన్ చుట్టూనే తిరుగుతున్నాయి.

# కొడాలికి బిగ్ షాక్

**విజయవాడ, మే 28, పెన్ పవర్:** మాజీ మంత్రి కొడాలి నానికి బిగ్ షాక్ తగలనుంది. నేడో, రేపు కొడాలి నాని అరెస్టు కానున్నట్లు తెలుస్తోంది. కేసుకు విచారణకు సహకరించకపోవడం, పారిపోతాడనే కారణంతో ఇప్పటికే కొడాలి నానిపై లుక్ అవుట్ వారెంట్ జారీ చేశారు. అయితే కొడాలి నాని గత కొంత కాలం నుంచి అనారోగ్యం బారిన పడటంతో చికిత్స తీసుకుంటున్నాడు.కొడాలి నానిపై ఇప్పటికే కేసులు ఉన్నాయి. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అలాగే వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. వీటితో పాటు ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించి ఆరోపణలు, టిడ్కో ఇళ్ల పంపిణీ, జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి, విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ ఆరోపణలు ఉన్నాయి. వీటిన్నింటిపై విచారణ జరుగుతోంది.ఇదిలా ఉండగా కొడాలి నాని ఇటీవల హైదరాబాద్ లోని సంధ్య కన్వెన్షన్ లో ఓ వివాహ వేడుకకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అయితే నానికి ఇటీవల హార్ట్ ఆపరేషన్ జరిగింది. దీంతో ఆయన హైదరాబాద్ లో విశ్రాంతి తీసుకుంటున్నారు.నాని ఆరోగ్యం ఇంకా సెట్ కాలేదని మెరుగైన చికిత్స కోసం ఆయన అమెరికా వెళ్లనున్నట్లు వార్తలు కూడా వచ్చాయి. ఈ క్రమంలోనే కృష్ణ జిల్లా ఎస్పీ నానిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. నాని అమెరికా వెళ్లకుండా అడ్డుకునేందుకే ఈ నోటీసులు జారీ అయినట్లు ప్రచారం జరిగింది. మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కొడాలి నానిపై లుకౌట్ నోటీసు జారీ అయ్యింది. ఏపీలో కొడాలి నానిపై ఇప్పటికే అనేక కేసులు నమోదు కావడంతో.. దేశం విడిచి పారిపోతారనే ఊహాగానాలతో ఈ లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు. అయితే లుకౌట్ నోటీసులు జారీ చేసిన రోజే మాజీ మంత్రి కొడాలి నాని ట్విస్ట్ ఇచ్చారు.. ఆయన హైదరాబాద్‌లో ఓ శుభకార్యానికి హాజరై అందరికి షాకిచ్చారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్లో జరిగిన ఒక వేడుకలో కనిపించారు. ఒక వైపు ఏపీ పోలీసులు విదేశాలకు పారిపోకుండా లుకౌట్ నోటీసులు జారీ చేశామని హడావిడి చేస్తుంటే.. కొడాలి నాని మాత్రం హైదరాబాద్‌లో ప్రత్యక్షం కావడం చర్చనీయాంశమైంది. ముంబైలో సర్జరీ తర్వాత కొడాలి నాని బయటకు వచ్చారు. ఈ సర్జరీ తర్వాత ఆయన చాలా సన్నగా అయ్యారు.వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. కేంద్ర హోంశాఖలోని ఇమిగ్రేషన్ విభాగం ఆయనపై %ూజ%



(లుకౌట్ సర్క్యులర్) జారీ చేసింది. ఆయన వైద్యం కోసం విదేశాలకు వెళ్లే అవకాశం ఉండటంతో కృష్ణా జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. కొడాలి నాని అక్రమాలపై విచారణ జరుగుతుండటంతో ఆయన దేశం విడిచి వెళ్లకుండా ఈ చర్యలు తీసుకున్నారు. గుండె సమస్యతో బాధపడుతూ ముంబైలో సర్జరీ చేయించుకోగా.. ఆయన మెరుగైన వైద్యం కోసం అమెరికాకు వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో ముందు జాగ్రత్తగా %ూజ% జారీ చేశారు.. అలాగే ఆయన పాస్‌పోర్ట్ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు.నానిపై ఇప్పటికే కేసులు నమోదైన సంగతి తెలిసిందే. రైతు మోషే కేసు, వాలంటీర్లతో బలవంతంగా రాజీనామా చేయించడం వంటి ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, లోకేష్‌పై సోషల్ మీడియాలో అసభ్యకరంగా మాట్లాడారని కేసులు నమోదయ్యాయి. ఇసుక, మట్టి, భూకబ్జాలకు సంబంధించిన ఆరోపణలు కూడా ఉన్నాయి. టిడ్కో ఇళ్ల పంపిణీలో అవకతవకలు జరిగాయని.. జగనన్న కాలనీలో మెరక పేరుతో రూ.45 కోట్ల అవినీతి జరిగిందని ఆరోపణలు ఉన్నాయి. విద్యుత్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరుగుతోంది.అలాగే 2022లో నిబంధనలకు విరుద్ధంగా గుడివాడలో క్యాసినో నిర్వహించారని ఆరోపణలు ఉన్నాయి. గుడివాడ ఆటోనగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం గోదాము ఖాళీ చేయించారని ఆయనతో పాటు అప్పటి జేసీ మాధవీలత, ఇతరులపై బాధితుడు ఫిర్యాదులు ఉన్నాయి. దీనిపై గుడివాడ రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. భీమేశ్వరస్వామి, వేణుగోపాలస్వామి ఆలయాలకు చెందిన సుమారు 9 ఎకరాల భూమిని కాజేయడానికి ప్రయత్నించారని ఫిర్యాదులు వచ్చాయి. దీనికి సంబంధించిన ఫైలు కనిపించకుండా పోయిందనే ఆరోపణలు వచ్చాయి.. అప్పట్లో ఫిర్యాదు చేసినా కేసు నమోదు చేయలేదట. ఈ క్రమంలో కొడాలి నానిపై లుకౌట్ సర్క్యులర్ జారీ చేశారు.కొడాలి నాని ఇటీవల అనారోగ్య కారణాలతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అయితే గుండెం సంబంధిత సమస్యలు ఉన్నాయని.. మెరుగైన వైద్యం కోసం ముంబైకు ప్రత్యేక విమానంలో తరలించారు. అక్కడ ఏషియన్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రముఖ కార్డియాక్ సర్జన్ డాక్టర్ రమాకాంత్ పాండా కీలకమైన కార్డియాక్ సర్జరీలను చేశారు. కొడాలి నాని ముంబైలోనే కొద్దిరోజులు ఆస్పత్రిలో డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు.. ఆయన కోలుకున్న తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోనే ఉంటున్నారు.

# ఫీజు రీ ఎంబర్స్ మెంట్ పై సర్వే

**విజయవాడ, మే 28, పెన్ పవర్:**
ఏపీ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపులపై సర్వే చేపట్టింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో విద్యార్థులు తమ ఫీజు చెల్లింపు రసీదులు సమర్పించాల్సి ఉంటుంది. గతంలో ఫీజు చెల్లిస్తే ఆ డబ్బులు విద్యార్థి లేదా తల్లి జాయింట్ ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది.విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లింపుపై సర్వే ప్రారంభించింది. కాలేజీల్లో ఫీజు బకాయిలు చెల్లించిన వారు, చెల్లించని వారు తప్పనిసరిగా గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ థంబ్ వేయాల్సి ఉంటుంది. ఫీజు చెల్లిస్తే ఆ రసీదులను సచివాలయాల్లో సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.2023-24 విద్యాసంవత్సరంలో ఒక టర్మ్ ఫీజు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. మిగిలిన టర్మ్ల ఫీజులు విడుదల చేయాల్సి ఉంది. ఐటీఐ, డిగ్రీ, బీటెక్, పాలిటెక్నిక్ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ చేస్తుంది. 2023-24 విద్యాసంవత్సరం విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపుపై ఏపీ ప్రభుత్వం సమాచారం సేకరిస్తుంది.విద్యార్థుల బకాయిల సమస్యను పరిష్కరించేందుకు....గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సమాచారాన్ని సేకరిస్తుంది.

2023-24 విద్యా సంవత్సరానికి కాలేజీలకు ఫీజు చెల్లించిన వారికి నగదు తిరిగి అందించేందుకు సర్వే చేపట్టింది.గతంలో విద్యార్థులు కాలేజీలకు ఫీజు చెల్లించినప్పటికీ తమకు ఎటువంటి రీయింబర్స్మెంట్ రాలేదని వాపోతున్నారు. దీంతో గతంలో ఫీజు చెల్లించిన వారికి తిరిగి పేమెంట్ నేరుగాం విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఫీజు చెల్లించకపోతే....ఆ బకాయిలను కాలేజీ ఖాతాల్లో, ఫీజు చెల్లిస్తే ఆ నగదును విద్యార్థుల లేదా వారి తల్లి ఖాతాల్లో జమ చేయనున్నారు.ఇందుకోసం జ్ఞానభూమి యాప్‌లో ఓ ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. దీంతో పాటు సచివాలయాల్లో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లు, డేటా ప్రాసెసింగ్ సెక్రటరీలు వివరాలు సేకరిస్తున్నారు. విద్యార్థులు లేదా వారి

తల్లులు గ్రామ, వార్డు సచివాలయాన్ని సందర్శించి ఫీజు చెల్లింపు రసీదులు ఉంటే సమర్పించి బయోమెట్రిక్ వేయాలి.విద్యార్థి కాలేజీకి చెల్లింపు ఫీజు వివరాలు, రసీదులు, చెల్లింపు తేదీ... సచివాలయ ఉద్యోగులకు సమర్పించారు. వారు తమ లాగిన్ లో వివరాలు నమోదు చేస్తారు. ఈ వివరాలు సమర్పించిన తర్వాత విద్యార్థి లేదా వారి తల్లి బయోమెట్రిక్ వేసి ప్రక్రియ పూర్తి చేయవచ్చు. ఫీజు రసీదులు లేకపోతే కాలేజీలను సంప్రదించి నకిలీ కాపీలు పొందవచ్చు.రీయింబర్స్మెంట్ సర్వే పూర్తయిన తర్వాత ప్రభుత్వం బకాయిలను సకాలంలో విడుదల చేయనుంది. ఫీజు కట్టేస్తే నగదు విద్యార్థి తల్లి లేదా జాయింట్ అకౌంట్ లో జమ చేస్తారు. ఫీజు చెల్లించకపోతే ఆ బకాయిలు కాలేజీ ఖాతాలో జమ చేస్తారు.

# స్పోర్ట్స్ కోటా లో దొంగాట

**నెల్లూరు, మే 28, పెన్ పవర్:**
క్రీడాకారుల్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోన్న స్పోర్ట్స్ కోటా రిజర్వేషన్లను సొమ్ము చేసుకునేందుకు కొందరు నేతలు, కొన్ని క్రీడా సంఘాలు ప్రయత్నిస్తున్నాయని ఏపీ ఒలింపిక్ అసోసియేషన్ ఆరోపించింది. క్రీడల్లో నకిలీలను తొలగించి.. అసలైన క్రీడాకారులకు న్యాయం చేయాలని, అర్హులకే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు దక్కాలని డిమాండ్ చేస్తున్నారు.ఏపీ మెగా డిఎస్సీ 3శాతం స్పోర్ట్స్ రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ క్రమంలో శాప్ నిబంధనల తీరుపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో డీఎస్సీ క్రీడా కోటా సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వైసీపీ ప్రభుత్వ హయంలో జరిగిన జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై వెంటనే దర్యాప్తు జరగాలని ఏపీవోఏ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం డిమాండ్ చేశారు.మెగా డిఎస్సీలో స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీలో భాగంగా చేపట్టిన సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ఉన్న ప్రాధాన్యతను ఎత్తివేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు అవినీతి అక్రమాలకు దారి తీస్తుందని ఆంధ్రప్రదేశ్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.కె.పురుషోత్తం ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు న్యాయం జరగాలంటే సర్టిఫికెట్‌ల వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాల ప్రతినిధులకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీవోఏ సర్వసభ్య సమావేశం విజయవాడలో జరిగింది.క్రీడల్లో నైపుణ్యం ప్రదర్శించి పతకాలు సాధించిన క్రీడాకారులకు క్రీడా సంఘాలు సర్టిఫికెట్‌లను మంజూరు చేస్తాయని, క్రీడల్లో ప్రవేశించిన కొందరు దొంగలు అసలైన క్రీడాకారులకు కాకుండా క్రీడల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేని వ్యక్తులకు సర్టిఫికెట్‌లను అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారన్నారు.క్రీడల్లో అక్రమాలతో సంవత్సరాల తరబడి కఠోర శిక్షణ తీసుకుని, నిరంతర శ్రమతో సర్టిఫికెట్ సాధించిన అసలైన క్రీడాకారులకు అన్యాయం జరుగుతందన్నారు. ఉద్యోగాల భర్తీ సమయంలో క్రీడాకారులు ధరఖాస్తునకు జతపర్చిన క్రీడా సర్టిఫికెట్ అసలైనదా..?, నకిలీదా..? అనే విషయాన్ని క్రీడా సంఘాలు ధృవీకరించాల్సి ఉండగా అవేమి లేకుండా ఉద్యోగ నియామకాలు చేపట్టడంపై సందేహాలు వ్యక్తం చేశారుడీఎస్సీ స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీల్లో క్రీడా సంఘాలకు ప్రాతినిధ్యం లేదని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడంతో అక్రమాలు జరిగే అవకాశం ఉందని అనుమానం వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌లో క్రీడా సంఘాలకు ప్రాధాన్యత ఉన్న రోజుల్లోనే జూడో పేరుతో నకిలీ సర్టిఫికెట్‌లతో సచివాలయాల్లో, పశుసంవర్ధక శాఖలో ఉద్యోగాలు పొందారని, దానిపై ఇప్పటి వరకు ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని గుర్తు చేశారు.జూడోలో నకిలీ సర్టిఫికెట్‌లతో ఉద్యోగాలు పొందిన వారి వివరాలను సేకరించి, పూర్తి ఆధారాలతో 2024 సెప్టెంబర్ 15వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేశామని, దీనిపై దర్యాప్తు చేయాలని ప్రభుత్వం ఆదేశించినా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ అధికారులు ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, శాప్‌లో ఉన్న కొందరు అధికారులు నకిలీ సర్టిఫికెట్లకు సూత్రధారులని ఆరోపించారు.అసలైన క్రీడాకారులకు అన్యాయం చేస్తూ.., నకిలీలకు, క్రీడా కేటుగాళ్లకు శాప్ కొమ్ము కాస్తున్నారని, జూడో క్రీడ నకిలీ సర్టిఫికెట్‌లపై తిరుపతిలో విజలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు చేశామన్నారు. సర్టిఫికెట్‌ల వాస్తవికతను రుజువు చేసే ఫాం%-%2 లను గుర్తింపు లేని సంఘాలకు క్రీడా సంఘాలకు శాప్ పంచి పెడుతుందని ఆరోపించారు,కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల మంత్రిత్వ శాఖ టాప్%-%9 ప్రయారిటీ జాబితాను రాష్ట్రంలోనూ అమలు చేయాలని, క్రీడల్లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, హాకీ, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్, బాక్సింగ్ క్రీడాకారులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ఆ తరువాత మిగిలిన క్రీడాంశాలకు, ఆ తరువాత కేటగిరి%-%బి క్రీడాంశాలకు అవకావం ఇవ్వాలని డిమాండ్ చేశారు.క్రీడల్లో రాజకీయ జోక్యం తగదని, అన్ని క్రీడా సంఘాల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అయితే ఇటీవల కాలంలో మితిమీరిన రాజకీయ జోక్యంతో క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.రాష్ట్రంలో అసలైన క్రీడాకారులకు న్యాయం చేసి, నకిలీ క్రీడాకారులు, క్రీడా సంఘాలపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి పురుషోత్తం విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో బాక్సింగ్, జూడో, ఫుట్‌బాల్, రెజ్లింగ్, స్క్వాష్, సైక్లింగ్, హ్యాండ్‌బాల్, తైక్వాండో, ఫెన్సింగ్, బాస్కెట్‌బాల్, జిమ్నాస్టిక్, వెయిట్‌లిఫ్టింగ్ క్రీడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## 10 ఏళ్ళ తర్వాత తొలి సారి: తొలి రౌండ్‌లో అజరెంకా 6-0, 6-0తో సంచలన విజయం




**హైదరాబాద్ పెన్ పవర్:** ఫ్రెంచ్ ఓపెన్ లో సీనియర్ ప్లేయర్ విక్టోరియా అజరెంకా సూపర్ విక్టరీతో టోర్నీ ప్రారంభించింది. మంగళవారం(మే 27) జరిగిన తొలి రౌండ్ మ్యాచ్ లో బెల్జియన్ ప్లేయర్ యానినా విక్‌మేయర్‌ను 6-0, 6-0 తేడాతో ఘోరంగా ఓడించింది. కేవలం 45 నిమిషాల్లోనే మ్యాచ్ ముగియడం విశేషం. దీంతో ఓపెన్ ఎరాలో పలు రికార్డ్స్ తన ఖాతాలో వేసుకుంది. ఒక గ్రాండ్ స్లామ్ టోర్నీలో ఒక్క గేమ్ కూడా ఓడిపోకుండా 6-0,6-0 తేడాతో గెలవడం 10 ఏళ్ళ తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ ఘనతను "డబుల్ బాగెల్" అని పిలుస్తారు.

2015లో వీనస్ విలియమ్స్ 35 ఏళ్ల వయసులో వింబుల్డన్‌లో 6-0, 6-0 తేడాతో విజయం సాధించింది. ఈ రికార్డ్ తో పాటు 35 ఏళ్ల వయసులో ఓపెన్ ఎరాలో మహిళల సింగిల్స్ గ్రాండ్ స్లామ్ మెయిన్ డ్రా మ్యాచ్‌ను 6-0, 6-0 స్కోర్‌లైన్‌తో గెలిచిన అతి పెద్ద వయస్కురాలిగా అజరెంకా నిలిచింది. ప్రస్తుతం ప్రపంచ ర్యాంక్‌లో 75వ స్థానంలో ఉన్న అజరెంకా దూకుడు ముందు విక్‌మేయర్ నిలబడలేకపోయింది. ఆమె పవర్ ఫుల్ గ్రౌండ్ స్ట్రోక్‌ల ధాటికి ప్రత్యర్థికి సమాధానామే లేకుండా పోయింది.

ఈ విజయంతో రెండో రౌండ్ లోకి వెళ్లిన అజరెంకా.. వన్ ఆఫ్ ది బెస్ట్ ప్లేయర్ కెనిక్ తో తలపడనుంది. రెండు సార్లు ఆస్ట్రేలియన్ ఓపెన్ గెలిచిన అజరెంకా ఫ్రెంచ్ ఓపెన్ లో రెండుసార్లు (2013, 2020) రోలాండ్-గారోస్ సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఆంద్రీవా, కేనిన్ కూడా తొలి రౌండ్ లో అలవోక విజయాలు సాధించారు.

## క్రికెట్‌లో పెను సంచలనం: 2 పరుగులకే ఆలౌట్.. 424 పరుగులతో ఘోర ఓటమి




**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ చరిత్రలో ఊహించని సంచలనం నమోదయింది. ఒక జట్టు చాలా సార్లు తక్కువ స్కోర్లకు ఆలౌట్ అవ్వడం చూశాం కానీ ఒక వన్డే మ్యాచ్‌లో ఒక జట్టు కేవలం రెండు పరుగులకే ఆలౌటవ్వడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. మిడిల్‌సెక్స్ కౌంటీ క్రికెట్ లీగ్‌లో ఈ సంఘటన జరిగింది. నార్త్ లండన్ సిసి 3వ ఎలెవన్ తో జరిగిన మ్యాచ్ లో రిచ్‌మండ్ సిసి 4 ఎలెవన్ 2 పరుగులకే ఆలౌట్ అయ్యి క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్వల్ప స్కోర్ కు ఆలౌట్ అయిన జట్టుగా చెత్త రికార్డ్ మూటకట్టుకుంది. నార్త్ లండన్ సిసి విధించిన 427 పరుగుల లక్ష్య ఛేదనలో రిచ్‌మండ్ సిసి 4 ఎలెవన్ అనూహ్యంగా 2 పరుగులకే చేతులెత్తేసింది. ఏకంగా 8 మంది డకౌట్ కావడం క్రికెట్ ప్రపంచాన్ని విస్తుపోయేలా చేస్తోంది. రిచ్మండ్ సిసి తరపున టామ్ పెట్రిడ్స్ మాత్రమే తన ఖాతా తెరిచాడు. మిగతా బ్యాటర్లందరూ డకౌట్ అయ్యారు. దీంతో రిచ్మండ్ సిసి 424 పరుగుల తేడాతో ఘోరమైన రికార్డ్ ను తమ ఖాతాలో వేసుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన నార్త్ లండన్ సిసి జట్టు 45 ఓవర్లలో ఆరు వికెట్లు కోల్పోయి 426 పరుగులు చేసింది. డేనియల్ సిమ్మన్స్ 20 ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 140 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఓవరాల్ గా నార్త్ లండన్ ఇన్నింగ్స్ లో 46 ఫోర్లు, 10 సిక్సర్లతో సత్తా చాటారు. రిచ్మండ్ సిసి బౌలింగ్ చాలా పేలవంగా ఉంది. ఆ జట్టు ఏకంగా 65 వైడ్లు.. 16 నో-బాల్స్ తో 92 ఎక్స్‌ట్రాల రూపంలోనే ఇచ్చారు. లక్ష్య ఛేదనలో రిచ్మండ్ సిసి కేవలం 5.4 ఓవర్లలో రెండు పరుగులకే ఆలౌట్ అయింది.

## ఐపీఎల్ ఫైనల్?లో ఆపరేషన్ సిందూర్ సెలెబ్రేషన్స్..
# త్రివిధ దళాధిపతులకు బీసీసీఐ ఆహ్వానం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆపరేషన్ సిందూర్ సమయంలో వీరోచితంగా పోరాడిన భారత సాయుధ దళాలకు బీసీసీఐ ప్రత్యేక నివాళులు ఇవ్వనుంది. జూన్ 3న అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల ముగ్గురు సర్వీసుల అధిపతులను ఆహ్వానించినట్లు బీసీసీఐ మంగళవారం (మే 27, 2025) తెలిపింది. జనరల్ ఉపేంద్ర ద్వివేది ఆర్మీ స్టాఫ్ చీఫ్‌గా, అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి నావల్ చీఫ్‌గా ఉన్నారు. ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ ఎయిర్ స్టాఫ్ చీఫ్‌గా ఉన్నారు.

ఇటీవలే ఆపరేషన్ సిందూర్ సమయంలో వారి "వీరోచిత ప్రయత్నాలకు" నివాళిగా ఈ కార్యక్రమం ముగింపు వేడుక కూడా ఉండబోతుంది. "ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం పురస్కరించుకొని అహ్మదాబాద్‌లో జరిగే ఐపీఎల్ ఫైనల్‌కు భారత సాయుధ దళాల అధిపతులు, ఉన్నత స్థాయి అధికారులు, సైనికులందరికీ మేము ఆహ్వానం పంపాము" అని బీసీసీఐ సెక్రటరీ సైకియా తెలిపారు. దేశ సాయుధ దళాల "ధైర్యం, నిస్వార్థ సేవ"కు %దీజజ×% సెల్యూట్ చేస్తుందని శ్రీ సైకియా అన్నారు. ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రవాద దాడితో ఆపరేషన్ సిందూర్ ప్రారంభమైంది. జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో 26 మంది టూరిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం మధ్యాహ్నం బైసారన్ పర్యాటక ప్రాంతంలో టూరిస్టులపై ఉగ్రవాదులు దాడి చేసి అమాయకులైన టూరిస్టులను కాల్చి చంపారు. ఈ ఘటన పుల్వామా దాడి తరవాత పౌరులపై జరిగిన అతిపెద్ద టెర్రరిస్టు అటాక్ ఇదే. ఈ టెర్రర్ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారితో దేశం నలుమూలలనుంచి వివిధ రాష్ట్రాలకు చెందిన పర్యాటకులున్నన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2025 విషయానికి వస్తే మంగళవారం (మే 27) లీగ్ మ్యాచ్ లు ముగియనున్నాయి. మే 29 న క్వాలిఫయర్ 1.. మే 30 ఎలిమినేటర్.. జూన్ 1 న క్వాలిఫయర్ 1.. జూన్ 3 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ లు జరుగుతాయి. గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్ టాప్-4 లో నిలిచి ప్లేయర్ ఆఫ్స్ కు అర్హత సాధించాయి.

# సలార్ 2 ముందు మరోటా..?

రెబల్ స్టార్ ప్రభాస్ సలార్ వచ్చి రెండేళ్లు అవుతుంది. సలార్ 1 సీజ్ ఫైర్ అంటూ ఒక కొత్త సెన్సేషన్ క్రియేట్ చేశాడు ప్రభాస్. ప్రశాంత్ నీల్ ప్రభాస్ కాంబో సినిమా ఎలా ఉండాలో ఆ అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా సినిమా వచ్చింది. ఐతే సలార్ 1 కాదు సలార్ 2 లో అసలు రచ్చ ఉంటుందని తెలుస్తుంది. వరద రాజ మన్నార్ వర్సెస్ దేవల ఫైట్ ఎలా ఉంటుందో సలార్ 2 శౌర్యాంగ పర్వంలో చూడాల్సిందే. ఐతే సలార్ 1 రిలీజ్ చేసే టైం కి సలార్ 2 ని ఏడాదిలో మొదలు పెట్టాలని అనుకున్నారు. కానీ ప్రభాస్ వరుస సినిమాల వల్ల అది కుదరలేదు.సలార్ 1 తర్వాత ప్రభాస్ కల్కి పార్ట్ 1 చేశాడు ప్రస్తుతం రాజా సాబ్, ఫౌజీ సినిమాలు పూర్తి చేసే పనుల్లో బిజీగా ఉన్నాడు. రాజా సాబ్ ఈ ఇయర్ రిలీజ్ ఉంటుంది కానీ ఫౌజీ రిలీజ్ ఎప్పుడన్నది తెలియాల్సి ఉంది. ఇక సలార్ 2 విషయం అయితే లెక్క తేలట్లేదు. ప్రశాంత్ నీల్ ప్రస్తుతం ఎన్టీఆర్ తో సినిమా చేస్తున్నాడు. ఆ సినిమా ఎలా లేదన్నా మరో ఏడాది పైన పట్టేలా ఉంది. సో సలార్ 2 ఇప్పుడప్పుడే జరిగేలా లేదు. ఈలోగా ప్రభాస్ కమిటైన సినిమాలు పూర్తి చేయాల్సి ఉంటుంది.ఐతే ప్రశాంత్ నీల్ తారక్ సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ మరో కొత్త సినిమా కమిటైతే మాత్రం ప్రశాంత్ నీల్ సలార్ 2 ని పక్కన పెట్టి తను కూడా వేరే సినిమా చేసే ఛాన్స్ ఉంటుంది. సో ఎలా లేదన్నా సలార్ 2 కి చిక్కుముడి వీడేలా లేదు.

ప్రభాస్, ప్రశాంత్ నీల్ ఇద్దరు కలిసి కనీసం ఏడాదిన్నర రెండేళ్లు టైం కేటాయిస్తేనే సలార్ 2 సినిమా పూర్తవుతుంది. ముఖ్యంగా సలార్ 1 లో మిస్సైంది అనిపించిన ఆ కిక్ ని సలార్ 2 తో ఇవ్వాలని ప్రశాంత్ నీల్ గట్టిగా ఫిక్స్ అయ్యాడు.ప్రశాంత్ నీల్ ఎన్టీఆర్ తో సినిమా పూర్తి చేసే టైం కి ప్రభాస్ కూడా ఫ్రీ అవ్వాల్సి ఉంటుంది. లేదంటే సలార్ 2 ఇంకా లేట్ అయ్యే ఛాన్స్ లు ఉన్నాయి. హొంబలే ప్రొడక్షన్స్ ప్రభాస్ తో 3 సినిమాల అగ్రిమెంట్ చేసుకోగా అందులో సలార్ 2 కూడా ఒకటని తెలిసిందే. ఐతే ప్రభాస్ ఎంత త్వరగా డేట్స్ ఇచ్చి సినిమా పూర్తి చేస్తే అంత మంచిదని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



నేహా ఫ్యాషన్ ప్లేబుక్‌ని రహస్యంగా దొంగిలించిందా?



ఆకాంక్ష పూరి ఆరెంజ్‌లో చంపేసింది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com